॥ శ్రీమాత్రే నమః ॥

# నీరాజనార్చన



సంకలనం

**దేశపతి లలితామతి శర్మ**

ప్రకాశకులు

**శ్రీ నారసింహీ గురుస్థానము**

**చుంచనకోట**

**మం.చేర్యాల జి. వరంగల్, తెలంగాణ**

**నీరాజనార్చన**

సంకలనం : **దేశపతి లలితామతి శర్మ**

ప్రథమ ముద్రణ : జులై, 2016

ప్రతులు : వేయి

ప్రకాశకులు : నారసింహీ గురుస్థానము - చుంచనకోట

సర్వహక్కులు : ప్రకాశకులవి

వెల : రూ. 51/-

అక్షరాలకూర్పు : ఆరవేటి వెంకటసుబ్బయ్య
98492 42028

ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్
విద్యానగర్, హైదరాబాద్.

ప్రాప్తిస్థానము :
**దేశపతి శంకరనారాయణ శర్మ**
శ్రీ నారసింహీ గురుస్థానము
గ్రా॥ చుంచనకోట మం॥ చేర్యాల
జి॥ వరంగల్ - తెలంగాణ రాష్ట్రం - 506 223
సెల్ నెం. 94407 06560



శ్రీమాత్రే నమః

# తొలి పలుకు

శ్రీ భువనేశ్వరీ మాత సేవకుడు

**దేశపతి లలితామతి శర్మ**

**చుంచనకోట**

❖ ❖ ❖

## -: విషయ సూచిక :-

# శ్రీ గురు హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల విధుమౌళిశాస్త్రి

గురురాజా! మొరన్ – వినుమా ।
యతిరాజా! భావానంద – పాలింపుమా . . .   ॥ గురురాజా ॥

ఈ । జగమందున – నిన్ గన । మెందునా ।
నీ । నగుమోము । జూపించు – మన మందునా॥ గురురాజా ॥

దరి జేర్పుమా – నీ దయ । గూర్పుమా
మా పరితాపముల । బాపి – పాలింపుమా   ॥ గురురాజా ॥

ప్రేమాదరా – రామాజీపురా ।
నా స్వామి! చిదానంద – రససాగరా . . .   ॥ గురురాజా ॥

❖ ❖ ❖

# శ్రీ గురు హారతి

(నవ్వవే నా చెలి - అనుమాదిరి)

(రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ )

గురువరా! నీదయ ।
సరగున రావా - నా . . . మొర విని బ్రోవా ।
హరిమయ । సంసార । యతి పుంగవా । ॥ గురువరా ॥

కాషాయ శుభవర్ణ । కలితాంబరా ।
కరవిస్ఫురద్దండ । జలమండలా ।
కరుణాకరా । మేఘశ్యామలా!
కనుమా । భావానంద । వన మందిరా । . . . ॥ గురువరా ॥

జీవ బ్రహ్మాద్వైత - భావప్రదా ।
దేవా । భూమాకార । ధీవైభవా ।
సేవాప్రియా - భూమి । దేవాన్వయా ।
శ్రీవత్సరమణీయ - శ్రీ విగ్రహా । . . . ॥ గురువరా ॥

శ్రీ పాండురంగస్వ - రూపాఘనా ।
శ్రిత లోక మందార - నత పాలనా ।
ఓ పావనా! జ్ఞాన - దీపస్వనా ।
శ్రీపాద । విశ్వేశ - శివకారణా । . . . ॥ గురువరా ॥

❖ ❖ ❖





# శ్రీ గురు హారతి

(రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ )

నీరాజనమిదె - గొనుమో దేవా!
నిరవధిసుఖదాతా - శ్రీ గురువర । మా చేత ॥ నీరాజన ॥

ఆర్తారావములందుకొని - మా . . .
యార్తినిబాపగ బూనుకొని ।
కరుణామృత రస - కణములు మాపై ।
గురిపింపుము మది - దయను గని । . . . ॥ నీరాజన ॥

జీవకోటిదుస్థితిని గనీ - గురు
దేవా! మంగళ - గీతి విని - హరి ।
భావానందమును - ప్రసాదించి మము ।
గావుము - నిరుపమ - ప్రేమధుని ॥ నీరాజన ॥

శ్రీ గురుదేవా! రాగదే । . . . . .
చిత్త శాంతి - సమకూర్పగదే ।
పత్ర - పుష్ప - ఫల - తోయములన్ గొని ।
పరమానందము - నొందగదే . . . ॥ నీరాజన ॥

❖ ❖ ❖

# శ్రీ గురు హారతి

(రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామశాస్త్రి)
(యేమివ్వను - అనుమాదిరి)

యతిశేఖరా - సన్నుత । గురువరా . . .
నీరాజిత - సుమ పూజిత - నిత్యమంగళ ॥ యతి ॥

విశ్వ వినుత । విజ్ఞానమే - ధ్యానము । నాకది ప్రాణము ।
శాశ్వత సత్కీర్తి । రూప - సారము । దినకర । తేజము ।
వేయి వెలుగు । లలరు - నట్టి । మేఘమా ।
మనుషులలో । కల్మషములు । బాపుమా . . . ॥ యతి ॥

నిగమాగమ । కల్పిత । నిజ - తత్వము । సహజత్వము ।
భగవానుని । మహిమాన్విత - రూపము । అపురూపము ।
నరసింహ ప్రభో ! పావన । నామమే ।
నలుదిశలలో । విలసిల్లె । సామనస్యమే. . . ॥ యతి ॥

సుగమంబగు । నీదగు - సచ్చరితము । చరితార్థము ।
అగణితమగు । నీమహిమలు - తెలపగా । సఫలము కలుగగా ।
యుగ యుగాలు । నిను - జగాలు । పొగడగా ।
రఘురాముని। రచనలు - విలసిల్లగా. . . ॥ యతి ॥

❖ ❖ ❖





# శ్రీ గురు హారతి

(రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహస్వామి)
(యేమివ్వను - అనుమాదిరి)

గురు చంద్రమా - కవికుల రత్నమా !
కోవిద జన పరివేష్టిత - సాధు సత్తమా ! ॥ గురు ॥
శ్రీమాయా బీజరాజ మంత్రము - సంతత లక్ష్యము ।
చిన్మయి భువనేశి రమ్యనిలయము - నీ హృత్కమలము ।
శ్రీ మాతా! సంసేవన । భావము ।
చిందుంచుట - నీ కళ కుపమానము ॥ గురు ॥
అవధానమె తత్త్వబోధ సాధనా - నీ పరిశోధనా ।
కవి పండిత పామర జన రంజనా - పరిమళ చందనా ।
పరశివావతార - సత్యకారణా !
పావన విఠ్ఠాల - వంశ కేతనా ! ॥ గురు ॥
మౌళీత్రయ మాలామణి దీపమా - మంజుల తేజమా ।
మంగళాలయా కల్పక భూజమా - పరమ హంసమా ।
లలిత రాగ గాన - సుధా కీరమా !
కలిమలములు వీడగ - మమ్మేలు మా ! ॥ గురు ॥
శ్రీచుంచన కోట నగరి వాసము - సుజనుల కోసము ।
సూచించిన భక్త సులభ మార్గము - ముక్తికి మూలము, ।
నీ రచనాత్మక - నూతన విన్యాసము ।
ఓ చంద్రమౌళి దేవ - నీకు సాధ్యము ।
శ్రీ చంద్రమౌళి దేవ ! నమో వాకము ! ॥ గురు ॥

# శ్రీ సరస్వతి హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ
(సరస్వతి రాగం - ఆదితాళం) (ఐచ్ఛికము)

నీరాజనము గొనుము వాణీ! వీణాపాణీ ॥నీరా॥
తీరికతో కనికరాన - బిరాన - వరాల జననీ ॥నీరా॥

నీరేజ దళనేత్రి! నిత్య మంగళదాత్రి!
నిరుపమ సౌందర్య - నిర్మల శుభగాత్రి!
భారము నీదేసుమ్మా! శ్రితభక్త జనయిత్రి!
సారె సారెకు నిన్ను - సన్నుతింతు - నమ్మ! భారతి ॥నీరా॥

జలజ సంభవురాణి! చదువుల పూబోణి!
సలలిత పదసరణి! సైకత సుశ్రోణి!
విలసిత నీలవేణి! విమల సంభాషిణి!
కలిమల హారిణి! కావ - రమ్మ (రాజ) హంసవాహిని ॥నీరా॥

కాటుక కనుదోయి - కరుణామృతము గురియ-
పాటలాధరమందు - పసిడి నవ్వులు మెరయ ।
నీటైన నీరూపు - నేత్రోత్సవము సేయ ।
మాటలు - విశ్వేశు - పాటలై జగానవెలయ ॥నీరా॥

❖ ❖ ❖





# శ్రీ సరస్వతి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి

నీ దయ । రాదేల - జయ భారతి ।
నాద । వినోదిని - నిన్నెద నమ్మితి । ॥ నీ దయ ॥

వేదము । విధినోట - నాదము । నీ నోట ।
మోదామబ్భృతమ్మిడి - మురిపింపుమా విట । ॥ నీ దయ ॥

ఏకళ సేకూరు - నీకజబ్భప యేలేక ।
నీకన్న వారికి - నీవాత్మ । కళ గూర్చి ।
సాకుమా । మమ్ముల - శారద శ్యామల ।
రాకేందుముఖీ - రఘురాముని భాగ్యమా । ॥ నీ దయ ॥

# శ్రీ పాండురంగ హారతి

**రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ**

నాకు సర్వస్వము – సర్వదా పాండురంగడే
నామ జప మొకటే – జీవ జీవ నాధారము ॥నాకు॥

తల్లిదండ్రి గురుదైవము – ధనము జనము సంసారము
తత్పదలక్ష్యము బ్రహ్మము – పాండురంగడే ॥నాకు॥

రాసకళా కోవిదుడు – రసికుడు రాధావరుడు
వసియంపగ తోడు – నీడ పాండురంగడే ॥నాకు॥

అణువుకన్న చిన్నవాడు – అన్నిటికన్న మిన్నవాడు
కణ కణమున నున్నవాడు – పాండురంగడే ॥నాకు॥

నీలినీలి కురులవాడు – నెమిలి కన్ను శిరమువాడు
నీల నీరద శ్యాముడు – పాండురంగడే ॥నాకు॥

వెన్న కన్న ప్రేమతోడ – మన్ను తిన్న వన్నెకాడు
యెన్నరాని దయామయుడు – పాండురంగడే ॥నాకు॥

యే పేరున పిలిచిన – యే రూపున దలచిన
కాపాడును మనల సదా – పాండురంగడే ॥నాకు॥

వివిధ మంగళ ప్రదుడు – వేణుగాన విశారదుడు
విశ్వనాథ వత్సలుడు – పాండురంగడే ॥నాకు॥

❖ ❖ ❖





# శ్రీ పాండురంగ హారతి

**రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ**
**(చక్కనయ్యా చందమామ – అనుమాదిరి)**

దేవదేవా! పాండురంగా । దీనమందారా...
సేవయొసగి కావుమయ్యా । జీవనాధారా ॥ ॥దేవ॥

మాటిమాటికి వేడుకొందు – మౌనమెందుకు గిరిధరా ।
మనసువిప్పి కరుణతోడ – మాటలాడుము శ్రీధరా ।
నేటికైనా – యేనాటికైనా – నేను నీవాడరా ।....
నీదే భారమురా! ॥దేవ॥

పరుగులిడును – దేనికొరకో – ఆతురపు మనసుకు తెలియదు ।
ప్రతిపదమ్మున – జగములన్ని బ్రహ్మమయమని యెరగదు ।
భావమంతయు నీవుగానిది బంధమే తొలగదు ।
భయము విడనాడదు ॥ ॥దేవ॥

శ్యామసుందర నామజపమే – సకలజీవుల కర్తవ్యము ।
స్వామి నీపై ప్రేమలేనిది – యేమియున్నా వ్యర్థము ।
శ్రీమనోహర! నీవిశ్వముపై – చిలుకుదయారసము ।
శ్రితహిత! మంగళము ॥ ॥దేవ॥

❖ ❖ ❖

# శ్రీ సత్యనారాయణ హారతి

రచన : బ్రహ్మశ్రీ డా॥ మదునూరి వెంకటేశ్వర్లు
(పూవై విరిసిన పున్నమివేళ - అనుమాదిరి)

శ్రీ సత్యదేవా ।- నిర్మలభావా ।
హారతీ! గైకొనవా! దేవా ॥ ॥శ్రీసత్య॥

పరమాత్మా నీ । పాదములంటి ।
పరిపరి విధముల । ప్రార్థించితిమి ।
నిరతము నిన్నే । స్మరియించితిమి ।
కరుణ జూపవేలా । దేవా ॥ ॥శ్రీసత్య॥

వెంకటేశనుత । సంకటనాశా ।
పంకజలోచన । పాపవిమోచన ।
కరివరదా నీ । దరికిజేరితీ ।
వరములీయ రావా! దేవా ॥ ॥శ్రీసత్య॥

కలికాలమ్మున । కంజదళాక్షుని ।
కొలిచిన వారల । కోర్కెలు దీరగ ।
కలలోనైనను । మరవని సుతుల ।
జాలమేల బ్రోవ । దేవా ॥ ॥శ్రీసత్య॥

❖ ❖ ❖





# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్లవిధుమౌళి శాస్త్రి
(పిలచిన పలికే దేవుడవయ్యా - అనుమాదిరి)

నీరద నీల శరీరా । ధరజా ప్రేమ మందిరా ।
నీరాజనమును గైకొని నాలో నిలచి పొమ్మురా ।
స్వామీ కరుణ జూపరా ॥ ॥నీరద॥

కానలలోన అహల్యను గాచిన కరుణా ఏదిరా ।
మానధనా నీ మనమే శిలగా మారె నేమిరా ।
ఓ మాయా మానుష వేషధరా ।
నన్ మురిపించకురా । మాయల్ గురిపించకురా ॥నీరద॥

కోదండ ధరా శ్రీరామాజీ కోండ దేవరా ।
కోమల పల్లవ పాద సేవనే కోరినానురా ।
ఓ కోతుల నేలిన కోసల రాజా కోర్కె తీర్చరా ।
నీలో జేర్చుకొమ్మురా ॥నీరద॥

❖ ❖ ❖

# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్లవిధుమౌళి శాస్త్రి
(సాకేత రాజా - సదమల తేజా)

సాకేతరాజా - సదమల తేజా!
లోకాప్తక్రతుభోజా - నాచ్ఛా సమాజా! ॥ సాకేత ॥

శ్రీ కామినీ - మనోం బుజ - భృంగరాజా ।
స్వీకృత సురరాజ - సుత - భీత భానుజా ॥ సాకేత ॥

కాకుస్థ రాజా - మహీజా - మనోజా ।
శ్రీ కంఠ - నుత పాదా - శ్రిత కల్ప భూజా ॥ సాకేత ॥

రామాజీపుర - సరసీ! సరోజ!
మామవమత్వం దయయా - మత్కృత పూజా ॥ సాకేత ॥

❖ ❖ ❖





# శ్రీ రామ హారతి

( బలే మంచిరోజు - అనుమాదిరి )
రచన : బ్రహ్మశ్రీరుక్మాభట్ల రాజేశ్వర శర్మ

శుభమ్మైన నామం! - సుఖమ్మైన నామం . . .
సుధా పాన - సమమే! రామ నామం . . . ॥ శుభ ॥

పరమయోగి - హృత్సంధానం! - పరమాత్మని రూపణ రూపం
పరమహంస - పంజర కీరం! పాప తిమిర - భాను ప్రకాశం
పరానంద ప్రాప్తికొరకై! - వరమై వచ్చి! నిలచిన సాధనం ॥ శుభ ॥

సామీరి జపించెడి నామం! - సౌమిత్రియు-విడువని నేమం
సదాశివుని - మానసధ్యానం - శ్రీ మద్రామాయణ సారం
రామాజి కొండపైన! - రంజిల్లెడి - తారక నామం ॥ శుభ ॥

❖ ❖ ❖

# శ్రీ రామ హారతి

రచన : శ్రీ ఆవధూతేంద్ర సరస్వతీ స్వామి వారు
(జయజయ హారతి రామజితుమ్హారి - అనుమాదిరి)

జయ జయ హారతి రామ్‌జి తుమ్హారి ।
ప్రాణదాత రఘునాథ మురారీ । ॥జయ॥

పీతవసన వైజయంతి మాలా ।
శ్యామ వరణ తను నయన విశాల ॥ ॥జయ॥

క్రీట ముకుట కర శారంగ సోహే ।
సీతారామ నిరఖ మన మోహే ॥ ॥జయ॥

నారద శారద మంగళగావే ।
భరత శత్రుమాన చవర డులావే ॥ ॥జయ॥

శత్రు హానహో జయ లక్ష్మణ భ్రాతా ।
హారతి కరే కౌసల్యా మాతా ॥ ॥జయ॥

సన్ముఖ చరణ రహే హనువీరా ।
హరిహరకే గుణ గావే కబీరా । ॥జయ॥

ప్రాణదాత రఘునాథ మురారీ ।
జయజయ హారతీ రామ్ తుమ్హారీ॥ ॥జయ॥

❖ ❖ ❖





# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల విధుమౌళి శాస్త్రి
(శ్రీకర కరుణాలవాల - అనుమాదిరి)

రాజిత - సుగుణాల వాల - రామ - భూపాల!
భూజా! హృదయాను-కూల-పూర్ణాత్మ-భావోజ్జ్వలా ॥రాజిత॥

రాజలోక - పూజితా - రఘురాజ - గజరాజ - సేవితా!
రాజమాన - పద - సరోజ - మహిజా సతీ - సంయుతా
॥రాజిత॥

శ్రీకరా - భక్తాదర - లోకాధినాథా - కృపాకరా!
ఏకరూప - భవవిదూర - కాకుత్థ్స - వంశోద్ధరా ॥రాజిత॥

మంగళాలయాలయా - శ్యామాంగ నిలయా-మాంపాలయా।
మంగళమ్ము - గొనుము సదయ - రామాజి - నగరాలయా
॥రాజిత॥

❖ ❖ ❖

# శ్రీ రామ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(ఆకలిమంటలు బాబూ - అనుమాదిరి)

నా గతి! నీవేరామా! విడ నాడకు -
నీ దయ సుమ్మా ॥ నాగతి ॥
నవ - నీరదశ్యామల! మంగళకాంతుల
నాలో - చూడగరమ్మా. . . . ॥ నాగతి ॥

తెలిసి తెలియక - చేసిననేరము - తలచిన- కలుగును దిగులు
యిలదిలకించిన - నేడోరేపో - కలలే - భవ సౌఖ్యాలూ
అలుగకు నాపై - సీతావల్లభ! కొలచెద - నీ పాదాలూ
॥ నాగతి ॥

పోయిన గడియలు - రానే రావు - నా యను-వారలు- యెవరు
కాయము నేనని - కాలము వృథగా - గడపిన - బ్రోవగలేరూ
సాయము చేసిన - మాయల ద్రోసిన - స్వామీ! నీదే నెనరూ
॥నాగతి ॥

హరిహరరూప - ఆశ్రమదీప - అసదృశ సాయక చాపా!
మరువకుమయ్యా - నీ విశ్వేశుని - మాయా మానుష రూపా!
శరణాగత జనవత్సల! శ్రీ - దాశరథీ! కోసలభూపా!॥ నాగతి ॥

❖ ❖ ❖





# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి
(దయాసాగరా రుక్మిణి - అనుమాదిరి)

నీరాజనార్చనా! నిరాలంబలోచనా!
నీరేజనయనా! ధరాసుతా శోభనా! ॥నీరాజనా॥

పదధూళియే - సతికి! ప్రాణమ్ము - బోసే!
పరమాత్మ - జేరగ! ప్రార్థింప - నరసే! ॥నీరాజనా॥

జడమ్మైన - నిన్ గాంచి! జడిసెను - రాఘవా!
పెడంబోవు - జీవులా! బెదరించు మాధవా! ॥నీరాజనా॥

జయమీ్మవు - నిల్చుచోట! జగదేకనాయకా!
దయన్ - రఘురామిని! దరిజేర్చివాయికి! ॥నీరాజనా॥

❖ ❖ ❖

# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహ స్వామి

నీరాజనము గొమ్మురా! నవనీరద శ్యామ ॥నీరాజనము॥
శ్రీరామ - జయరామ - లోకాభిరామా.... ॥నీరాజనము॥

పరమాత్మ పాలింపరా! పరమ పురుషోత్తముడ వీవెర
దరిజేర మరుగేల దయజూప జాగేల
వరము నీయ భారమౌర - మురహర
ధరజాదర దయజూపర - రఘువర ॥నీరాజనము॥

మోమున నగవు - శ్యామలమైన తనువూ...
కోమల - కరమందు - కోదండ ధనువూ
ప్రేమమయా! నా - యెద నీకు - నెలవూ
రామాజిపుర నగమందు - కొలువు
సముడవీవు - సతము మమ్ము - జూతువు
శ్రమనీయవు - శ్రితనేతవు - దాతవు ॥నీరాజనము॥

❖ ❖ ❖





# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహ స్వామి

శ్రీ రఘువీరా - శ్రిత మందారా ।
నీరాజన కళలలరారా- నవనీరద శ్యామ శరీరా॥ శ్రీ రఘువీరా॥
భూజాతకు శుభమగు శైవఫణం - నగజాతకు హర్షము నీ స్మరణం।
నీ పదరేణువు శిలకే ప్రాణం - నీ చరితము శ్రితులకు కళ్యాణం।
నా మనమే నీ పదముల కరణం-నా ముక్తికి మూలమె నీ చరణం।
॥ శ్రీ రఘువీరా ॥
నీ హృదయములో కరుణారసము - నీ పల్కులలో వేదామృతము।
నీ చూపులలో శాశ్వత సుఖము - నీ సేవయే నాకిక సద్వ్రతము।
నా జీవిత రథమున నీ పథము - నిను చేరిననిండు మనోరథము।
॥ శ్రీ రఘువీరా ॥
శ్రీ హరివని దెలసెను నీ జననీ - నీ గురుడెరిగెను పరమాత్మవని।
సుగ్రీవుడు దెలసెను హితుడవని - నా సుతుడనె దశరథ భూజాని।
ఆ పావని నమ్మెను ప్రభుడవని - అని కథ వ్రాసెను వాల్మీకముని।
॥ శ్రీ రఘువీరా ॥
ఆ, శ్రీసతితో నీ సంచారం - నీ వసతికి తగు రామాజిపురం నీ ।
లీలలు నామది గుణకారం - నీ, కనుగుణభక్తికి వ్యాపారం ।
నరసింహుని నేలుట నీభారం - శ్రీరామ నీకిది సంసారం ।
॥ శ్రీ రఘువీరా ॥

# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహస్వామి
(ఏమివ్వను నీకేవివ్వను - అనుమాదిరి)

నీ నామము మంగళ ధామము ।
ఓ శ్రీరామా తారకమే నీస్మరణఅము । ॥నీ నామము॥

పావనసరయూతీర విహారము - నీకేమోదము ।
నీపదమ జేరు వరమౌనుల హృదయము - నీ నిలయము ।
పవనాత్మజుడే భజించు - చరణము ।
పతితపావనా మాకే - శరణము । ॥నీనామము॥

భూజాతమనమ్ములోని దీపము - నీ రూపము ।
రాజధరుని రామాయణ గానము - కరుణ నిధానము ।
గజవరదా నీ శుభ - కళ్యాణము ।
ఈగజవల్లీ దీన - జనోద్ధరణము । ॥నీనామము॥

❖ ❖ ❖





# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్లరాజేశ్వర శర్మ
(అందాల బొమ్మను నేను చెలికాడ - అనుమాదిరి)

కొండల్లోవుండె - నల్ల కోడెకాడ ।
మనసు! నిండార - నివ్వాళిదో! నల్లవాడా । ॥కొండల్లో ॥

నా అండ నీవెగా - కోదండ పాణిగ
ఉండి పోవగ .. బాగుండు రాఘవ
పావన రూపా ! ప్రేమకలాపా ! శ్రీ భూపా ! ॥ కొండల్లో ॥

ఎండల్లో - అడవుల నడచి ।
బండల్లో - ప్రాణం పోసి ।
నా గుండె! కోవెలలో - నీ! వుండిపోరా । ॥ కొండల్లో ॥

రాజుల్లో - తేజము! నీవే ।
ఈ రోజుల్లో - దైవము నీవే ।
రామాజీ కొండలకు - యజమానివి నీవే । ॥ కొండల్లో ॥

❖ ❖ ❖

# శ్రీ రామ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ
(తల్లివీ - దండ్రివీ నీవే - అనుమాదిరి )

శ్రీకరా ! రఘువరా - రారా!
నిఖిల లోకేశ - నీరాజ! నమ్మందు! కోరా ! ॥ శ్రీకరా ॥

వెకలి కోతులనివే గాచినావే
సకల లోకాల - స్వామివినీవే
అకళంక! హృదయా - ఆనంద! నిలయా
ఒక పలుకే - నియమము గల - లోకైక! వీరా ॥ శ్రీకరా ॥

అవనిజను! గూడి - అనుజుని ! తోడ
అడవి! తిరుగాడ - వెడలిన! రేడ
ఆనాటిలీలా! నే - నీనాడు! బాడ
ఆనందము! కలుగనయ్య - ఓ నల్లవాడా ! ॥ శ్రీకరా ॥

రామ నీరూపమే - కన్గవ! విందు
స్వామి! నీ సత్కథ - చెవుల! పసందు
రామాజిగిరిపై - ఉన్నావని! విందు
ప్రేమతోడ! మము గావగ - యోచించు! ముందు ॥ శ్రీకరా ॥

❖ ❖ ❖





# శ్రీ రామ హారతి

రచన : రేపాక రామశర్మ
(పూర్వ జన్మ సంగమం - అనుమాదిరి )

భావ గగన గామినీ । భవాని భక్తి దాయనీ ।
భవ మోచనీ । భయ హారిణి । భగ మాలిని
భగవతి నీ భారమంటి భవుని రాణి ॥భావ॥

శూలిని మదశాలిన శ్రితపాలిని ।
కౌళిని । కోమల రూపిణి ।
జాలిగని ఏలుమని కొలిచితి నే నిలిచితిని వీటిని ।
శైలేశ ప్రియ భామిని । శరణ త్రాణ పరాయణి ।
పాలించు ఈ పావని । నిల్వాళిదో గొనుము జననీ ॥భావ॥

రాదని దయ రాదని దారేదని, నాకో దానవ మర్దని ।
ముదముగ నీ, పదముగనీ । మదిని
నెమ్మదని నే నిలచితిని ।
ఈ దాసుని మొరలు విని । బందనకంఠి నివాసిని ।
ఆదరించు సద్గుణ ఖని । సదా నీవె దిక్కంటని । ॥భావ॥

❖ ❖ ❖

# శ్రీ రామ హారతి

రచన : విఠాల శ్రీకాంతశర్మ

(తుమ్ అగర్ సాత్ దేనేక వాదాకరో - అనుమాదిరి)

రామనీ నామమే మాకు భవతారకం
రామ నీ ధ్యానమే నిత్యసుఖ కారకం ॥రామ॥
దాశరథి నిన్ను కనలేని కనులెందుకు
పాశబంధాల బాధింతు విధి యెందుకు
కోసలాధీశనను కూర్మి కనవెందుకు
శ్రీసతీశాదయంజూడ తడవెందుకు ॥రామ॥
ఏమి ఆశించి ప్రాణంబు శిలకిడితివి
ఎట్లు శబరాంగనా ఎంగిలిని తింటివి-2
అట్టే మమ్మేలగా ఎలా రాకుంటివి
ఎట్లు మమ్ముద్ధరింపగ తలకొంటివి ॥రామ॥
నీదు కథ వ్రాసి వాల్మీకి తరియించడా
నీ పదాంభోజముల గుహుడు తాకడు గడా - 2
ఏది ఆభాగ్యము మాకు కలిగింపవా
హృదయ సాకేతపురి యందు వసియింపవా ॥రామ॥
నీరాజనాలిడుదు రారమ్మురా నీరేజనయనా నామదినిల్వరా-2
చారుశీలా కృపా । వృష్టి కురిపింపరా
భారమాబ్రోవ శ్రీకాంత తోర మ్మురా ॥రామ॥

❖ ❖ ❖





# శ్రీ రామ హారతి

రచన : శ్రీమాన్ వానమామలై జగన్నాథాచార్యులు

సత్యవిచార ధర్మవిహార । జయజయ రఘువరవీర ।
జయ జయ విశ్వ విహార ॥ ॥సత్య॥
నీ నడవడి చక్కని నీతియుతం । నీ చరితం విశ్వ జన స్మరితం ।
నీవలిగిన దుర్జన జాతిహతం । నీ చిరునవ్వులలో లోకహితం ।
నిన్ కులదేవతగా నెంతు సతం । ॥జై సత్య॥
నీమాత సతీత్వ కళోపేత । నీ జనకుడు విశ్వప్రజానేత ।
నీ మామయు సకలేంద్రియజేత । నీ గురువు నవ జగన్నిర్మాత ।
నిను కొనయాడని బ్రతుకే రోత । ॥జై సత్య॥
నీ తమ్ముడు నీకొక కుడి భుజము ।నీ పత్నియు నీకు జయధ్వజము।
నీనెచ్చలి నీ హృదిజజజ్ఞవము । నీ బంటు మహత్తర దిగ్గజము ।
నిను తెలియన జన్మ హృథానిజము । ॥జై సత్య ॥
నీ కొమరులు నిను గెల్చినవారు । నీ గురువులు నిను గొల్చినవారు।
నీ పగతురు నిను మెచ్చినవారు నీ సొగసును మగజాతియె గోరు।
నిను తలచిన జన్మముల్ పరారు । ॥జై సత్య ॥
శ్రీ గుండవరాన్వయ ప్రభువరుడు। సుకృతార్థ భవత్పూజాపరుడు ।
నినుగొలుచు జగన్నాథేశ్వరుడు। ప్రతి వర్షము నీ శుభవ్రతకరుడు।
నీ శుభవ్రతములు గను నిర్భరుడు । ॥జై సత్య ॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల విధుమౌళి శాస్త్రి
(నిను చూసిన నా నయనాలు - అను మాదిరి)

నవకోమల సుందర శ్యామా । నా మొర వినుమా ।
నవనీత ప్రేమ - హరే । ॥ నవ ॥

సేవలు సేయగ - పద యుగళములు ।
స్మరియించగ నీ - నామావళులు ।
భువి నాకెన్నడు - కలుగ చేసెదవో ।
భువనా ధారా - శ్రిత పరిపాలా । ॥ నవ ॥

మురళిని చేకొని - మ్రోగించగదే ।
ముర సంహార హరే ।
మరిమరి నీదయ - కురిపించగదే ।
మంగళములు గైకొనుమా శ్రీహరే । ॥ నవ ॥

నందకిశోరా - బృందా ధారా ।
మందస్మిత శ్రీధవా ।
బందనకంటి - మందిర మాధవా ।
భక్తావన కాపాడగ రావా । ॥ నవ ॥

సాధు జనావన - సరసిజ నయనా ।
సంస్తుత మృదు చరణా ।
విధుమౌళీ - దాసాదర నిపుణా ।
మధుసూదన జన పాప విదారణ । ॥నవ॥





# శ్రీ సత్య హారతి

రచన : బ్రహ్మశ్రీ వితాల రాజమౌళి శాస్త్రి, గజ్వేల్
(అలిగిన వేళనే చూడాలి - అను మాదిరి )

సారస చరణా - సత్యనారాయణా ।
జయహారతి గొనుమో - శ్రితభరణ । ॥ సారస ॥

ఘోరాపదల - చిక్కు కొంటినని ।
నేరము లెంచక - గాచెద వీవని ।
కోరిన కోర్కెల - యీడేర్చదవని ।
చేరితి నీదరి - పాలించు మొరవిని । ॥ సారస ॥

ఈ మంటపమే - వైకుంఠముగా ।
ఈ కలశోదకమే - గంగనుగా ।
ప్రేమనొసంగెడి - ఈ ప్రసాదమే ।
స్వామీ గైకొను - పరమామృతముగా । ॥ సారస ॥

రాజమౌళి ముఖ - సుర గణములతో ।
రమతో ఉమతో - నారదాదులతో ।
పూజల కొనుమా - సంపూర్ణ ప్రేమతో ।
ఓ జగదీశ్వరా జయ - నాదములతో । ॥ సారస ॥

# శ్రీ పాండురంగ హారతి

రచన : మహాత్మ అప్పాల విశ్వనాథ శర్మ

(పంచరాగమాలిక - జంపె తాళం )

**1. (భీంప్లాస్)**

అందుకొనుమో పాండురంగా -
హాయిగా - నీరాజనము - పాపభంగ
ఇందుధరనుతపాద - యికనైన దయరాద । ॥అందు॥

**2. (కాఫి)**

కందర్ప శతకోటి - కమనీయ తమశ్యామ-
సుందరాకార! గోవింద! హరి! రావేర!
అందముగ నా హృదయ - బృందావనములోన -
నందనందన! ప్రేమ - విందిడుదు మనసార । ॥అందు॥

**3. (కళ్యాణి)**

అనయమ్ము యోచించి - తనువెల్ల పులకించి -
కనుల జములనించి - కలిబాధల దలంచి -
మనములో ప్రేమించి - మాధవా! యని పిలువ
కనికరింపవదేల? కలనైన ననుగాంచి । ॥అందు॥

**4. (మోహన)**

మురళీరవానంద - ముననీవు సొక్కింప
పరవశత్వమునొంది - పసిడి చాయలు వెలయ
వర రుక్మిణీమాత - మురియుచును వీక్షింప
శరణాగతుడనాదు - కరము కరమున్ సాచి । ॥అందు॥





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ అప్పాల విశ్వనాథ శర్మ

(దారిచూపిన దేవతా - అనుమాదిరి )

కదలిరా హరి! నిండుగా నా - మదికాంతులు నిండగా
వదల - నీదుపదమ్ముల కనుము దయ - హారతి వెలుగులా
॥క॥

దేహమనియెడు - దేవళమ్మున - దివ్యహృన్నీరజమున -
శ్రీహరీ! మురళీ మనోహర! చిన్మయా! వేం - చేయుమా।
మోహబంధము వీడగా కడు - ముదముతో సేవించెదా । ॥క॥

కణకణమ్మున - కలవుకద నా మనవియే వినిపించదా?
కనులనీరు - చూచినీమది - కరుగదా? కృపగలుగదా?
తనుధనమ్ముల తోడనీకై - మనసుకానుక - చేసెదా ॥క॥

నేలనింగి - నిప్పు నీరు - గాలితో నిర్మించినా -
తోలుబొమ్మల - పాత్రపోషణ చాలు విశ్వమునేలుమా
నీలసుందర! రాధికా (భాగ్యనగరీ) గోపాల! శుభకర! గిరిధరా
॥క॥

❖ ❖ ❖

# శ్రీ పాండురంగ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(ఉమా పార్థివా కోటి లింగేశ్వరా - అను మాదిరి )

నమో రుక్మిణీ - పాండురంగ ప్రభో!
నతాధార! నీరాజనం తే! విభో ! . . . ॥ నమో ॥

కరుణాశీలా! - కాంచన చేలా!
మురళీలోలా! - మోహన బాలా!
శరదిందీవర !- సుందర నీలా!
శరణాగతపాల! - రాధాలోలా! ॥ నమో ॥

మధురం మధురం - నామ స్మరణం!
మధురం రూపం - మురళీగానం!
మధురా నాథస్య - సకలం మధురం!
మధురం మధురం - మధురం మధురం ॥ నమో ॥

అశరణ శరణం - కలిమల హరణం!
ఆనంద కారణం - భవ సంతరణం!
అపహృత పటుతర - మాయావరణం!
హరి చరణయుగం - శరణం శరణం

ఏహి మురారే - కృపయా శీఘ్రం!
దేహి! కృష్ణ తవ - దర్శన భాగ్యం!
మోహ మహర్ణవ - పతితం దీనం!
పాప పాహి! మాం - విశ్వేశ మనిశం!





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(చలిగాలి వీచింది - అనుమాదిరి)

కనిపించకున్నావు - నిను నమ్ముకొన్నాను ।
యికనైన దయ జూడవా - హరీ! . . .
యికనైన దయజూడవా । ॥ యిక ॥

బరువైతినా స్వామి! - కరుణించరావేమి ।
శరణమీవే నాకు - మరుగేల నీకు। ॥ యిక ॥

భవ సాగరములోన - బడి మునుగు చున్నాను ।
పరమ పురుషా! నన్ను - దరిజేర్చు ్చమాపన్ను । ॥ యిక ॥

నీ విశ్వమున కిమ్ము - నీ పాద కమలమ్ము ।
సేవింతు గైకొమ్ము - శ్రీ మంగళమ్ము । ॥ యిక ॥

❖ ❖ ❖

# శ్రీ పాండురంగ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(తెరే ప్యార్‌కా - అనుమాదిరి)

దయాసాగరా ! రుక్మిణీ పాండురంగా !
దయన్‌జూపి – నను నీ – దరిన్ జేర్చుకోరా ।      ॥దయాసాగరా॥

ప్రభూ! కాంచరమ్ము – శుభారార్తికమ్ము ।
ప్రసన్నుండవైన నదియే – ప్రసాదమ్ము వరమ్ము ।  ॥దయాసాగరా॥

మదాధార మీవే – సదా దీనభాంధవా ।
మనో వీథిలోననిలచి – మమ్ము బ్రోవు మాధవా !  ॥దయాసాగరా॥

హరీ! విశ్వనాథ! ప్రేమా – దరా! శ్యామ సుందరా !
మొరాలించు మయ్య – మురళీధరా! విఠలేశ్వరా!
॥దయాసాగరా॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(ఓహో బస్తీ దొరసానీ – అనుమాదిరి)

రాధామాధవ ! గిరిధారీ !
రారా ! మురళీధర! శౌరీ !
అందుకోరా! మురారీ !
మంగళ – హారతి – మముజేరీ !      ॥రాధా॥

నీలనీల – కాంతులు వెలయ – నెమలి కన్ను బెట్టుకొని ।
మీలనేలు చూపులు వరల – కేల మురళి – బట్టుకొని! ఆహా!
మేలిమి – పుట్టముగట్టుకొని – మిలమిల – నామము దిద్దుకొని।
అందుకోరా! మురారీ! మంగళహారతి మముజేరీ      ॥రాధా॥

చిన్ని కృష్ణ! కనిపించుమురా – వెన్నలంచమిత్తునురా ।
కన్నతండ్రి! తులసీదళముల – కానుకలర్పింతునురా ! హా!
ఆ –పన్నుడ – చక్రధరా! – యెన్నోకన్నులజూడుమురా ।
అందుకోరా – మురారీ! మంగళ – హారతిమముజేరీ   ॥రాధా॥

రామకృష్ణ! హరి! గోవింద! – ప్రేమసుధాసాగరా ।
కోమలాంగ! నీ విశ్వేశుని – కోరికలీడేర్చుమురా – ఓ!
స్వామీ! సాధకమందారా – మాకిలసర్వమునీవేరా ।
అందుకోరా! మురారీ మంగళహారతి మముజేరీ      ॥రాధా॥

# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(నినుజూడక నేనుండలేను - అనుమాదిరి)

నిను జూడగలేనా? కృష్ణయ్యా ||| నిను ||
మనసారగా - నా కను విందుగా - యిక ।
యేనాటికైనా - యేనాడైనా । || నిను ||
నీకడగంట తిలకించినా ।
నాకడగండ్లు క్షణముండునా ।
నీ కరుణామృతము సోకినా ।
నే కనలేని సుఖముండునా ।
ఓ కరుణామయా! నీవె గతి చిన్మయా ! || నిను ||
పావనమైన నీ నామమే ।
జీవనమైన సాఫల్యము ।
భావనలోన నీ వాసమే ।
జీవుల నిత్య సౌభాగ్యము ।
దేవ! శుభదాయకా - దీన జన పోషకా ! || నిను ||
రాధికానాథ! - దయ సేయుమా ।
రాసరాజా! - మొరాలించుమా ।
మాధవా! విశ్వమును బ్రోవుమా ।
మంగళముగాంచుమా బ్రహ్మమా!
సాధు మందారమా! సచ్చిదానందమా || నిను ||





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

వేవేల గోపెమ్మల - అనుమాదిరి

రా!రా!కృష్ణా! - రాధాకృష్ణా !
చేర రావయ్యా - మా! చెంతకు రావయ్యా హరి ।
కూరిమిదీర - ధరాధర - కర్పూర ।
హారతి గొనుమయ్యా! మా భారమునీదయ్యా। ||గిరిధర||
సిరిసిరిమువ్వలతో - సరి సరి నడకలతో ।
చారడేసి కన్నులతో - వోర వోర చూపులతో ।
మారులేనివేణువూదే - మారమోహనాకృతితో ।
సారమై చిన్మయమౌ - చారునీలకాంతులతో ।
సిరిపింఛపుతళుకులొలుకు - కురులకుటిలనటనలతో||గిరిధర||
గోలోకధాముడవై - గోకులాన వెలసితివి ।
గోవులను కాచితివీ - జీవులను బ్రోచితివి ।
గోలచేసి గోపికల - పాలువెన్న దోచితివి ।
గోవర్ధనగిరినిజేరి - గోవిందుడవైతివి ।
గోపాలసుందరా! - కోపమేల రా! బిరబిర। ||గిరిధర||
పాండురంగ! హరి!విఠలా! - పాహిరుక్మిణీవరా!
పంఢరీపురేశ్వరా! - పరమ దయాసాగరా!
పుండరీక హితకరా - మురహర! మురళీధరా ।
నిండుమనసునీదిరా - నీవె మాకు దిక్కురా ।
కొండంతకరుణ తోడ - కొనగ విశ్వనాథు మొరల । ||గిరిధర||

# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(తిరుమల మందిర సుందరా - అనుమాదిరి)

రసమయ శ్యామల సుందరా ।
రసభర మురళీ - రవకరా ।
శ్రీరాధా - మానస మందిరా ।
నీరాజన సేవ - యిదో - దొరా । ॥ రసమయ ॥

అందమలర మా - యంతరంగములు ।
బృందావనమై - వెలుగగా ।
అందలి - భావానంద వీచికల ।
చిందులు యమునా - సరితగా ।
నంద తనయ! నీ - సుందర పదములు ।
నాలో నిడుమా - నందముగా। ॥ రసమయ ॥

విశ్వనాథుని - ప్రేమామృతమును ।
వేడుకతో చవి - చూడుమయా ।
శాశ్వతముగ మా - సాధుజనులపై (మా - సాయిపేటలో)
చల్లని కృప వెద - జల్లుమయా ।
విశ్వమంత నీ - వేణుగానమే ।
వినబడ మోహన - రాగమయా । ॥ రసమయ ॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(ఛంఛంబాజేపాయలియా మోరి - అనుమాదిరి)

రాధాలోలా! మంగళమో - హరి ।
రాధాలోలా! మంగళము
రాస విహారీ! కన - రావయ్యా । ॥ రాధాలోలా ॥
ఘోరమైనట్టి - సంసార - కూపమ్మున ।
కూలిపడియుంటి - కొరగాని - తాపమ్మున ।
చేరరావెంతకూ। చేర్చుకోచెంతకు - హరి ।
భారము - నీదే - కదా! మరువకు । ॥ రాధాలోలా ॥
నందగోపాల! నా భావ - నవనీతము ।
విందుగా - చూరగొనవేమి విపరీతము ।
అందముల కందము - చిందు - నీరూపము - హరి ।
అందిన - అదియే - బ్రహ్మానందము । ॥ రాధాలోలా ॥
సార సారా! శ్రీగోలోక (రిమ్మనగోడు) - పురమందిరా ।
మారసుకుమార! విశ్వేశు - కరుణించురా ।
ధీర! బింబాధరా! దారి - జూపించురా! హరి ।
సారసనేత్ర! శ్యామల సుందరా । ॥ రాధాలోలా ॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(ఆకాశవీధిలో అందాల జాబిలి - అనుమాదిరి)

బృందావనమ్ములో - అందాలదేవుడు ।
మందలోని గోవులగాచే - మారమోహనాంగుడు ।
మా పాండురంగడు ॥ ॥బృందా॥

పెదవులపై మురళీగానము - వినిపించినాడు వినిపించినాడు ।
పదములతో-బంగారుమువ్వలు - పలికించినాడు పలికించినాడు।
ముదముమీర-గొల్లభామలను-మురిపించినాడు।ముక్తినొసగినాడు॥
॥బృందా॥

దేవకమ్మ ముద్దులకొడుకు - దేవాడిదేవుడు దేవాదిదేవుడు ।
భావమందు తలచిన మొలిచే - పరవాసుదేవుడు పరవాసుదేవుడు।
జీవులపై దయగలవాడు - శ్రీకృష్ణ చంద్రుడు। చిదానందరూపుడు ॥
॥బృందా॥

నెమ్మదిలో నమ్మినవారల - సొమ్మైయున్నాడు సొమ్మైయున్నాడు ।
కమ్మగహరినామము సల్పిన - కరుణించువాడు కరుణించువాడు।
నెమ్మి విశ్వనాథుడొసంగిన - నీరాజనవత్సలుడు
నీలమేఘసుందరుడు ॥ ॥బృందా॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(ఝుమ్మంది నాదం - అనుమాదిరి)

పలికింది మురళి - రాగాలరవళి
పలికిందె శిఖిపింఛమౌళి ।
పరమాత్మ కదియే నివాళి ॥ ॥పరి॥

ప్రతిసారి పలుకున - శతకోటి గమకాలు ।
ప్రణవసునాదమై - ప్రవహించ సుధల ।
తతులుతతులు వ్రజ - సతులు తసమతులు ।
నతినుతు లొనరించగా - రాసనాట్యము వికసించగా ।
వ్రతముల పుణ్యాలు - ఫలియించగా ॥పరి॥

అందాల రాధమ్మ - సౌందర్య చరణాల
అందలసందడిలయగా ।
అనురాగతంత్రులు - శృతిమీటగా।
అందరి హృదయాలు - స్పందించగా । ॥పరి॥

గిరిభారమెత్తిన - కరిరాజవరదుని
కరభూషణముగా - స్థిరముగవెలసి ।
మరిమరి సోకిన - మధురాధరములు ।
మధురిమలే ప్రాణమై శ్రీహరి యొక్కడే ధ్యానమై ।
చిరువిశ్వనాథుని చిరుభారమై । "పరి॥

# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(రాధామనోమందిరా - అనుమాదిరి)

నీరాజనమ్మోహరీ! శ్రీహరీ । ॥నీరాజ॥

కూరిమితో-గైకొనుమయ్యా ! మముజేరి ॥నీరాజ॥
అనుదులపై నీకు- అలుకేల దేవా !
తనయుని వేవేగ - దరిజేర్చుకోవా ।
మనవిని వినవా? మాటాడరావా?
మనమున వసియించు మా? రాధికాధవా ॥ ॥నీరాజ॥

ఎన్నడు నినుగాంతు -కన్నార - ముదమున ।
ఏమని వచియింతు - నామనో వేదన ।
కన్నయ్య! నీపాద - కమలాలు జగమున ।
నన్నేలునని -నమ్మి -నానయ్య! లోలోన ॥ ॥నీరాజ॥

నీలమేఘనిభ! వేణు-నాదానుకూల ।
నవనీతహర! గోప-నారీవిలోల ।
భవబాధలికపైన - భరియింపజాల ।
భవదీయ విశ్వమును - పాలించుజాగేల ॥నీరాజ॥





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(వానకాదు వానకాదు - అనుమాదిరి)

రారవేగ చిన్నికృష్ణా । రావేమయ్యా ।
రాధికమ్మ జతగాచేర - రారా కృష్ణయ్యా ॥ ॥రారవేగ॥

మదశిఖిపించకాంతులు - కదలాడగా ।
మధురమైన మురళీగానము - మారుమ్రోగగా ।
మదనకోటి సుందరాంగ - మంగళమో పాండురంగా ।
కదలిరమ్ము - పదముల గజ్జలు - ఘల్లుఘల్లుఘల్లుమనగా
॥రారవేగ॥

అందమైన బృందావనిలో - ఆటలాడుతున్నావో ।
మందలోని భామలజేరి - మాటలాడుతున్నావో ।
ఎందుకయ్యా । యింతతడవు - డెందమందు కానరావు ।
వందనాలుగొనుమా! బ్రహ్మానందమందిర నందనందన
॥రారవేగ॥

పాలుపెరుగు దోచుకున్న - పరమాత్మ రారా ।
పాపాలను వలువలు దోచిన - పరమపురుష రారా!
నీలమోహనాకారా! నీవేనాకు ప్రాణమురా ।
రాయిగరుగ విశ్వమునిన్నే - రమ్మురమ్ము రమ్మని పిలువా
॥రారవేగ॥

# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(గోరంకకెందుకో - అనుమాదిరి)

రావయ్యమాధవా ! రాధమ్మతోడ ।
రాసకేళీప్రియ! నీ రాజనమ్ముజూడ ॥ ॥రావయ్యా॥

గోవర్ధనమ్మెత్తి - గోవులనుగాచి ।
గోపకాంతులకెల్ల - కొంగుబంగారమై ।
గోపాలకృష్ణుడవై - కాపాడు పరమాత్మ ।
కోటిజన్మలెత్తినా - కోరుకొందునిన్నే ॥ ॥రావయ్యా॥

నామనసేఅందాల - బృందావనమ్ముగా ।
నాలోని ప్రేమయే - యమునా స్రవంతిగా ।
నానోముపంటవై - నాభాగ్యసీమవై ।
నాకొరకైమలచుకో - నాలోన నిలిచిపో ॥రావయ్యా॥

వ్యత్యస్తపాదాలు - వంశీవినోదాలు ।
నిత్యనూతమైన - నీనీలియందాలు ।
ప్రత్యక్షముగజూపు - పరితాపమికచాలు ।
పాలించు విశ్మమును - పలువేలదండాలు ॥రావయ్యా॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(నగుమోము చూపించ - అనుమాదిరి)

ఒకసారి కనుపించ వేమయ్యా! కృష్ణ ।
ఇకనైన దయరాద? నీలకాయ! గోపాలరాయా । ॥ఒక॥
సొగసులగనియైన -నగుమోముతో!
సొగకనుదోయితో - సొంపురానడలతో!
నిగమసారా! మధువననదమ్ముతో ।
నీలమోహనకాంతితో శాంతితో ।
గగననిభ! రాధతో -గరుడగమనమ్ముతో ।
జగమునమమ్మేలు - జయదీక్షతో ॥ ॥ఒక॥
వరదుడవై ప్రేమగురిపించుమా ।
పరమున ముంచుమా భవజలధి తీరమా ।
మురళిని మోగించి మురిపించుమా ।
మరువకుమా నన్ను - పురుషోత్తమా ।
శరణమీవేసుమా - సాధుమందారమా ।
పరమాత్మగోలోక పురతేజమా ॥ ॥ఒక॥
మనమునవసియించు - మధురాపతి ।
కనికరముగోరితి - వినయమునమ్రొక్కితి ।
అనయమునీవే - దిక్కని నమ్మితి ।
చనువున దరి జేర్చుకొన వేడితి ।
కనుమయ్య విశ్వేశు - కరుణామతి । ॥ఒక॥

# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(పగలే వెన్నెల - అనుమాదిరి)

కరుణాసాగరా । రాధాసుందరా।
కరుణతోడ మంగళమ్ము - గనుము గిరిధరా ॥ ॥కరుణా॥

వెన్నుదిన్ననీమది - మొరవిన్న కరుగదా?
చిన్నికృష్ణ! భవబాధల - చింతవీడదా?
కన్నయ్య! రారాదా? - కాలమేచాలదా !
నిన్నుగాంచు భాగ్యము - నాకున్నదాలేదా? ॥కరుణా॥

రామకృష్ణహరీ! పాండురంగ । చిన్మయ ।
రామరూపరహిత ! వేణునాదతన్మయా ।
శ్యామలకాయ ! స్వామీ ! నీదయ ।
నా మదిలో నివసింపగ - నడచి రావయ్యా ॥ ॥కరుణా॥

దేవనిన్ను విశ్వసించి - ప్రేమించితిని ।
సేవించి సదాస్మరించి - భావించితిని ।
భావానందమే - బ్రహ్మానందమై ।
నీవిశ్వమునిండ సతము నిలిచిపోవ ॥ ॥కరుణా॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ

(కురిసిందివాన - అనుమాదిరి)

గోపాలదేవ కాపాడరావా - గోవింద రాధా ధవా ।
కరుణాంతరంగ - హరి పాండురంగ । ॥ గోపాల ॥

చల్లని చూపుల యుల్లముదోచె - నల్లని నా స్వామీ ।
యెల్లవేళల చల్లగ మమ్ముల - యేలుము ఖగగామీ ।
సౌందర్య లహరీ - బృందావిహారీ । ॥ గోపాల ॥

వెన్నదొంగ నీ వన్నె చిన్నెలను - యెన్నడు జూతునురా ?
కన్నయ్యా నా కన్నులు నీకై - కాయలు గాసెనురా ।
పరమాత్మ మురళీ - ధరపింఛ మౌళి । ॥ గోపాల ॥

విశ్వనాథుని విమల మనమ్మున - వెలుగుము వనమాలీ ।
వేడుకతో - నీ - వినుతిని చేకొని - విడకు దయా శాలీ ।
మధుసూదనా - నీ కిదియే నివాళీ । ॥ గోపాల ॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(అలిగిన వేళనే చూడాలి - అనుమాదిరి)

మురళీ మోహన - కృష్ణయ్యా ।
ముదమున హారతి - గొనుమయ్యా । . . ॥ మురళీ ॥

పరమదయాకర - నీవేగతియని ।
చరణములంటితి - కన్నయ్యా । . ॥ మురళీ ॥

కరివరదుడవై - పరుగిడలేదా ।
కురుసభద్రౌపది - మొర విన లేదా ।
సరుగునమముగను - తరుణము రాదా ।
హరి హరి మాపై - కరుణ గలుగదా । . . ॥ మురళీ ॥

రాముడవీవే - రంగడ వీవే ।
స్వామీ!శివుడవు - సకలము నీవే ।
యేమర బోకుము - విశ్వేశుని ।
శ్యామల ! పాండురంగాశ్రమ మందిర । . . ॥ మురళీ ॥
(శ్యామల రూప కు - శాయిపురాలయ)

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(యేమివ్వను - అనుమాదిరి)

కనిపించురా! కరుణా సాగరా! హరీ
కనిమంగళ - నీరాజన - (దీప) కాంతులా ॥కనిపించురా॥

నీ శ్యామల దివ్యాకృతి - చందము - బ్రహ్మానందము
నీ పావన - నామ సుధా - పానము - యెంతో మధురము
నీసేవయె - ముక్తికి - సోపానము - హరీ!
నీవే మా - జీవన సర్వస్వము! ॥కనిపించురా॥

అడుగడుగున - అందెలు రవళించగా - అందము మించగా
పుడమి తల్లి నిన్గని - పులకించగా - మది వికసించగా
పడతులంత - నివ్వాళులు - పాడగా - హరీ!
పాండురంగ! రమ్ము - మమ్ము - జేరగా! ॥కనిపించురా॥

మురళీదర - బృందావన - మందిరా! రాధాసుందరా!
విరజాప్రియ - గోవర్ధన - గిరిధరా! గోకుల పరిసరా!
పరిపూర్ణతమావతార! పలుకురా! హరీ!
చిరు విశ్వముపైన - ప్రేమ - చిలుకురా ॥కనిపించురా॥

# శ్రీకృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(ఎందు దాగాయున్నాడో - అనుమాదిరి)

అందుకోరా కృష్ణయ్యా - అందాల హారతి !
ఆపన్న సన్నుతీ! ॥అందుకోరా॥
శిరమున పింఛము - చిందులు వేయగ
కరములు మురళీ - స్వరములు మీటగ
కరుణా మృతములు - కన్నులు - కురియగ
చిరునగు - మోమున - వరలగా ॥అందుకోరా॥
బృందావనిలో - యమునా తటమున
అందెలు పదముల - సందడి సేయగ
మందలగాచే - మాధవ హరి నా
డెందములో విహ - రించుమురా ॥అందుకోరా॥
నిను గనలేని - కను లెందులకు ?
నీ దయలేని - బ్రతుకెందులకు?
కణ కణ మందున - కనిపించుమురా
క్షణమైనను - విడనాడకురా ॥అందుకోరా॥
అరమర సేయక - నీ విశ్వేశుని
మొరవినుమయ్యా - కరివర దాయక
కరుణాసాగర - కౌస్తుభ భూషణ
మురహర - శ్యామల - గిరిధరా ॥అందుకోరా॥





# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి

మాధవా కరుణించవా । నీ మహిమలో మురిపించవా ।
బాధలన్ దొలగించి । నీ శుభ గాథలన్ వినిపించవా ।
॥ మాధవా॥

రాసలీలా రాత్రులే - రసరాజ లీలానేత్రులే ।
నీ సహత్వ విధాత్రులే - రాధాసతీ సమగాత్రులే । ॥ మాధవా॥

ధ్యానమే నీ తనువులో - ఆనందమే నీ మురళిలో ।
జ్ఞానమే నీనుడులలో - విజ్ఞానమే నీ లీలలో । ॥ మాధవా ॥

యోగమా నీ పదము వదిలిన - భోగమా నీస్మరణ మానిన ।
రాగమా నిన్మరచిన - రఘురామ దాసహృదాసనా ।
॥ మాధవా ॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి

(నిను చూచిన ఆ నయనాలు - అనుమాదిరి)

మనమా! మన - మాధవ సేవ ।
మనకది సంసార - వారాశి నావ । ॥ మనమా ॥
మంచిగ కనబడు - మిధ్యా జగతి ।
యెంచరాని మంచియె - హరిజ్యోతి ।
కాంచుటకై మన - ఉభయుల సంగతి ।
కాంచకున్న లేదే! గతి । ॥ మనమా ॥
వ్యాకుల లోక - దయా కల్పతరువు ।
గోకుల చిన్మయ - సుఖ హేతువు ।
ఆ కన్నయ్యను - మరవుకు మీవూ ।
ఆత్మ రూపుడై - మన నెలవూ । ॥ మనమా ॥
పడక వదలి - కుచేలుని డాసి ।
భావ మెరిగి - పరిచర్యలు జేసి ।
పిడికెడటుకులకు - నెంతో మురసి ।
ప్రేమ నొసగె - ధన రాశి । ॥ మనమా ॥
వర్తివి నీవు - ఘృతమౌ ప్రేమ ।
వాసుదేవ - కళ వెలగింపుమా ।
స్ఫూర్తిలో - రఘు రామాది భేదమా ।
మూర్తిలో - నైక్యమే నిజము సుమా । ॥ మనమా ॥





# శ్రీకృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి

మురళీ మోహనా ముకుంద వామనా
మురారీ హారతిన్ గొనుము దమ్మునా ॥ ॥మురళీ॥

కరుణజూప నీమనమ్ము కరుగదాయె
నిరత మొసగు సేతలేమో సేయనాయె
ఎరువని నేరమే తీరని తాపమై
మొరలె యడవి గాచు వెన్నలాయె ......॥ ॥మురళీ॥

నిన్ను గన్న నా యశోద పున్నెమో
మన్ను తిన్న వన్న జూపు మహిమలాయె
కన్నయ వెలియరా వెన్నుడ నీవెరా
కన్నడ సేయక మమ్ముల కరుణింపరా ॥ ॥మురళీ॥

విపధ రాదు లెల్ల నిన్ను ప్రస్తుతించగా
ఆవరించి తనయు డెమో పంచిమీటగా
రావేర శ్రీకరా। రామాజి పురహారా
పావన జూపా మమ్ము పాలించరా ॥ ॥మురళీ॥

❖ ❖ ❖

# శ్రీ సత్యనారాయణ హారతి

**రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి**
**(నా కంటి పాపలో నిలిచిపోరా - అనుమాదిరి)**

ధీసాక్షి భావనా - వన విహారీ ।
శ్రీసత్యనారాయణా । మురారీ । ॥ధీసాక్షి॥

నాభావసీమలో - వట వృక్షఛాయలో ।
నీ భక్తి గోపకులు - నోముసేవలో ।
శోభిల్లు నీరాజన - జ్యోతిలో ।
ప్రాభవమే - వైకుంఠేశ నా జన్మలో । ॥ధీసాక్షి॥

శ్రీలక్ష్మి నాయకా - సేవకానుమోదకా ।
ఆలపించు రఘురాము - నాదు కొమ్మిక ।
కాలాత్మకా - కర్మ ఫలదాయికా ।
మ్రోల వనమాలీ నిలువుమో చిత్త రంజకా । ॥ధీసాక్షి॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

**రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామశాస్త్రి**
**(తిలక్ రాగం - ఆదితాళం)**

నీరాజనమ్మో హరీ । మురహరీ । (2)
దురితకలిన్ - స్మరింతు నినుగోరి . . ॥ నీరాజనమ్మో ॥

మురళిని - మీటుచునాలోన నాద ।
నిరతమిటుల - గోరెదనీజాడ ।
మరువకు మన్నాథ - నిన్నే వేడ ।
మురిసెద । కరుణించి నాకిలగన్పడ । ॥ నీరాజనమ్మో ॥

తడవేల - చిన్మయ దీనులనేల
విడచిన- మనలేము విశ్వాలవాల ।
యెడదల - యేలిక రఘురామ పాల ।
కొడకండ్ల - పూజిత గోపాల బాల । ॥ నీరాజనమ్మో ॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

**రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహస్వామి**
**(ఏవివ్వను నీకేమివ్వను - అనుమాదిరి )**

నీలీలలా - నీకనుచూపులా ఈ ।
భువనములే - పరవశమౌ గోపాలా । ॥ నీలీలలా ॥

బాలాశ్రీల పాలింపవేలా - శ్రీలోలగైకొనుమిదే । జ్యోతులా
నా భావమునన్ - భాసిలా ॥ నీలీలలా ॥
వేణువు నీచేగైకొని ఊదగా - వీనుల విందుగా ।
వ్రేతలు వేదనతో నినుజేరగా - పులకించగా ।
వేవిధాల విధినిన్నే పాడగా - ఆవిధము విన్న నేనేతరియించగా
॥ నీలీలలా ॥

పావన యమునాతీర విహారము - నీకేమోదము । ఆ
పదముజేరు వ్రజవనితా హృదయము - నీ నిలయము ।
ఓ పరమాత్మా నీ సేతలు - దెలియుము ।
నీవానిని నన్నేలగ - భారము । ॥ నీలీలలా





శృతులేనిను సంస్తుతించలేకనూ - పూనె మౌనమూ ।
ఆశ్రితులేనిను దలచుచు జేరెనూ - పరమ పదమును -
పతితాత్ములకే నీకథ - అమృతమూ ।
ఓ పతిత పావనా దయ - గంభీరము । ॥ నీలీలలా ॥

రామాజీ నగమే బృందావనం - నవ్యశ్రీపదం ।
శ్యామల రూపమ్మే నా భావనం - సంభావనం ।
శ్రీ మనోహరా మంగళ - కారణం ।
నా మానస సామ్రాజ్య - సమర్పణం । ॥ నీలీలలా ॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహస్వామి
(పగలే వెన్నెల - అనుమాదిరి)

మురళీ మోహన - ముకుంద వామన ।
మురారి హారతిన్ - గొన్మురమ్ము నా । ॥ మురళీ ॥

కరుణ జూప నీమనమ్ము- కరుగదాయె ।
నిరయ మొసగు సేతలేను - సేయనాయే ।
వెరవని నేరమే - తీరని తాపమై ।
మొరలే యడవిగాచు - వెన్నెలాయె । ॥ మురళీ ॥

నిన్నుగన్న నా యశోద - పున్నెమేమో ।
మన్నుదిన్న వన్నుజూపు - మహిమలేమో ।
కన్నయ్య దెలియరా - వెన్నుడ వీవెరా ।
కన్నడ సేయకనన్ - గాపాడరా । ॥ మురళీ ॥

పవిధరాదులెల్ల నిన్ను - ప్రస్తుతించగా ।
ఆవిరించి తనయుడే - విపంచి మీటగా ।
రావేరా శ్రీకరా - రామాజిపురవరా ।
పావనరూపా - నన్ను పాలింపరా । ॥ మురళీ ॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ
(ప్రియా ప్రియతమా రాగాలు - అనుమాదిరి)

హరీ ! మురారి - గిరిధారి
దరిన్ జేరరా - వ్రజశౌరి నీ
సరిదైవమెవరు మరి ! నే
స్మరియింతు నిను గోరి - బృందా విహారి ! ॥ హరీ ॥

ప్రకాశమాన పావన - ప్రభో ! ప్రపంచ పాలన।
వికసిత స్వాంత ఖేలన - వినోద లీలా ప్రేరణ।
సకల లోకోద్ధారణ - సతత గోపి రంజన।
సుఖాలలోన శోకాలనైన - నీకై భావమ్మిడనా। ॥ హరీ ॥

శ్రీవాసుదేవ శ్రీకర - శ్రీనాథ శ్రితజన మందిర।
దేవాదిదేవ శుభకర - దయా స్వభావ యదువర।
భవ విదూర బ్రోవర - బందనకంటి దేవర।
నవనీతచోరా నివ్వాళిదేరా - జీవాధారా గొనరా। ॥ హరీ ॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామ శర్మ
(నవ్వమ్మా బంగారు పువ్వమ్మా - అనుమాదిరి)

గోపాల! గోలోక - జనపాల ।
శ్రీలోల! యదువంశ - భూపాల ।
జాగేల! కాంచన చేలా - జూపించు నీలీల ।
నివ్వాళందగ - రావేల ఈ వేళా। ॥ గోపాల ॥
నాగేంద్ర శయన - నవ్యవన మాలా భరణ ।
నందవ్రజ - మోహన కృష్ణ ।
నాభావ గమన - నాపై రావేల కరుణ నమ్మియుంటిని శ్రీరమణ।
నారదాది సన్నుత చరణ - నాట్యకళా పారీణ ।
నాసేవల గొనుమో - నంద నందనా । ॥ గోపాల ॥
రాజీవ నయన రార - రాకేందు వదన ।
రమ్య బృందావన - సదన ।
రాధా ప్రియ మధన - రారాద సరగున ।
రజక్ష సేయగ - నను భువిన ।
రాగ భోగ - యోగ దీపన ।
రాసకేళి - పరిపూర్ణ ।
రాజిల్లుము - వాసుదేవా శ్రమమ్మున । ॥ గోపాల ॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మ శ్రీ రేపాక రామశర్మ
(దారిచూపిన దేవతా - అనుమాదిరి)

రాధికా మన్మోహనా నీరాజనము దీనావనా
సాధకా శ్రిత భావనా సంసార వార్నిధి శోషణా ॥ రాధికా ॥
జనన మందున మరణమందున
స్మరణ సేయని యఘమున
కానరాని దవానలమ్మున
కాలుచుంటి జనావనా ॥ రాధికా ॥
వెదకితిని దేవళములందున
వెదకితిని యాత్రాస్థలమ్మున
వెదకి వెదకి విసిగితిని నీ
వెచట నుంటివొ చిద్ఘనా ॥ రాధికా ॥
ప్రాత చదువులు ఎన్నిచదివిన
పాతకుడ నిన్ మరతునా
ద్వైతమో అద్వైతమో
నీ వాడరా మధుసూదనా ॥ రాధికా ॥
అందమౌ హృన్మందిరమ్మున
బందిగా నిను సేయనా
పొందికగ నీవిందు నిలువుము
భువన జీవ గుణావన ॥ రాధికా ॥

# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

(రాతినైన కాకపోతిని - అనుమాదిరి)

నంద గోకులమందు వెలసిన - ఇందిరా వర సుందర।
అందుకొనుమా హారతిదిగో - ఆర్తజన హృన్మందిర । ॥నంద॥

ఎందువెదకిన అందే గలవని - విందురా మురళీధరా ।
ఎందులకు మాముందు కన్నుల విందు సేయవు శ్రీకరా॥నంద॥

నందనందన । భక్త చందన –నాథనాథ సనాతనా ।
మందహాసా । బదనకంటి మందిరేశ । నిన్వినా ।
ఉందునా । జగమందునా । అరవింద లోచన । ముదమున ।
పొందనా । నిన్నందినా । సద్గతులనెన్నో చిద్ఘనా ॥ ॥నంద॥

హీనమతినై మోహపాశము నందు చిక్కితి కేశవా ।
నేను నాదను మమత వీడక నిన్ను మరచితి మాధవా ।
దీన బాంధవ । దేవదేవా । దిక్కునీవే బ్రోవవా ।
సూనుడను । దయతోడనను, సుజనావనా । కాపాడవా। ।నంద॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

(తుళ్ళి తుళ్ళి పడుతోంది - అనుమాదిరి)

రాధాలోల మమ్మేల జాల మదేల ।
బోధరూప నివ్వాళిన్ గైకొనవేల ॥ ॥రాధా॥

కరుణాలవాల। కాంచనచేలా । కరిరాజపాల। ఘనకీర్తిశీల ।
సిరిమువ్వల ముద్దుల బాల । చిరునవ్వుల లీలాలోలా ।
మురిపించరా మురళీ మృదు రవములా ॥ ॥రాధా॥

క్షీరసాగరాన శయనించు దేవ ।
చెరసాలలోన జనియించినావ ।
శరణాశ్రిత దీనుల బ్రోవ ।
సుర వైభవమే విడినావ ।
మురవైరి రామాజి పురమేలవ ॥ ॥రాధా॥

బృందావనమ్మే నా మానసమ్ము ।
నందనందనా వేగ విహరించరమ్ము ।
బందనకంటి పురమ్ము । సుందరమౌ సదనమ్ము ।
అందింతురా గొమ్ము అభివందనమ్ము ॥ ॥రాధా॥

## శ్రీకృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ
( దేఖో వో దివాన తుమ్ - అనుమాదిరి)

నందకిశోర। నన్నేలగరా ।
బృందా విహారా ।
నవనీతచోర । నివ్వాళిదేర । నివ్వాళిదేర । ॥నంద॥

నీల శరీర । నిఖిలాధార ।
నీవాడనుర । నా మొర వినర ।
నా మది నీపద సన్నిధి కోర ।
నిరతము నిన్నే కొలుతును రార । కొలుతును రార । ॥నంద॥

సుందర శ్యామా । సురనుత నామ ।
మందస్మిత । మా మనవిని వినుమా ।
బందనకంటి మందిర ధామ ।
భక్తుల నేలగ నీకు భారమా । నీకు భారమా ॥ ॥నంద॥

❖ ❖ ❖





## శ్రీ కృష్ణ హారతి

రచన : అవధూత సదానంద స్వామి
(మోహనరాగము - అనుమాదిరి)

హే జగజ్జననీ - శ్రీచక్రనాయకీ - రాజరాజేశ్వరీ ।
త్రిగుణరూపిణీ త్రిభువనేశ్వరీ - త్రిపురసుందరీ ।
మంగళమిదెగొనుమా - మంగళమిదెగొనుమా -
శుభమంగళమిదే గొనుమా ॥ ॥హేజగ॥

జగమూల సృజియించి పాలించి - లయ మొందించె-2
పరమేశ్వరి నీవే - పరదేవత నీవే -2
నిగమాగమనుత అగణిత భగవతి - సుగుణామృతశీలే-2
॥హేజగ॥

మాయాతీత స్వరూపిణి వైష్ణవి - 2
మంగళదాయిని - మహిత మనోన్మని - 2
మహేశ్వరి శ్రీ.. మహితే లలితే - 2
ముక్తిదాయిని - సదానంద పోషిణి - 2 ॥హేజగ॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామ శర్మ
(ముద్దబంతి పువ్వులో - అను మాదిరి)

దేవదేవ మాధవా - దీనబాంధవా !
భావ హృదయ భాసిత - ప్రణుత శ్రీధవా ॥ దేవ ॥

నవరస లీలాలోల - నన్నేలవా
భువనావన - భవనాశన - బ్రోవగరావా ॥ దేవ ॥

వేదనతో వేవిధాల - వేడుకొంటిరా
నిర్వేదమే నీకేల - నీల శరీరా
వేదరూప రారా - వెన్నుడ వీవేరా
అపవాదు పాల్గావింపక - ఆర్తుని గనర ॥ దేవ ॥

మందస్మిత బృందావన - మదన సుందర
సురవందిత పదారవింద - యుగళ భాసుర
ఇందిరేశ వాసుదేవ - మందిరా కర
అందింతురా ! హారతిదే - అందుకొనగరా ॥ దేవ ॥

❖ ❖ ❖





# శ్రీ కృష్ణ హారతి

(పాలరాతి బొమ్మకు - అనుమాదిరి)
రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

నీరాజనమ్మురా । నిఖిలాధారా ।
నీరేజనయనా । రార । నందకిశోర ।
పరమాత్మ కావరా । శరణమ్ము నీవెర ।శ్యామసుందరా ॥
॥నీరా॥

పరమ పురుష । పాపనాశ । పలుకవేలర । నీ
కరుణ నోచలేనీ ఈ జన్మ మేలరా ।
వరదుడన్న నీ బిరుదము వదలబోకుర । నా
నేరములను సైచి నీలో జేర్చుకొమ్ముర ॥ ॥నీరా॥

బదనకంటి మందిర ధామ బ్రోవ భారమా । మా
ఖేదములను బాపి మమ్మేలగ రమ్మా ।
మదన మోహన । మాపై జూపుము ప్రేమ । మా
మదిని నీదు పాద సేవయె మరువనీకుమా । ॥నీరా॥

❖ ❖ ❖

# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ
( సురుచిర సుందర వేణి - అను మాదిరి )

హరి హరి । బృందా విహారి - మరి మరి । నీదయగోరి ।
చేరినాను । చెంతకు శౌరీ । . . .
శరణ మీవె । చక్రధారి ।
రారా హరి! రావేరా మరి . . . ॥ హరి ॥
మురళీధర । మురసంహార - మునిజన । మానస మందిర ।
నీరాజనమ్మందుకోరా ।
కరుణాకర । కాపాడర - కరివర కాంతి శరీర ॥
చరణమ్ములే - నమ్మినారా ।
నీరూపమే - నామది నిల్చెరా ।
నీరేజ నయనానే - నీ వాడరా । పరమాత్మ ।
పరుడనా పల్క వేరా - పాలింపరారా. . . ॥ హరి ॥
గోవర్ధన । గిరినీడన - గోకుల వాసుల గాచిన ।
గోవింద । గోలోక పాలన ।
నవమోహన । ఖగవాహన - దీనావన ।
హేచిద్ఘన నగుమోము - చూపించదగనా ।
నవనీతచోర నినువేడిన నన్నేలవేర పగవాడన ।
భవ బంధమోచన - భారమౌన భక్తుడను గాన ॥హరి ॥





# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ వితాల రాజమౌళి శాస్త్రి
(పిలిచే నామదిలో తలపె నీవె సుమా - అను మాదిరి)

మురళీ మోహనుడో ముగ్ధేందు శేఖరుడో
కోదండ మండనుడో నీరాజనమ్మీయుమా

స్త్రీపుమాశ్రిమగుచు - చిన్మాత్ర సారమునై
నిష్కలము సకలమ్ము - పుష్కలమై వెలయు

హరి హరా న్వితమైన- ఆనంద రూపమ్ము ॥ మురళీ ॥
ఊహకందని త్రోవ - సోహమని వెలుగొందు
నేహనా నాస్తి యనన్ - ఒక్కడే శృతులందు
విశ్వమె తానగుచు - తానే నేనై తనరు ॥ మురళీ॥

మొదలు లేదనువారు - తుది లేదనెడివారు
మూల మెరుగని కతన - మోస పోయిన వారు
తుది మొదళ్ళకు నతడు - దూరమై యున్నాడు ॥ మురళీ ॥

ఇస్మయిల్ ఖాన్ పురిలో - అస్మదాదుల కొరకు
విస్మయా వహమైన - విశ్వనాథుని యునికి
విస్మరింపగరాదు - విభుదోత్తములు దీని ॥ మురళీ ॥

# శ్రీ కృష్ణ హారతి

రచన : బ్రహ్మశ్రీ ఆకెళ్ళ గోవర్ధన శర్మగారు
( రావోయి చందమామ - అనుమాదిరి)

పరమాత్మ మంగళమ్ము ।
గిరిధారి బ్రోవరమ్మా ॥ ॥పరమాత్మ॥

పరమ దయాకర వరదా ।
సరగున బ్రోవగరాదా ।
పరిపరి విధముల వేడా ।
కరుణే నీమది లేదా ॥ ॥పరమాత్మ॥

సురముని వందిత చరణా ।
సురుచిర సుందర వదనా ।
మురహర రాధా రమణా ।
సరగున బ్రోవగ దగనా ॥ ॥పరమాత్మ॥

నీల గగన తనుభాసా ।
నిఖిల భువన సువిలాసా ।
లలిత మధుర దరహాసా ।
మౌలాలీ పురవాసా ॥ ॥పరమాత్మ॥





# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల విధుమౌళి శాస్త్రి
(తిరుపతిపై వెలయు వెంకటేశ - అనుమాదిరి)

కాళేశ ముక్తేశ - గావవయ్య నీ ।
జాలి మాపై జూప రావేమయా - స్వామి దయామయా ॥ కాళేశ॥

నీళగళా! మముజేరవయా - నీనగుమోమిక జూపవయా ।
కాలకాలా జాలమేల - జేసెదవయ్య ।
శైల సుతా ప్రియ - వరచిత్కళామయ । ॥ కాళేశ ॥

నా ధ్యానగంగను - నీవే దాల్చుమయా నా ।
మానసగిరి సుతను - ఏలవయా, ।
ఓ నాగ ధరా! భావనా - మణని గొనమయ్య ।
నాగ శయనా - నన్నేలుమయా । ॥ కాళేశ ॥

గరళమే నీలోన కరిగెనయ్య - ఆ గారడియయేదియోదెలియమయ్య।
పరగ మృత్యునిన్నె - శరణుజొచ్చినదయ్య ।
పరశివ నీలీల - పలుకగ లేమయా । ॥ కాళేశ ॥

❖ ❖ ❖

# శ్రీశివ మంగళ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల విధుమౌళి శాస్త్రి
(జరా సామ్నేతో ఆయా చెలియా అనుమాదిరి)

రామలింగేశ - నీరజనమ్ము
హ్యోమ కేశాత్వారంగై కొమ్ము
ఓ ఉమా మనోహర రమ్ము
నీ ప్రేమన్ గనపరచి పొమ్ము ॥ ॥రామ॥

ఈ మానవాళికి నిజమైన ధనము
నీనామ జపమె సతమ్ము
ఓ కా మారి పదసేవలిమ్ము
మాకు కలిగింపు భవతారకమ్ము
శుభ ధామా పరాకేళ తాళము
ధవళాంగ నిన్ను వేడజాలము ॥ ॥రామ॥

విధుమౌళి ధీనుల వేద బాపవేవా
విశ్వేశ్వరా వామ దేవా
మా బాధాళి బోదువు తోవా
మీ భక్తావర్తింజూప రావా
సుధ లొల్క పోక మాట పలుకవా ॥ ॥రామ॥

❖ ❖ ❖





# శివ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ
(రారా కౌగిలిజేర రారాదొరా - అనుమాదిరి)

రా!రా! - మంగళమందుకోరా! హరా! నా
భారమ్ము నీదే - భవానీవరా! ॥రారా॥

కనులార - నినుజూడ - మనసున్నది - జీ
వనమేమొ - పరికింప - క్షణమైనది!
కనవేమయా! ఓ కరుణామయా! నీ
కనికార - మునకాని - మనలేనయా ॥రారా॥

యెడబాసి - గడియైన - విడనాడకు! నీ
యొడిలో - నన్నిడుకొమ్ము - పడనీయకు!
తడవెందుకు? కన్నెడనేయకు! నీ
యడుగంటి - పడియుందు - జడిపించకు ॥రారా॥

పరమాత్మ - విశ్వేశ! వరదా! శివ! భా
సుర పాండురంగాశ్రమా! శ్రీకరా!
పరమేశ్వరా! ఓ గిరిజాప్రియా! శం
కర! దీనమందార! శశిశేఖరా!! ॥రారా॥

❖ ❖ ❖

# శ్రీ శివ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(జానపద రతి - అనుమాదిరి)

మంగళమో శంకరా॥ మాగతినీవే హరా । ॥మంగళ॥

శివశివ నీలీలలన్ని-చిత్రము జగదీశ్వరా । ॥మంగళ॥

యెద్దుపైననీసవారి-గద్దపైననేమొహరి ।
యిద్దరిద్దరిద్దరైన - యిద్దరు ఒకటేనయా ॥ ॥మంగళ॥

చిట్టెడన్ని నీళ్ళుబోసి -చిమ్మెడు బూడిదబూసి ।
పట్టెడంతమారెడాకు-బెట్టిన సంతసము నీకు ।
(బెట్టిన తబ్బిబ్బౌదువు) ॥మంగళ॥

నీవేషమ మంగళము-నినుగాంచిన మంగళము ।
నిరతము నీనామస్మరణ । నిఖిలజగన్మంగళము ॥ ॥మంగళ॥

కనులకుగనుపించవు- మానసమునకందవు ।
కనులుమూసి పరికించిన-కణకణమున వెలుగుదువు ॥మంగళ॥

పాండురంగ రూపములో-భాసిల్లు మావిశ్వమందు ।
చండికమ్మ రుక్మిణిగా-సకలజనుల కొపసందు ॥ ॥మంగళ॥

❖ ❖ ❖





# శ్రీశివ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
( నీరాజనార్చనా - అనుమాదిరి )

రావయ్య ! శంకరా! - రసాకార! సుందరా!
సేవింతు నీ చరణాలా - శివా!దీప కాంతులా ! ॥ రావయ్య॥

భవా ! భావనా విహారా! - భవాతీత వైభవా !
భవాధార ! వేదసారా! - భవానీ మనోహరా ! ॥ రావయ్య॥

మదీయాంత రంగమైన - హృదాకాశవీథిలోన !
చిదానంద మందిరాన - సదా వెల్గు నందియానా ! ॥ రావయ్య॥

ప్రభో ! విశ్వనాథ ప్రేమా - స్పదా! శంభుదేవా !
నభో భాసురా! వరగంటి - నగాధీశ్వరా! హరా ! ॥ రావయ్య

❖ ❖ ❖

# శివ హారతి

రచన: మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ

(సువ్వీ సువ్వీ - అనుమాదిరి)

శంభో! శివ! సాంబ! శివ! కొనుము - మంగళమ్
స్వామీ! అభివందనం! శివ! శివ! శివ!! ॥శంభో॥

కదిలే - ప్రాణుల్లోన నీవె - ఎఎఎఎఎ
కదలని - స్థాణువనగ - నీవే!........
సదయ! లింగమయుడ వీవే - అణువణువులోన - నీవే!
జగమున అంతట నీవే! శివ! శివ! శివ!! ॥శంభో॥

వెండికొండపైన వెలుగురేడా! ఆఆఆఆఆ....
చండికమ్మ - వలచిన మొనగాడా!......
దండి మహిమలు గలవాడ! మెండు - బూచుల - యెకిమీడా!
దండము - శంభుదేవుడా! శివ! శివ! శివ!! ॥శంభో॥





నొసట దిద్దుకొని - బూడిదపూత!....
మెసవితి జగమేల - విసపుమేత
పొసగ - పసరముపై వసతా! భళి - నీకు తోడు లలిత!
మసలక-చూపుము-మమత శివ! శివ! శివ!! ॥శంభో॥

రామలింగ - గిరిమందిర! దిక్పట!
ప్రేమ - విశ్వనాథునేల వకట?
రామ రామ! చట చట! రావయ్య! జటామకుట!
నామది కౌను - బాసట! శివ! శివ! శివ!! ॥శంభో॥

❖ ❖ ❖

# శివ హారతి

రచన: మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ

(అబ్ తేరెశివా కౌనుమెరా - అనుమాదిరి)

పరమాత్మ! హరా! హారతి గొనుమయ్య శంకరా!
వరదా! కరుణజూడుమయ్య! పార్వతీవరా! ॥పర॥

శరణాగతార్తి హరణా! శివ! చంద్రశేఖరా!
నిరతమ్ము నీవె దిక్కు మాకు - నీలకంధరా! ॥నిర॥

వరనాగహార! గంగాధర! శరణుపురహరా!
వరదా! వరదా! వరదా! కరుణజూడుమయ్య - పార్వతీవరా! ॥పర॥

భవదూర! పాండురంగాశ్రమ (రామలింగపురీ) భవ్యమందిరా!
భవపాశనాశ! దేవ దేవ! భక్త హితకరా! దేవ ॥భవ॥

స్తవనీయపాద! విశ్వనుత! సత్యసుందరా!
వరదా! వరదా! వరదా! కరుణజూడుమయ్య - పార్వతీవరా! ॥పర॥

❖ ❖ ❖





# శివ హారతి

రచన: మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ

(రాయినైనా కాకపోతిని - అనుమాదిరి)

ఎందుకయ్యా? జాగుసేతువు - నందివాహన! శంకరా!
అందుకొన రావయ్య! మంగళ - హారతిదిగో పురహరా!
మందమతితో - నిన్ను మరచిన - మాకు గతి - నీవే హరా!
సుందరేశ్వర! నీ పదాలకు - వందనము - గంగాధరా!॥ఎందు॥

ఫాలలోచన! పాపమోచన! బాలచంద్ర కళాధరా!
నీల లోహిత! భక్త సేవిత! నిత్య మంగళ విగ్రహా!
కేల శూలము బట్టి - లోకా - లేలు దొర వీవేనయా!
లీలగా - మమ్మేలగా - రాజాలవా? కరుణామయా! ॥ఎందు॥

ఎన్ని జన్మలు యెత్తినాననో - నిన్ను జేరక దైవమా!
కన్న తండ్రీ! దర్శనమ్మిడి - కనుల పండువు సేయుమా!
ఎన్నటికి? నీవాడ! నో గిరిజేశ (గజవల్లీశ)! శ్రితమందారమా!
విన్నపము లాలించి వేగమె విశ్వనాథుని బ్రోవుమా! ॥ఎందు॥

❖ ❖ ❖

# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి

(అలిగితివా సఖీ - అనుమాదిరి)

త్రిపురహరా! త్రిలోచనా! త్రిదశపాలనా!
కృపనుజూప మంగళమ్ము - నీయ జాలనా ! ॥ త్రిపుర ॥

రిపుల బాధలనుభవించి - వేల్పులెల్ల నిన్ను జేర
అపకరించు విషము మ్రింగి - యరసితి వౌరా! ॥ త్రిపుర ॥

ఉదయ తాండవమ్ముజీవ - సదన భువన జీవనమ్ము
తుదిన తాండవమ్ము - ఘోర దోష నాశము ॥ త్రిపుర ॥

విందులేల? నీదుసేవ - లందుకొనని లోకములకు
సందియంబె? నిన్నుజేర - సన్నుతులివె నీకు ॥ త్రిపుర ॥

నిన్ను జేర రఘురాముడు - నిటల నయన వేడుకొనిన
కన్న తండ్రి ! కరుణ రాద - కాళ్ళ వ్రాలిన ॥ త్రిపుర ॥

❖ ❖ ❖





# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి

(నమో భూత నాథా - అనుమాదిరి)

చిదానంద భావ ! మదిన్నిల్వరావా ।
ఇదే మంగళమ్ము ! సదా - వెల్గు దేవా ! ॥ చిదా ॥

మనో వీధి లోన - వినా నిన్నుగాన !
వినోదమ్ములైన - విషాదమ్ములైన !
నినున్ వేడెదన్ - బేర్మితో దీనమాన ! ॥ చిదా ॥

లోకైకనాథా - మాకూర్మిజోత !
నీకన్నత్రాత - మాకెవ్వరూత !
చేకూర్చు సేవన్ - మనోవాగ తీత ! ॥ చిదా ॥

భయమ్ముండనా ! నీపదమ్మందెనేని !
దయాదృష్టి బూని - దరింజేర్చువీని !
స్వయం భాసనా ! - రఘురామాభామాని ! ॥ చిదా ॥

❖ ❖ ❖

# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి

(నమో భూత నాథా - అనుమాదిరి)

శ్రీమాతృశతరుద్ర గంగాధరా!
క్షేమంకరా! శివానీ వరా! ॥శ్రీమాతృ॥

మాయలేని మహాదేవ సేవా ।
మాయాబంధము విడదీయుత్రోవా!
నీయధీనుల ననాథుల బ్రోవా!
నీయపార కృప గురిపింపరావా! ॥శ్రీమాతృ॥

నీరాజనదీప కళికావలీకలిత ।
ధారాళ నమకాభిషేకోజ్వలా!
గౌరీమనోంబుజ రవిరాజవిలసిత!
కారుణ్యావారాసి విధివిలసిత ఫాల ॥శ్రీమాతృ॥

చుంచనకోట పురోదిత పూజిత!
కించిత్కర నా సేవకరంజన ।
ఎంచక దోసాలు నేలు దయాఘనా!
గాంచుము రఘురాము హృదయవేదనా! ॥శ్రీమాతృ॥

❖ ❖ ❖





# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామ శాస్త్రి

(ఊరకే కన్నీరు నింప- అనుమాదిరి)

రుద్రదేవా మంగళమ్ము - రోదనైకవారణా ।
భద్రశక్తి రాజమాన - భవ్య భుజగ భూషణా ॥ ॥రుద్ర॥

భిన్న రూపములకు - నీవభిన్న దివ్యజ్యోతివే ।
కన్నవారిలోన - నీవఖండభావ మీయవే ॥ ॥రుద్ర॥

పరుల బాధలోర్వలేక - భయదవిషము మ్రింగితివే ।
సిరులనీయ శ్రమలబాప- సేవానిచశూలివే॥ ॥రుద్ర॥

శతరుద్రమనూ హితమౌ - లావిలోసుఖింపుమా ।
శ్రితుల సుతుల నేల - నతుల స్వీకరించి మురయుమా ॥
॥రుద్ర॥

❖ ❖ ❖

# శ్రీశివ హారతి

రచన: బ్రహ్మశ్రీ రుక్మాభట్లనరసింహస్వామి

(మల్లియలారా మాలికలారా - అనుమాదిరి)

మంగళదేవా ! మంజుల భావా !
మౌనముగా ఉన్నావా ! మా మొరలె వినలేవా !

గంగాధర నన్ - కావగ బరువా ?
లింగరూపమున్ - గైకొన్నావా ?
కన్నవాడవే - కఠినము బూన
కలదా ? యిలలో - వలదా బ్రోవ ॥ మంగళ ॥

నాగములే నీ - నగలే జూడ
నగమే నీకగు - నయమగు మేడ
అఘముల వీడ - అనదల జూడ
పగనా ? తగనా ? ముక్కన్నులరేడా ! ॥ మంగళ ॥

భావమునన్- నీ పదముల మోప
భారమౌనె - ఓ . . . ప్రేమ కలాపా
భవమును బాప - పదములు జూపా
తగునా ? పగనా ? - ముక్కన్నుల రేడ ॥ మంగళ ॥

❖ ❖ ❖





# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్లనరసింహస్వామి

(నీలి మేఘాలలో - అనుమాదిరి)

నీరాజనమ్మురా - గిరిజా మనోహరా ।
పరమాత్మ నన్నుజేరా - పాలింప రావేరా । ॥ నీరాజ ॥

ఓ రాజశేఖరా - పెరవాడగానురా ।
పరమపావనా గొనరా - కరుణించి కావవేరా ॥ ॥ నీరాజ ॥

నాగరాజభూషణా - నందివాహనా ఘనా ।
నగుమోము జూప పగనా - నగావాన నీకే తగునా ॥। నీరాజ ॥

త్యాగరూప నిన్వినా - జగములోన నేమనగలనా ।
వెగళాస్పురీ నిరంజనా - వేదసార త్రినయనా । ॥ నీరాజ ॥

❖ ❖ ❖

# శ్రీశివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహ స్వామి

(తనివి తీరలేదే - అనుమాదిరి)

రజిత గిరి విహారా - నిర్వ్యాజ ప్రేమ పూరా!
నీరాజనమ్మురా - ఫణిహారా శంకరా . . . . .
ఓ శంకరా . . . . . ॥ రజిత ॥

గంగాపగ నీ జూటమున - గౌరీ అర్ధ శరీరమున !
మంగళ మొసగెడి నాట్యమున - మంజులగాన వినోదమునా!
పొంగు నా భావమునా ... పూర్ణమౌ నినుగనినా !
అంగజోన్మద హరణా ! ఆశ్రితా వనచరణా! ॥ రజిత ॥

కొండను విల్లుగ జేసితివి - కోనలలో వసియించితివి !
చండ విషమ్మును మ్రింగితివి - ప్రచండ ఫణమ్ములదాల్చితివి !
చండికన్ వలచితివీ - చెలిమినే జేసితివీ !
దండిదయ బూనితివీ - దాసులన్ బ్రోచితివీ ! ॥ రజిత ॥

❖ ❖ ❖





# శ్రీశివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

(సంగీతమే సరస సల్లాపమే - అనుమాదిరి)

శంభో! హరా! శరణు - శశిశేఖరా
సర్వేశ్వరా! సాంబ - శివశంకరా
సుందర మందార - సుమహారమై
సంతత మలరించు - స్వామి ముదమార
సన్నిధినే జేరి - నా హృదయమే ॥శంభో॥

పంచాక్షరీ మంత్ర ప్రభుడవు నీవే - పతిత జనావళి నేలగా
మించిన శోకాల బాపుడు వీవె - మీ ఘన రూపము జూపగా
సంచిత నాశా సద్గుణ భూషా - కుంచిత కేశా కీసర వాసా
నాద స్వరూపా! నమ్మితిని నాట్యప్రదీపా
నిఖిల జగతి నిలచి బ్రోచు ॥శంభో॥

వేదన భరితము ఈ జీవనము - వేగమె మము గావు మీశ్వర
మోదము గూర్పుము మోహము బాపుము - భేదము జూపకుమోహరా

వేదప్రకాశా వేడెద మీశా - వందిత వేషా వ్యాకుల నాశా
నాదస్వరూపా! నమ్మితిని - నాట్యప్రదీపా!
నిఖిల జగతి - నిలచి బ్రోచు ॥శంభో॥

❖ ❖ ❖

# శ్రీశివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

(అమృతం త్రాగినవాళ్ళు - అనుమాదిరి)

నిగమా గమనుత మందిర - నగజా మానస సుందర
పగజూపక - నీ నగుమోము జూపర
జగదోద్ధార! జయమీరా - భవహర! ॥నిగ॥

హాలాహలములు గళమున దాచిన - భోళాశంకరా
బాలుని మార్కండేయుని బ్రోచిన - శూలాయుధ ధర!
అలుకే చాలురా - మా పిలుపే వినగరా!
కైలాసాచలవాస! మహేశ కాపాడరా!
కాలకాల! కరుణాలవాల - కరిచర్మధరా! ॥నిగ॥

గిరిజానర నిన్ననవరతమునే - మదిని దలతుర!
మారుపలుకగా ఉమా మనోహర - మౌనమేలర
హర రాజేశ్వరా - హారతిదిగో పురహరా
పరశివా! బదనకంటి పురీశ్వర - పాలింపరా
దారిజూపి నీ దరిని జేర్చర - దయాసాగరా! ॥నిగ॥

❖ ❖ ❖





# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

(వాదానతో - అనుమాదిరి)

గంగాధరా । గౌరీవర । శుభాంగ
మంగళమ్ము గైకొను ఉమా మనోహర ॥ ॥గంగా॥

శ్రీమాతృ శత రుద్ర పరిష ద్వికాస ।
కామారి కరుణాభాస । కైలాసవాస । ఈశ
మహాన్యాస మంత్ర భూషా । మంజు భాష ।
వ్యోమవేశ । ఓ మహేశా ॥ ॥గంగా॥

భావాకాశ విహార । భజియింతు రార ।
భారమైన మమ్ముజేర । భక్త మందార ।
బాల చంద్రమౌళీ । వేగ బాధ బాపర ।
పాలింపరా । పరమేశ్వరా ॥ ॥గంగా॥

❖ ❖ ❖

# శ్రీశివ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల శ్రీనాథ శర్మ, మట్టిముచ్చాల.

ఉమాపార్థివా – కోటి లింగేశ్వరా!
హిమాద్రీశ జానాథ – గంగాధరా! ॥ ఉమా ॥

సుమన జ్యోతుల – హారతి గొనరా
కమనీయ ఫణిహార – కావగ రారా
ప్రమథ గణావృత – పతితోద్ధార
అమలాంతరంగ – హారతి గొనరా ॥ ఉమా ॥

మదనానంద – స్వామి మనంబున
మెదిలిన రూపమే – మేదిని పైన
పదిలముగా శ్రీ – సిద్ధి పురంబున
కదిలి వచ్చె – కైలాసాచలమన ॥ ఉమా ॥

శ్రీనాథాది – సురలే – కొలువగా
దీన జనావళి – మొరలే వినగా
జ్ఞాన సుధా – అభిషేచన కాగా
కనువిందు సేయగా – కరుణతోనిలువగా ॥ ఉమా ॥

❖ ❖ ❖





# శ్రీశివ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల శ్రీనాథ శర్మ, మట్టిముచ్చాల.
(ఝుమ్మంది నాదం – అనుమాదిరి)

బాలేందుమౌళి – పాలింపుశూలి
పరమానంద గుణశాలి – లయకాలైక నటకేళి ॥ బాలేందు ॥

వెలలేని మొరలా – వినవేల దొరలా
విలపించ పరులా – కరుణ గనుమిలా
సుతుల వెతలగన – చతురమతి విహర
వినతుల విను శంకరా – శుభ మంగళ మభయంకరా
ప్రణతుల గైకొను – సుగుణాకరా ॥ బాలేందు ॥

అహిరాజ భూషణా – అరిలోక భీషణా
అభయమ్ము నీయుము – కరుణా
ఆనంద ధామమ్ము – నీ శరణమౌ
ఔదార్యము మూలము – నీ చరణము ॥ బాలేందు ॥

తెరువేది నాకు – నీ పదసేవ కన్నా
పరువేది నాకు – నీ ప్రేమయున్నా
కొడువటూరిలో – కూర్మినిలచిన
ఇడుములు – మాకేల స్మామీ ?
తడవేల ? మమ్మేల – జాగేల ?
నిను వేద – మాచేత – గాదేల ? ॥ బాలేందు ॥

# శ్రీశివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రామక విశ్వనాథ శాస్త్రి, (బోమ్మనపల్లి)
(చిగురులు వేసిన కలలన్నీ సిగలో పూలుగ- అనుమాదిరి)

జయజయ మంగళ కరమూర్తీ ।
దయతో హారతి గైకొనుమా ।
ఘనమగు భక్తిని గొలిచేమూ ।
ఆనయముదేవా కావుమయా। అనయముదేవా కావుమయా ।।జయ।।

నాదుజన్మ మూలమేదో। నీదునామమీనాడు ।
పాదుకొనేయిద యెదలో
మోదమబ్బెనాలోన। మోదమబ్బె నా-లో-నా । ।।జయ।।

భక్తులెందరో నిన్ను। భావమందు నిలిపేరూ ।
భుక్తి ముక్తులన్నియునిచ్చీ ।
బ్రోవుదేవ రావేమి। బ్రోవాదేవ .. రా - వే .. మీ । ।।జయ।।

ఓ మహాత్మ దర్శనమిచ్చీ। దామెరపురమందున నిలిచీ ।
కమనీయా కోమలభావా । కరుణించుము విశ్వమునీవే।
కరుణించుము విశ్వము నీవే .. ।।జయ।।

❖ ❖ ❖





# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రాజశేఖర లక్ష్మీపతి కృతి
(రాగం - హిందోళం చతురస్ర గతి)

శివా! యనవా! మానవా! ఒకపరి
భవార్ణవ తారకమని తెలియవా! ।।శివాయనవా।।

భవానీజానీ, పదయుగ సేవా!
ఫలమది కోటి స్వర్గాల విలువ ।।శివాయనవా।।

ఒక కణము జలము - ఒక బిల్వ దళము
అకళంక భక్తి హరునకిడ ఫలము
సకలపాప పంకిల పరిహారము
సత్యమిది జన్మజన్మాల సుకృతము ।।శివాయనవా।।

❖ ❖ ❖

# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ ఆకెళ్ళ గోవర్ధన శర్మ
(పగలే వెన్నెల - జగమే ఊయలా - అనుమాదిరి)

గిరిజా సుందరా । కరుణాసాగరా ।
వరదా । మంగళమ్ము నరయలారా । ॥గిరిజా సుందరా॥

నాగహార । నీలకంఠవేగరావా ।
నందివాహనా । మహేశ । నన్ను బ్రోవా ।
ననుదయజూడవా । నటరాజా । శివా ।
నతజన పాలకుడవు నీవే గావా । ॥గిరిజా సుందరా॥

యక్షరాజ పూజితాంఘ్రి నీరజాతా ।
దక్షయాగనాశ । గిరి సుతాసమేతా ।
తక్షణమోక్షదా । తాపసవందితా ।
రక్షణసేయు వేగ రమ్ము త్రాత ॥గిరిజా సుందరా॥

మహిత నల్లగుట్టలోన మమ్ము జేరీ ।
మాదుపూజలందు కొమ్ముమన్మథారీ ।
మరువక దలచెద మది నిను మరి మరీ ।
హర గోవర్ధనార్తి హర పురారీ । ॥గిరిజా సుందరా॥

❖ ❖ ❖





# శ్రీ శివ హారతి

రచన : బ్రహ్మశ్రీ రామక విశ్వనాథ శాస్త్రి (బొమ్మనపల్లి)
(చిగురులు వేసిన కలలన్నీ సిగలో పూలుగ - అనుమాదిరి)

జయజయ మంగళ కరమూర్తీ ।
దయతో హారతి గైకొనుమా ।
ఘనమగు భక్తిని గొలిచేమూ ।
అనయముదేవా కావుమయా । అనయముదేవా కావుమయా ।
॥జయ॥

నాదుజన్మ మూలమేదో । నీదునామమీనాడు ।
పాదుకొనేయెద యెదలో
మోదమబ్బెనాలోన । మోదమబ్బె నా-లో-నా । ॥జయ॥

భక్తులెందరో నిన్ను । భావమందు నిలపేరూ ।
భుక్తి ముక్తులన్నియునిచ్చీ ।
బ్రోవదేవ రావేమి । బ్రోవాదేవ.. రా - వే .. మీ । ॥జయ॥

ఓ మహాత్మ దర్శనమిచ్చీ । దామెరపురమందున నిలిచీ ।
కమనీయా కోమలభావా । కరుణించుము విశ్వమునీవే ।
కరుణించుము విశ్వము నీవే.. ॥జయ॥

❖ ❖ ❖

# శ్రీశివ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల మురహరి శర్మ
(రాధకు నీవేర ప్రాణం - అనుమాదిరి)

భారము - నీదేర స్వామీ
రావాకనవా - కావగ లేవా
నామొర నాలింపవా ॥ భారము ॥

నీ వర రూపం - నిగమ సువిదితం
నీ శుభనామం - నిఖిలాఘహరం
నీ నిజసదనం - జ్ఞానానికి నిలయం ॥ భారము ॥

యీ సంసారం - యీయదు సారం
సిద్ధేశ్వరనిన్ - చేయును దూరం
చేయు విచారం - చేరాలి తీరం ॥ భారము ॥

❖ ❖ ❖





# శ్రీశివ హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
(రారా కౌగిలి జేర రారా - అనుమాదిరి)

రారా! మంగళ మందు కోరా! హరా! నా -
భారమ్ము నీదే! భవానీవరా! ॥ రారా ॥

కనులార నిను జూడ మనసున్నది -
జీవనమేమొ! పరికింప - క్షణమైనది!
కనవేమయా! ఓ కరుణామయా! నీ -
కనికార - మున గాని - మనలేనయా! ॥ రారా ॥

యెడబాసి - గడియైన - విడనాడకు!
నీ - యొడిలో నన్నిడుకొమ్ము - పడనీయకు!
తడవెందుకు? కన్నెడ సేయకు! నీ -
యడుగంటి - పడియుందు - జడిపించకు ॥ రారా ॥

పరమాత్మ - విశ్వేశ! వరదా! శివా!
భాసుర పాండురంగా శ్రమా! శ్రీకరా!
పరమేశ్వరా! ఓ గిరిజా ప్రియా!
శంకర దీన మందార ! శశిశేఖరా! ॥రారా ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ వితాల చంద్రమౌళి శాస్త్రి, చుంచనకోట.

హే రాజ । రాజేశ్వరి దేవి । మాతా . . .
నీరాజనమ్ము గొమ్ము । నిఖిలాత్మ భూతా . . . ॥ హేరాజ ॥

తెర గల్గెనో నీకు – పొరనా । చూపునకే ।
దొర కొనిన । నినుగనుట – కరువయ్యె । నాకే ॥ హేరాజ ॥

ఆనంద మయి । తల్లి – అంబా । మాతల్లీ ।
శ్రీనారాయణి తల్లి । శ్రిత కల్ప । వల్లీ । ॥ హేరాజ ॥

దయ చంద్రమౌళి । వందనము । గైకొమ్మా ।
భయముల బాపి – అవ్యయ । సౌఖ్యమిమ్మా । ॥ హేరాజ ॥

శరణాగతులకు – చుంచనకోటలోన ।
సిరులిమ్ము । ఓ నారసింహీ । బిరానా । ॥ హేరాజ ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ వితాల చంద్రమౌళి శాస్త్రి, చుంచనకోట.

మంగళ దేవతె । మంగలదేరమె ।
మంగళ మాకలయె మే । మంగళమాకలయే । ॥మంగళ॥

హే కృపాలోకా దనేకాన్ లోకాన్ సృజసి –
అపాయాత్ ఉపాయై ర్విపాపాన్
హరసి–అభిరమసి । ॥మంగళ॥

త్వంగతి రేవ । తవాంగజనీనాం ।
అంగశపేత్వాం । అసమానేనాం । ॥మంగళ॥

పాలయ బాలాన్ । బాలేలోలాన్ ।
పాలమాకులా । బాలజరేలాన్ ।
లాలిత చంద్రమౌళీ । కీలిత వాగ్లత ।
ఖేలన సుమతే । హేలలితే । ॥మంగళ॥

❖ ❖ ❖

# శ్రీదేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ వితాల చంద్రమౌళి శాస్త్రి, చుంచనకోట.

రాజరాజేశ్వరీ! అంబ – రాజరాజేశ్వరీ!
రాజముఖి! నీరాజనమ్ము!
రాజీవ లోచనీ ఓ ........... ॥రాజరాజేశ్వరీ ॥

నిన్ను వినా – నన్నెవరే?
యేమన్నను – నాకు – దిక్కెవ్వరే!
కన్నకుమారు – కన్నులగాచి!
గానకున్నా – నవ్వరే? ॥ రాజరాజేశ్వరీ ॥

ఎల్లెడ – నన్నేలుమా!
తల్లీ – స్వకల్ప వల్లిరో!
ఉల్లముజేరి – ఉల్లాస మూనుమా!
ఓ దాస జీవనా....అంబ ॥ రాజరాజేశ్వరీ ॥

కేశవ నగర – నివాసినీ
కేశి మనోవికాసినీ !
ఓ సతీ! చంద్రమౌళి దాస
శ్రీ సేవోల్లాసినీ.... అంబ ॥ రాజరాజేశ్వరీ ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ వితాల చంద్రమౌళి శాస్త్రి, చుంచనకోట.

నా తల్లి । లలితా – సతీ । హారతీ ।
మాతా । దయా – సమేతా । శ్రీ భగవతీ । . . . ॥నాతల్లి ॥

మోహ । పిశాచమ్ము – పూనుటే . . . దుర్మతి ।
దేహమె । నేనంచు – తెలియంగ । నైతి ।
సోహ – మిత్యను – భూతి । శుద్ధాత్మ । సద్గతి ।
అహ । నాకిడ – ప్రీతి । అవు నీకు । విఖ్యాతి । ॥ నాతల్లి ॥

సత్య । జ్ఞానానంద – సమతా – కలితవై ।
స్తుత్య – చుంచనకోట – శుద్ధాంత । గతవై ।
ప్రత్యుపకారాది – వాంఛా । రహితవై ।
నిత్యమేలుము – మమ్ము – నిఖిలాత్మ । హితవై । ॥ నాతల్లి ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ వితాల చంద్రమౌళి శాస్త్రి, చుంచనకోట.

నీరాజనము జననీ ।
గొన రావే – శ్రీ కాత్యాయినీ । ॥ నీరాజనం ॥

నీ రాగ నిజరూపిణీ – నిర్వికల్ప నిరపాయినీ ।
కారుణ్య రస రూపిణీ – జగత్కల్యాణ సంధాయినీ ॥ నీరాజనం ॥

మధు కైటభ మర్దనీ – మధుర మంజుల రసభాషిణీ।
విధిముఖ సురపోషిణీ – విధుమకుటోల్లాసినీ । ॥ నీరాజనం ॥

రామాజిపుర వాసినీ – శ్రీచక్ర రాజార్చనోద్భాసినీ ।
ప్రేమామృతా వర్షిణీ – శ్యామలాంబ హరీ వాహినీ ।॥ నీరాజనం॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామశాస్త్రి
(మనసే అందాల బృందావనం – అనుమాదిరి)

జననీ । శ్రీ రాజరాజేశ్వరీ ।
దివ్య । నీరాజన జ్యోతులివె శాంకరీ । ॥ జననీ ॥
అనదలు నినుజేరి । అమ్మా యన జేరి ।
కనికారమున గనుము । కరుణాఝరీ । ॥ జననీ ॥

చెరుకుగడన్ చేత । ధరియింతువే । తత్వ
సురసాల । లోకాల వెలయింతువే ।
పరలోక కళ్యాణ । కళనీయవే ।
వేగనరలోక ।మాలోకనము సేయవే । ॥ జననీ ॥

పుష్పబాణ విలసితవై । గూల్తువు ।
దుష్పరిపాలకులౌ । దానవుల ।
బాష్పపూర్ణ । పూజన విధిలోలా ।
భావభక్త రఘురామ సుతపాల । ॥ జననీ ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథ శర్మ
( అబ్‌తేరె శివా కౌనుమెరా – అనుమాదిరి )

ఆనందమయీ । శ్రీలలితా । హారతి గొనుమా ।
అమ్మా । నీ తనయుల – మమ్మా దరించుమా ॥ ఆనంద ॥

శ్రీ చక్ర నగర సామ్రాజ్ఞీ! – త్రిపురసుందరీ ।
శ్రీ పంచదశీ । సౌభాగ్య । రాజేశ్వరీ! – రాజరాజేశ్వరీ ।
నీ చరణములే । గతియని । మదినమ్మితిమమ్మా ।
అమ్మా!!! నీతనయుల మమ్మాదరించుమా ॥ఆనంద॥

సుమ సాయకేక్షు పాశాంకుశ – శోభాకలితా ।
రమణీయ రూపగుణ – సుశీల –రత్న భూషితా। శీలరత్న భూషితా
హిమశైల రాజదుహితా – విశ్వేశ వందితా ।
అమ్మా!!! నీతనయుల మమ్మాదరించుమా ॥ఆనంద ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : మహాత్మ అప్పాల విశ్వనాథ శర్మ
(ఉపకార గుణాలయవైరీ – అనుమాదిరి )

కరుణామయి శ్రీ లలితా ।
వర మంగళమో । మాతా ।
శరణాగత భరణా । నీ చరణముల కిదే జోత ॥ కరుణా ॥

భరము గాని – భవజలధిన్ –
బడి మునుంగు నీ సుతులన్
దరికి జేర్చు భారము నీ –
దగు గదమ్మ – వేరెవరే ॥ కరుణా ॥

నాదు హృదయ పంకజమున –
నంద నందనా కృతి తో ।
ఊదుచు మురళిన్ పాయక –
నుండుము దేవీ . . . . దయతో ॥ కరుణా ॥

నీవే మా గతియు సుమా –
ఈ విశ్వము మొర వినుమా ।
భావము నీవై నిలు – మా –
పాలిటి కల్ప ద్రుమమా । ॥ కరుణా ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి
( దారి చూపిన దేవతా - అనుమాదిరి )

సర్వలోక విలాసిని - సంతోషి భావ వినోదినీ ।
పర్వతాధిపనందినీ - దీపావళి ద్యుతిభాసినీ ॥ సర్వలోక ॥

సకల శక్త్యా స్సకల రూపై - సకలలోకేష్వంబికే ।
ప్రకటయసిచైతన్యమేవా - బ్రహ్మపదభట్టారికే ।
వికల దీన దయామయీ - నిజవేదనాది నివారికే॥ సర్వలోక ॥

మానసాలయ హంసినీ - మహనీయ భావ రసోజ్వలే ।
జ్ఞాని భావ విరాజమాన - ఘనామృతాత్మ కళామలే ।
స్వానుభూతి సుధాప్రదే - సేవానుసార మహాఫలే॥ సర్వలోక ॥

విమల చుంచనకోట - మందిర విభవసేవా భాసితే ।
మమతయా జగదాత్మ - కలితం మామవాంబమహన్నుతే ।
ప్రేమదే రఘురామ వినుతే - వేద దివ్యవచోరతే ॥ సర్వలోక ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన: మహాత్మ శ్రీ అప్పాల విశ్వనాథశర్మ
( మనసే అందాల బృందావనం - అనుమాదిరి )

జననీ ! శ్రీ రాజ రాజేశ్వరీ !
కొనుము । నీరాజనము - సర్వ - లోకేశ్వరీ ।
మనవిని । వినుమమ్మ- మదిదయ - గనుమమ్మ ।
కనరమ్మ । మాయమ్మ - కరుణామయీ . . . ॥ జననీ ॥

ఒక చేత - పుండ్రేక్షు - ధనువలరగా - వే
రొకచేత - సుమబాణ - ములు మెరయగా ।
సకలేశి ! - పాశాంకు - శములీడుగా - మాన

సములోన - నివసించు - మము బ్రోవగా । . . . ॥ జననీ ॥
పంచదశీ మంత్ర - పరమేశ్వరీ ! దేవి !
పరలోక - సామ్రాజ్ఞి । భువనేశ్వరీ ।
వేంచేయుమమ్మా - త్రి - పురసుందరీ । నిన్ను
వినుతింతు - సౌభాగ్య - విద్యేశ్వరీ । . . . ॥ జననీ ॥

దరిజేర్చి - నీవారి - కరుణించగా - దొంతి
పురిలోన - నెలకొన్న - వరదాయినీ ।
మరువకు మమ్మా । మాయాధీశ్వరీ । నీ
మదిలోన - విశ్వేశు - లలితాంబికా । . . . ॥ జననీ ॥

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రఘురామశాస్త్రి

(బహుత్ ప్యార్ కర్తే - అనుమాదిరి )

హృదయవాసినీ - జననీ । హ్రీంకారిణీ ।
మదిన్ జేరుమమ్మా - మహో భాసినీ । ॥ హృదయ ॥

మనోమందిరాన - మంగళాంగి నీవై ।
వినోదింపుమమ్మా - సంవిధాత్మవీవై ।
నినున్ మరువనో మాతా - నిను వీడనోమాతా, ।
నిరుపమానవీవే । . . . ॥ హృదయ ॥

శమానందలోలా - స్మరణీయ బాలా ।
క్షమాపూర్ణ శీలా - కరుణా విశాలా ।
కోమలాంతరా - చుంచన ।
కోటోజ్వలా । . . . ॥ హృదయ ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి

అమిత దయామయి - ఆనందమయీ ।
అమల జ్యోతుల - నందుమో ! చిన్మయీ । ॥ అమిత ॥

జనిమృతి జలధిలో - మునిగితినమ్మా ।
జననీ నినువిడి - సమసితినమ్మా ।
తనయుని దుస్థితి - కనుగొనవమ్మా ।
కనికరమున వేగ - కాపాడరమ్మా । . . . ॥ అమిత ॥

కనబడు జగములు - కల్లలె గావా ।
కనబడు జగతికి - కళ వీవె గావా ।
అనయము నీ స్మృతి - అమ్మా ! యిడవా ।
మనమున నీ రూపు - గన జేయరావా । . . . ॥ అమిత ॥

రోషమా నిన్గన - రోదన నలుప ।
దోషినేయైనను - దోసిలి గొలుప ।
ఘోషిలు సుతు - రఘురాముని మనుప ।
దోషాదుల - దునుమాడు మనుతా । . . . ॥ అమిత ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి

పంచదశీ! మనురాజ శోభితే - పంచశక్తిమయి శ్రీలలితే! అంబ।
అంచిత మంగళ తేజోవళితే - అఖిలాత్మక శ్రీ చక్ర మండితే ।
॥ పంచదశీ ॥

బిందు మీశ్వరం కోణత్రితయం ।
ఇందు కిరీటామితి మత్వానయం ।
బిందు తర్పణ పరాణాం హృదయం ।
విందసి దిశసిసదా పదమభయం । ॥ పంచదశీ ॥

శ్రీచక్రం భువనం తవ భవనం ।
యాచక కళ్యాణ వితరణ సదనం ।
హే ! చిన్మయి! తదానంది నయనం ।
యాచే పాతయ మయి పూర్ణ కరుణం । ॥ పంచదశీ ॥

ఆశ్రమ విలసిత పద్మాలయ గతే ।
ఆశ్రయేంబ విశ్వేశ్వర సంశ్రితే ।
నిశ్రేయసదే రఘురామ వినుతే ।
స్వాశ్రిత విశ్రాంతి దాతృ పదయుతే । ॥ పంచదశీ ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి

భువనేశ్వరీ! బ్రహ్మాండ - కుటుంబిని
వివిధ జీవ - మంగళా! సంధాయిని!. . . ॥ భువనేశ్వరీ ॥

శోక హతుల - విశోకుల సేయ
లోక మలోక - జ్యోతియై - వెలయ
నీ కటాక్షమే - హేతువు - సదయ!
మాకైవల్య మదే - శ్రిత భాగధేయ ॥ భువనేశ్వరీ ॥

ఊపిరే! యాడదు - నీదయ! లేక
ఏపతి! యేలడు - నీ శక్తి! గాక!
నీపద! సేవయే - సుఖద! పతాక
ఆపదంబుధిలోన - నదియె! నౌక ॥ భువనేశ్వరీ ॥

నిను! సేవింపగ - చుంచన! కోట!
మను! మహితము - వేసితివే! బాట
కనికరించి - నడిపించవే! పూట
మనుపు! రఘురామ - చంద్ర! లలాట ॥ భువనేశ్వరీ ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి

మంగళ । జ్యోతుల । మాలా . . . బాలా ।
మాతా . . . చేకొనవేలా । . . . . . . . . ॥ మంగళ ॥

కారుణ్య – కళోజ్వల – ముఖ బింబా ।
తారగమ్య । నిజ – తత్వ కదంబా ।
ఘోర । భవాంబుధి – పతితా లంబా ।
చేరువ । జేర్చవే । యో . . . జగదంబా । .. మాతా . . . చేకొనవేలా।
॥ మంగళ ॥

ఆశ్రిత రక్షణ । దీక్షవు నీవే ।
సాశ్రు – విలాపములన్విన । రావే ।
నిశ్రేయస పద మొసగన్ । గతి । నీవే !
నిజమిదియే – నాకోరిక । దీర్చవే । మాతా . . . చేకొనవేలా ।
॥ మంగళ ॥

యోషిన్మండల – ప్రముదిత । స్వాంతా ।
పోష్య । రఘురాము – నీ చెంత ।
పోచించుము – కరుణా రస స్వాంతా ।
దోషాదుల – దునుమాడు । మనంతా । మాతా . . . చేకొనవేలా।
॥ మంగళ ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి
(నమో భూతనాథా – అనుమాదిరి)

త్రిలోకైకమాతా ।
కళారాశి భూతా ।
కలారావ ప్రీతా ।
కృపాఖండ మాతా ॥ ॥త్రిలోకైక॥

అగాథాఘ గతిలో । అగణ్యా పదలలో ।
జగాలేలు తల్లీ । జయమ్మీవె భువిలో ।
ప్రగాఢాశ్రితా ను గ్రహకార విలలో ॥ ॥త్రిలోకైక॥

నినున్ జేరమేము । మనమ్మొసగినాము ।
అనాథులకుగీము । అందించనోము ।
అనన్యాత్మ దేవీ । యాగాత్మ ఫలము ॥ ॥త్రిలోకైక॥

మహామోహశమనీ । మదోన్మత్తదమనీ ।
మహానందదాయినీ । పరాశక్తిరూపిణీ ।
గుహోల్లాసినీ । చుంచనకోటార్త పాలినీ ॥ ॥త్రిలోకైక॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి

ఓ విశ్వమాతా. . ఓ వేదగీతా !
రావే – హారతి – గొనవే – రాగాద్యతీతా !
రక్షింపు మాతా ! రజతాచలేత ! . . .   ॥ ఓ విశ్వమాతా ॥

లోకాల! శోకాలు – బోకార్ప! రావా !
సాకన్! పరాకా – త్రిలోకైక! పాదా !
మాకర్మ పోదా! మాపై! దయరాదా ? . .   ॥ ఓ విశ్వమాతా ॥

చూపుము – నీరూపమునన్ – మాపై! కోపమ్మా ?
దాపున! తనపాపల! గన – తల్లికి భారమ్మా ?
ఆపన్నుల! మమ్మా ?.. ఆత్మస్థితి! నిమ్మా . . ॥ ఓ విశ్వమాతా ॥

హేమలతా – కోమల – శోభామల – చిద్రప !
ప్రేముడీ! రఘురాముని – నిజధామమునన్ ! మోప!
ఏమి భరమ్మోప – ప్రేమ కళాదీప !   ॥ ఓ విశ్వమాతా ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి

శ్రీ రాజరాజేశ్వరీ! వేద జననీ!
నీరాజనార్చన – లీవే –భువనావని!   ॥ శ్రీరాజ ॥

అసుర విషంగహత – విరస జగాలు
రసదేక్షు ధనువున – రస పూర్ణమలు
అసమాన భవదీయ – కరుణే క్షణాలు
పొసగ జేసే జీవ – కోటికి మేలు!   ॥ శ్రీరాజ ॥

ఇహపర సుఖకాంక్ష – నను నిన్ బాప
మహిత పదమ్ము – కన్మరుగయ్యె దలప
బహిరంతర – భాసుర – చిద్రూప
విహిత వర – మ్మీయవే నినుదలప !   ॥ శ్రీరాజ ॥

స్తన్య – పిపాసుల – తల్లి మరచునా
అన్యరహిత – పద భక్తా ధీనా!
ధన్యతకై – వేడ – వినవా వీన
దైన్య వివశ – రఘురాముని తపన!   ॥ శ్రీరాజ ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి

(చల్లని రాజా ఓ చందమామ - అనుమాదిరి)

కన్పడరావా - లోలకైక మాత ।
కనిపించి నీరాజనము గొనుము మాతా–కారుణ్యపూతా॥కన్పడ॥

హృదయమ్మున - నీవుండి కన్పించవు ।
యెదుట యెన్నైన - మదిశాంతి గల్గించవు ।
ఇదెనేనందువు - యెవరికి నందవు ।
భేదినివాదిమ - నోభుధ్యతీతా! కారుణ్యపూతా । ॥కన్పడ॥

చూపులో జూపువై - నీవు శోభిల్లిన ।
యేపగిదినైన - కృపలేకనిన్గాంతునా ।
నీపదముగోరు - నా నిష్ఠనశియించునా ।
చూపుము - రూపము ప్రేమస్వభావా । ॥కన్పడ॥

ఘనతన్ వినినంతనె - కనగోరుదు ।
మనమాలయమ్మై నిన్ను - గననీయదు ।
కామనదీరదు - వేదనమానదు ।
దీనత వేడేదు - రఘురాముగాన । ॥కన్పడ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహస్వామి

(ఆలనగా పాలనగా - అనుమాదిరి )

శ్రీ జననీ । స్మితవదనీ ।
జయ మంగళకర సుగుణ మణీ ।
శ్రీ చక్ర సింహాసనీ । సుహాసినీ
శ్రితదీన చింతామణి . . . ॥ శ్రీ జననీ ॥

మనమున నిన్నే - ధ్యానించితినీ ।
మంజుల భాషిణి - మదినమ్మితినీ ।
మంగళ గాన - వినోద విలాసినీ ।
మునిజనమానస- మందిర వాసినీ ।
మన్నించు మాయార్తినీ - జననీ ।
మమ్మేలు నారాయణీ । ॥ శ్రీ జననీ ॥

నవరాత్రోత్సవ - సేవాలోలా ।
నను దయజూడగ - జేరుము మ్రోలా ।
శ్రీవరణీయ - దయావనశీలా ।
నా వ్యధ బాపగ - జాలమదేలా ।
భవతారిణీ శ్యామలా - బాలా ।
పాలింపుమో శ్రీకళా । ॥ శ్రీ జననీ ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహస్వామి

(బంగారు గూటిలోన చిలుక - అనుమాదిరి)

ఓ . . జగమేలు! జగదేక - జననీ! సామ
నిగమాగమానంద - భాసినీ! ॥ ఓ. . జగమేలు ॥

నగరాజాత్మజ - నామీద పగనా!
పగజూపక - నన్ను! పాలింప తగనా !
సుగతిన్ జూపింప - నీ సుతుడగానా !
ఏ గతి నాకిత్తు - వేణాంక వదనా ! . . . ॥ ఓ. . జగమేలు ॥

ఓ. . ముని హృదయ - పంజర శారికా! నీవే !
నెనరోల్క పల్కంగ- రావికా !
మనమున దయగనగ - మరియాద గాదా !!
ఘనమగు నీ మహిమ - కపకీర్తి రాదా !
వినగా మా మొరలు - వీనుల నందవా !
కని పెంచు తల్లికి - కనికరమే! లేదా . . .॥ ఓ. . జగమేలు ॥

నివ్వాళిన్ గనుము - నీహార జాత !
పావనమౌ నీదు - పద మిమ్ము మాతా !
భువనీశి - రామాజిపుర శ్రీ సమేతా నా !
భావ గగన మందు - భాసిల్లునిదే జ్యోత . . .ఓ. . జగమేలు ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

(ఒకనాటి మాటకాదు - అనుమాదిరి)

భువనేశి బ్రోవవమ్మా - భావమ్ము జేరరమ్మ ।
నీవాడు పిలిచెనమ్మా - నివ్వాళులందుకొమ్మ । ॥ భువనేశి ॥

పావన నవ నీరద శ్రిత కామిత - నీరాజిత నీపాదములే ।
జీవన బృందావన సేవిత - జనసుందరమౌ ఆరామములే ।
దివి భువి పాలించే - దేవత వీవేలే ।
కేవల సాక్షీవిగా - సకలము నీవేలే ।
కారణ మీవమ్మా - కార్యము జగమేలే । ॥ భువనేశి ॥

అండగ నీవుండగ - భయముండదు బంగారుకొండ ।
దండిగ ధ్యానించెద - నిలుచుండుము కన్నులనిండా ।
ఎండిన మ్రోడువుగా - నాయెదయేయుండా ।
పండదు ఏఫలమూ నీదయ లేకుండా ।
చండూరు పాలించే - జననీ చాముండా । ॥ భువనేశి ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

(నిన్నటిదాకా శిలవైనా - అనుమాదిరి)

సన్నుత శీల । హిమబాల । ఆ
పన్ను నేలగా జాల మదేల ॥ ॥సన్నుత॥

నిన్నన వరతము నా భావనల ।
మన్నింప వేడినా । మౌన మదేలా ॥ ॥సన్నుత॥

కరుణా తరంగాల జలరాశివీ ।
పరమేశ్వరివి । పాప సంహారివీ ।
సిరులిచ్చు తల్లివి । శ్రిత కల్పవల్లివి ।
ఈరేడు లోకాల నేలేటి శక్తివి ॥ ॥సన్నుత॥

హర మానసోల్లాస దరహాసినీ ।
ధర వాసుదేవాశ్రమా వాసినీ ।
నీరాజనము జననీ । నిగమాంత చారిణి ।
శరణాగత త్రాణ కరుణా పరాయిణీ ॥ ॥సన్నుత॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ

(అమృతం తాగిన వాళ్ళు - అనుమాదిరి)

నిగమాగమాంత చారిణి - నిఖిలలోక సుఖదాయిని
నగరాజ నందిని । నాదరూపిణి ।
జగదుద్ధారిణి - జయ మంగళ కారిణి ॥నిగమా॥

కారుణ్యామృత వాహిని । జనని కాత్యాయనీ ।
నారాయణి నవరాగిణి । నతపదోద్భాసిని ।
సురగణోల్లాసిని । అసుర చయ సంహారిణి
శర్వాణి శివకామిని శ్రిత జనా నందిని
పారిజాతా సుమహార శోభిని పతిత పావని ॥నిగమా॥

భాసుర మృగపతి స్కంద వాసిని । భక్త పోషిణి
పాశాంకుర వర ధనుర్ధారిణి । పాపనాశిని
బాస్యద్గుణ ఖని । భవరోగ ధ్వంసిని ।
ఆశా పాశ వినాశిని । అమిత ధీశాలిని
వాసుదేవ ఆశ్రమ వాసిని । వాగువాదిని ॥నిగమా॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామ శర్మ
( వేదంలా ఘోషించే గోదావరి - అనుమాదిరి )

శ్రీ మాతా । శృతి గీత - శ్రీ దేవత । లలిత
శ్రీ చక్ర । సింహాసనా ధిష్ఠిత ।
శ్రీరాజరాజేశ్వర - చిత్త శోభిత ।
శ్రిత జనమానసరంజిత । శ్రీనగజాత । . . . . ॥ శ్రీమాత ॥

కామితార్థప్రదాయినీ - కామరూపిణీ ।
కావ్యగానరస తోషిణి - కాత్యాయినీ ।
కాళిదాససత్కవితా - కళావాహినీ ।
కలి మలములు తొలగగ-మము కావుము జననీ ॥ శ్రీమాత ॥

పంచదశీ మంత్రరాజ వైభవ మీవే ।
చుంచన కోటను వెలసిన - సుందరి వీవే ।
త్రిపుర సుందరి వీవే . . .
సంచితముల । బాపి - భక్త జనుల । బ్రోవవే ।
అంచితముగ । నీరాజన । సేవలందవే । ॥ శ్రీమాత ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామ శర్మ
(మిలోన తుమ్ లా హమ్ గబ్‌రాయే - అనుమాదిరి)

హిమగిరి నందిని - ఈప్సిత దాయిని।
హిరణ్య వర్ణ రూపిణి - జననీ ఈశునిరాణీ ।
ఇదే గొను శుభ హారతిని . . . . ॥ హిమగిరి ॥

మృగేంద్ర వాహిని - ముని జన పోషిణి ।
మృడాని మోక్షదాయినీ - మదినీ నెరనమ్మితినీ ।
మహేశీ - మంజుభాషిణి. . . . ॥ మృగేంద్ర ॥

పరానంద మూర్తివీ - పరాకేల? పాలింపవైతివీ ।
వరాల తల్లివి మురారి చెల్లివి - పురారి ప్రేమవల్లివి నీవే ।
ననుమరచితివి తరింపగ - సేయనన్ భువి . . . ॥ హిమగిరి ॥

కరుణాంతరంగిణీ - కనిపించరావే । కాత్యాయినీ ।
మొర వినుమని నీ దరి జేరితిని - పరాకుజూపకమ్మా । భవానీ
బ్రోవగ సుతుని - పరుడనా - నేను శివానీ । . . . ॥ హిమగిరి॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామ శర్మ

( నవ్వవే నా చెలి - అనుమాదిరి )

హిమనగా నందినీ - సుమధుర వాణీ ।
నే స్తుతియింతు జననీ ।
నమ్మితి నీ పదములే గతియని । . . . ॥ హిమనగా ॥

కామేశ్వరానంద - సంధాయిని ।
కమనీయ కరుణామృత - వర్షిణి ।
కాత్యాయిని । - కామితదాయిని ।
కళ్యాణ కరదివ్య - శుభరూపిణి । . . . ॥ హిమనగా ॥

నిగమాగమానంత - సంచారిణి ।
జగదేకమోహిని - జయపావని ।
భగమాలిని - అంబర గామిని ।
నగరాజ ప్రియసుత - నారాయిణి । . . . ॥ హిమనగా ॥

శ్రీ వాసు దేవా శ్రమా - వాసినీ ।
శ్రీ మాత - శ్రితజన పరిపాలినీ ।
హ్రీంకారిణీ - శ్రీ శివకామినీ ।
శ్రీ శ్యామలా - చక్ర సింహాసినీ । . . . ॥ హిమనగా ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామ శర్మ

(తెలవారదేమో స్వామీ - అనుమాదిరి )

భువనేశి । జననీ - భవానీ । నే . . .
నీవాడనని - నివ్వాళిని । గొని ।
నన్నేలు . . దయగనీ ॥ . . . . . . . ॥ భువనేశి ॥

శ్రీ గిరి నందినీ- శ్రీకర రూపిణీ।
శ్రీశివ కామినీ - శ్రిత జన పోషిణి ।
శ్రీ రాజేశ్వర చిత్త। విలాసిని. .
చిత్త । విలాసిని. .శ్రీ చక్ర భాసినీ ॥ . . . . . . ॥ భువనేశి ॥

కోమల - రూపిణీ । కామిత । దాయినీ ।
కమల - నివాసినీ - కలిమల - నాశినీ ।
కొలిచెద చుంచన - కోటలో కొలువైన ।
కోటలో కొలువైన - కైవల్యదాయిని. . . . . . ॥ భువనేశి ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రేపాక రామశర్మ
(నిను చూడక నేనుండలేను - అనుమాదిరి)

సుమశోభిని - సుందరవేణీ ।
సీమంతినీ - తేజోవంతినీ ।
హిమనగరాజ - ప్రియనందినీ । ॥ సుమ ॥

భావనాకాశ సంచారిణి - కేవలానంద సంధాయినీ ।
దివ్యమణజిరత్న సింహాసినీ- దేవివేదాంతసంవేదినీ ।
జీవనోద్ధారిణీ - జనని శివకామినీ । ॥ సుమ ॥

చుంచనకోట పురవాసినీ - సంచితపాఘ సంహారిణీ ।
చంచల్లోచనా లోచనీ - పంచదశి మంత్ర వశవర్తినీ ।
కాంచనరూపిణీ - కామితదాయినీ । ॥ సుమ ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : వితాల శ్రీకాంతశర్మ
(శ్రీరామ సుగుణధామ - అనుమాదిరి)

శ్రీమాత శైలజాత శ్రితలోక పారిజాతా - 2
కమధీయ గుణోపేత నీ కరుణ జూపు మాత ॥శ్రీమాత॥

కందర్ప దర్ప హరకామిని కావుము నీ సుతుని
ఇందీవర సుందర త్కృప పూర్ణనయనీ
మందార సుమాలి పూజ గొనుము ప్రేమ బూని ॥శ్రీమాత॥

సుతుగావగ లేని తల్లి తల్లెట్లగు నమ్మా
మాత దయను పొందలేని సుమ బ్రతుకెట్లమ్మా
నుతుల వినుచు హారతిగాన బిర బిర రావమ్మా ॥శ్రీమాత॥

లోకంబుల లోకేశుల లోకుల ప్రియజనని
ఏ కారణమున తల్లి నినునే మరచితినే...
శ్రీకాంతు సహోదరి దరిజేర్చు దయను విని.... ॥శ్రీమాత॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల శ్రీనాథ శర్మ, మట్టిముచ్చాల.

(చలిగాలి వీచింది – అనుమాదిరి )

కరుణింప రావమ్మ – శరణంటి నోయమ్మ ।
కలిబాధలను బాపుమా – సదా ।
ఈ భువి – కలిబాధలను బాపుమా । . . . ॥ కరుణింప ॥

హరి శంభుబ్రహ్మాది – సురలంత నినుజేరి
శిరము వంచియు – నీదు పదమంటి నారు ।
కలిబాధలను బాపుమా – సదా ।
ఈ భువి – కలిబాధలను బాపుమా । . . . ॥ కరుణింప ॥

ఎనలేని నీ ప్రేమ – అణువంత నా మీద ।
క్షణము నిల్పిన చాలు – తరియింతునమ్మా ।
కలిబాధలను బాపుమా – సదా ।
ఈ భువి – కలిబాధలను బాపుమా । . . . ॥ కరుణింప ॥

ధరపైన ముచ్చాల – పురిలోన కొలువైన ।
వరము లీయగరమ్మ – జయమంగళమ్మ ।
కలిబాధలను బాపుమా – సదా ।
ఈ భువి – కలిబాధలను బాపుమా । . . . ॥ కరుణింప ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లశ్రీనాథ శర్మ, మట్టిముచ్చాల.

జయ! జగదీశ్వరీ – చంద్ర! కళాధరీ!
దేవీ! శ్రితజన! కృపాకరీ!... ॥జయ॥

మాయా మోహిత – జగములలోనా!
మానవులెల్లరు – మునిగిరి! గానా!
మా తల్లి! నీవంచు – శరణొందగా!
మౌనమ్ము! నీకేల? మమ్మేలగా... ॥జయ॥

శ్రీ చక్ర – సింహాస! నాసీన! జననీ!
శ్రీ విద్యా – జప! సమ్మోదినీ!
శ్రీ నాథ – పూజిత! చిద్విలాసినీ!
శ్రీ మణి! ద్వీప – సంవాసినీ! ॥జయ॥

శతరుద్ర – పరిషత్! సేవా తోషిత!
శాంకరి – శృతి విహి! తారాధితా!
సాధు – మునీశ్వరా – మానసాబ్జమున!
సతత – విరాజిత! నీరాజిత!... ॥జయ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల శ్రీనాథ శర్మ, మట్టిముచ్చాల.
( ఈనాటి ఈహాయి – అనుమాదిరి )

శ్రీమాత – శృతినేత !
హిమశైలాత్మ – సంభూత ! ॥ శ్రీమాత ॥

నీమాయలోన – ముమ్మూర్తులైన – మోహానపడియుండ
నేనెంతవాడ – నీలీలలెరుగ
భవతాపములు – బాపరారమ్మా ॥ శ్రీమాత ॥

యోగమ్ము సేయ – త్యాగమ్ముసలుప – భోగాలలో నిలిచి !
సాధింపలేను – వేధింపబోను
నిగమాలు – బోధింప కనలేను ॥ శ్రీమాత ॥

నీదివ్యనిలయం – శ్రీచక్ర భవనం – వేదాంతసారమయం
పుణ్యాలఫలము – ముచ్చాలపురముట
నీవుండు శుభయోగము ॥ శ్రీమాత ॥

ఏనాటికైనా – నీవారమమ్మా – శ్రీనాథ నుతిపాలా
దీనాత్ములైనా – జ్ఞానాత్ములైనా
ఘనులైనా – నీ సుతులే గారమ్మా ॥ శ్రీమాత ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్ల రామకృష్ణ శాస్త్రి
(ఓహో. . మేఘమాలా । నీలాల మేఘమాల – అనుమాదిరి )

ఓహో। లోకమాతా । ప్రాలేయ – శైలజాతా ।
శుభ – మంగళమోమాతా – మంజుకళోపేతా ।
శ్రీలీలా – శ్రిత దయావాలా ।
జాలమేలా । జాలిబ్రోవా ।
సమయమో బాలా । సరసతాలోల । ॥ శుభ ॥

కన్నవీవే నన్నులలితా – కరుణ లేదేమీ లలితా,
గతియు వేరేమీ । సన్నుతాంగి – బ్రోవు చెలిమి ।
సకల మీవెసుమీ । జయము గైకొనుమి । ॥ శుభ ॥

తల్లిరో । నీ వెల్లసుతులా – దయగనన్ రావా ।
సుతుల కననితానేలా – మెల్లగా నీ కృష్ణునెదుట ।
మెదలు మీవేళ– మృదువచోలీలా । ॥ శుభ ॥

శోభి చుంచనకోట నగరీ – సుమననో వాటీ జననీ ।
సుజన హృత్పేటీ – ఓ భవానీ హాయి నలరీ ।
ఉపనిషత్ వాటీ – ఉల్లసిలు వధూటీ । ॥ శుభ ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ రాపర్తి రవీందర్ శర్మ, నవాబ్‌పేట

మాతా। గొనుమా – హారతినీ।
శుభ ధాత్రీ। యిడుమా – సద్గతినీ। ॥మాతా॥

ఏ పాపము – మున్నే జేసితినో
ఈ తాప కూపమున – మునిగితినీ। (2) ॥మాతా॥

చరణార్చనలో – పులకింతు।
నీ కరుణాక్షములో – తరియింతు। (2) ॥మాతా॥

చుంచనకోట – మందిర వాసినీ।
సంచితాగమ – గోర – అఘనాశినీ। (2) ॥మాతా॥

చెవి – సోకవా? దీనాలాపములు।
నీ మదితలచకు – రవి దోషములు। (2) ॥మాతా॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : అవధూత సదానంద స్వామి
(మోహనరాగము – అనుమాదిరి)

హే జగజ్జననీ – శ్రీచక్రనాయకీ – రాజరాజేశ్వరీ।
త్రిగుణరూపిణీ త్రిభువనేశ్వరీ – త్రిపురసుందరీ।
మంగళమిదెగొనుమా – మంగళమిదెగొనుమా –
శుభమంగళమిదే గొనుమా ॥ ॥హేజగ॥

జగమూల సృజియించి పాలించి – లయ మొందించె –2
పరమేశ్వరి నీవే – పరదేవత నీవే –2
నిగమాగమనుత అగణిత భగవతి – సుగుణామృతశీలే–2
॥హేజగ॥

మాయాతీత స్వరూపిణి వైష్ణవి –2
మంగళదాయిని – మహిత మనోన్మని –2
మహేశ్వరి శ్రీ .. మహితే లలితే –2
ముక్తిదాయిని – సదానంద పోషిణి –2 ॥హేజగ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : శాస్త్రుల విశ్వనాథ శర్మ, శివ్వంపేట

మంగళ । మపరాజిత । మాతా – మంగళ । మపరాజిత ।
మమతను – తొలగింపుమా . . మాతా ।   ॥ మంగళ ॥

సంసారంబున – సమదర్శనమిడి ।
శాంతిని – కల్గించుమా . . మాతా ।   ॥ మంగళ ॥

అమృతోపస్తరణమ్ము – అమృతా పిథానమ్ము ।
ప్రాణాగ్ని – నీవేనమ్మా . . మాతా ।   ॥ మంగళ ॥

బిందువు – నిర్ణయ – సింధువు । నీవే
అండగ–రావమ్మా . . । మాతా అండగ – రావమ్మా. . మాతా। ॥
మంగళ ॥

పంచ కోశాంతరా – భ్యంచిత । మంచగ ।
చుంచన । కోటేశ్వరీ . . . మాతా ।   ॥ మంగళ ॥

వైశ్వా – నర సింహ – వాహిని – మాయమ్మా ।
విశ్వము – నేలుమమ్మా . . . మాతా ।   ॥ మంగళ ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ
( సామజవరగమనా – అనుమాదిరి )

శ్రీహరి హర రూప – శ్రీ జగత్పాలిని భవాని ।
భావాతీత – శ్రీమాత ।   ॥ శ్రీహరి ॥
శ్రీకరి – సుజన దయామయి ।
మౌని హృదిస్థిత – పరమేశి ।
శివే – శివేశివేమాం – పాలయ ।. . .   ॥ శ్రీహరి ॥
మంగళ రూపిణీ వాణీ – హే । శ్రీముని మానస హంసికా ।
భువన మనోహరి – భూత శివంకరీ ।
చక్రరాజ నిలయ వేద – నాద శాస్త్ర కావ్య సేవితా ।
నిరా మయా – శివా – పరా ।
హరిహర సురవర బుధజన – శ్రిత జనజననీ, జననీ, (2)
శృతి స్మృతివాత రసమయి – హృదయ కువలయ నిలయ ।
కమలజ హిమనగ – నృపసుత ।   ॥ శ్రీహరి ॥
మంగళ హారతి మాతా – శ్రీమత్కరుణామృత సాగరా ।
శివ పురవాసినీ – శ్రిత జనపోషిణీ ।
చిద్ఘనా సదాత్మికా – సమాధిగమ – సరోజ పూజితా ।
నిరా మయా – శివా పరా ।
హరిహర సురవర బుధజన – శ్రిత జనజననీ, జననీ, (2)
శృతి స్మృతివాత రసమయి – హృదయ కువలయ నిలయ ।
కమలజ హిమనగ – నృపసుత । . . . .   ॥ శ్రీహరి ॥

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి, శివంపేట
( యేమివ్వనూ - అనుమాదిరి )

శ్రీ దేవతా । మానస భాసితా ।
ఓ శ్రీమాతా । చిన్మంగళ నీరాజితా । ॥ శ్రీదేవతా ॥

పావన విరజాన ద్వీవ - గాహితా, మతి సమాహితా ।
హృదయ పుండరీక - దహర దీపితా, మణి ద్వీపిత ।
సుజనాత్మ సమాధి - యోగ సువిజిత ।
ఆజహరాది రూప - పరాధారతా । ॥ శ్రీదేవతా ॥

బ్రహ్మాది - మహేంద్రదేవ పూజితా, - సుప్రకాశితా ।
సింహవాహినీ- త్రిశూల భాసితా, త్రిమాతృ భావితా ।
ఇమ్మహి మంగళ- రూప విరాజితా ।
రమ్మా! గోనుమా - మంగళ దీపితా । ॥ శ్రీదేవతా ॥

భవదంతర్యాగ - సమారాధనా, నా సాధనా ।
భవ బంధములన్ ద్రెంచెడి - యోచనా ముక్తి సభాజనా ।
చుంచన కోట - న్యాయ విచారణా ।
మించుము - విశ్వేశ్వరి, మా భావనా । ॥ శ్రీదేవతా ॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

శ్రీ లలితా శివజ్యోతి సర్వకామదా ।
శ్రీగిరి నిలయా నిరామయా సర్వమంగళా ॥శ్రీలలితా॥

జగముల చిరు నగవుల పరిపాలించే జననీ
అనయము మము కనికరమున కాపాడే జననీ
మాయని వరమియవే -
పరమేశ్వరి మంగళ నాయకి ॥శ్రీలలితా॥

అందరికన్న చక్కని తల్లికి పూజ హారతి
అందాలేలే చల్లని తల్లికి చంద్ర హారతి
రవ్వల తళుకులు తలలో మెరిసె కర్పూరహారతి ॥శ్రీలలితా॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : శ్రీ రాజశేఖర లక్ష్మీపతి శర్మ

( హిందోళం - ఆది)

అమ్మవు నీవమ్మా ఈరేడు భువనాల (కమ్మవు)
ఆశ్రిత జననికర పారి జాతమ్మ ॥అమ్మవు॥

ఇమ్మహినీ మహిమ దెలియనేరికి
దరమ్మగు ముగురమ్మల మూలపుటమ్మ ॥అమ్మవు॥

దపదకమలములే గతి మమ్ము పాలింపవే
పరమ కరుణామతీ సుకృతి
ఎదురేది నీకోప్రణు తావన నిరతి
తుదమొదలెవి లేని మధుర మంగళాకృతీ ॥అమ్మవు॥

❖ ❖ ❖





# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ వడ్డిచెర్ల గురుమూర్తి శర్మ, మౌలాలి

( నీలిమేఘాలలో - అనుమాదిరి )

దేవి । భువనేశ్వరీ ।
పాహి । పరమేశ్వరీ ।....
నివ్వాళి - చేకొనుమా ।
నీ వారలన్ - దయగనుమా । ... ॥దేవి భువనేశ్వరీ॥

శ్రీదేవతా లలితా - శ్రీచక్ర శోభా కలితా ।
వేదాంత - గీత చరితా ।
నీవే కదా - శ్రీమాతా । ॥దేవి భువనేశ్వరీ॥

నీ రూపమున్ మదినుంచి - నీ పదములను । సేవించి ।
నీరాజనము - లందించి ।
నిను చేరనా - తరియించి । ॥దేవి భువనేశ్వరీ॥

లీలా.. వినోదినీ - బాలా । శ్రితావనీ ।
మౌలాలీ దీన - జననీ ।
మమ్మేల రావె - భవానీ । ॥దేవి భువనేశ్వరీ॥

❖ ❖ ❖

# శ్రీ దేవి హారతి

రచన : బ్రహ్మశ్రీ వడ్డిచెర్ల గురుమూర్తి శర్మ ,

( నన్ను దోచుకుందువటే - అనుమాదిరి )

ఎల్లలోకములనేలే - చల్లని జగదీశ్వరీ ।
తల్లీ నీరాజనమిదె - లలితా పరమేశ్వరీ ॥ ఎల్లలోకముల ॥
కనులారగ జూడలేని - కను విందగు నీ రూపము ।
మనసులోన నిలిపి - నేమమ్ము తోడ కొలిచి, నేమమ్ము తోడ కొలిచి
తనువే దేవాలయముగ - తలపులన్ని నీపైనిడి
అన్నివేళలందు - మమ్ములాదుకొనగ - వేడెదన్ ।
దరికి జేర్పకోరెదన్ । ॥ ఎల్లలోకముల ॥
భవజలధిని దాటలేక - పడియుంటిని నినుగానక
అవనిన్ నమ్మితి మదిలో - కలత దీర్పరావే, నా శరణ మీవే దేవి
నీ వారల దరిజేర్చు భవాని - భక్త జన సన్నుత
రావా! దరిశన మీయగ - రజితచల నివాసిని ।
ఆశ్రితజన పోషిణి - అంతరంగభాసినీ ॥ ఎల్లలోకముల ॥
నీదయయే ఆధారము - నీవే నా జీవితము
మోదమ్ముగ మొరల్‌విని - కేల్మోడ్పు గ్రహియింపవే - మమ్మేలగ ఇటకు రావే।
సదమల హృదయా - కోటి సహస్రభాను భాసినీ ।
కదలిరావే వేగమే - కరుణాంతరంగ మూర్తివై
నిండు హృదయ దీప్తివై । అఖండ ప్రేమ మూర్తివై ॥ ఎల్లలోకముల ॥
చిన్మయి రూపిణి భగవతి - చిచ్ఛక్తి మహేశ్వరి । నా
జన్మమేలనమ్మా! నీ జాడ తెలియలేని,నీవాడనుకాలేని ।
మున్ముందుగ నిను నమ్మితి - ముక్తి దాత్రివని వేడితి ।
హన్మాన్ నగరీ నివాసి, అందుకొనవే హారతుల్ ।
ముందునీకు మా నుతుల్ - విను విందు మాకు నీకథల్ ॥ ఎల్లలోకముల ॥

❖ ❖ ❖





# శ్రీ హనుమాన్ హారతి

రచన : బ్రహ్మశ్రీ గౌరీభట్లరఘురామశాస్త్రి

బాల మారుతీ - పదాంత హారతి ।
పిన్నలకు, పెద్దలకు - వరుసగ నీవేగతి । ॥బాల॥

లంకాపురి సాటితోక - వంకపెట్టి కూర్చొని ।
జంకులేక మాట్లాడిన - శంకరా! కపిమణి । ॥బాల॥

సాగరమును దాటునపుడు - సన్నని రూపమ్ముతో ।
వేగముగా సురసనోట - వెడలితి వేదయతో । ॥బాల॥

రిమ్మనగూడ పురాన - వరించినాము సద్గతి ।
సమ్మతి పడి నిడుమయ్యా - రామదూత వేడితి । ॥బాల॥

❖ ❖ ❖

# శ్రీ హనుమాన్ హారతి

రచన : బ్రహ్మశ్రీ డా॥ జి.ఎం. రామశర్మ

(ఓహో... మేఘమాలా । నీలాల మేఘమాలా - అనుమాదిరి)

ఓహో! రామదూత - సారస్యధీసమేతా ।
మంగళ సంధాతా - మారుత సంజాతా ।
మనోజ్ఞ! గుణ గణోపేతా - మేరుధీరా కావరారా ।
శుభకరాకార - శ్రితవరాధారా । ॥మంగళ॥
ఎన్నగానీ రూప కళలు - చిలుకు చిత్కళలు ।
మదిలో మెదలు సద్గతులు ।
సన్నుతాంగా । నిన్ను గనని ।
కనులు మాకేలా కలుషితాలేగా । ॥మంగళ॥
మన్యుసూక్త - మంత్ర గణిత ।
మాన్యకపినేతా నీత - జానకీవార్తా ।
మంగళమ్ము - విశ్వవినుత ।
గొనుము మాచేతా - ప్రణవ సంకేతా । ॥మంగళ॥
ఖ్యాత - జగదేకా ఖ్యకపురినీ ।
సుజనతాలోలా లీలా - వెలసి మమ్మేలా ।
రమ్యమౌ నీ - రామ రసన ।
మసలు మెవ్వేళ - రసవచో లోల । ॥మంగళ॥

❖ ❖ ❖



శ్రీ మాత్రేనమః

# రాధాకృష్ణ భజన



**రచన**

**విఠాల చంద్రమౌళి శాస్త్రి గారు**

చుంచనకోట

**రుక్మాభట్ల విధుమౌళి శాస్త్రి గారు**

రామాజీపేట

రాధా హృదయ సదా నాదార హరిహరి
రాదా కరుణ పరమోదార మురహరి ॥రారా॥

అగజానన పద్మార్కం గజానన మహర్నిశం ।
అనేకదం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే ॥
గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥

శ్రీ చంద్రమౌళి దేవా శ్రీమన్మహానుభావా ॥శ్రీ॥
ధీచాతురీప్రభావా సుధీవరనుత సమభావా
శ్రీచక్రరాజసేవా సిద్ధాత్మబోధ భావా ॥శ్రీ॥
దీనావళి తాపము బాపన్ జ్ఞానామృత మెదసవిజూపన్
నానావిధ జన్మలనాపన్ నీ నామము తగుజపియింపన్ ॥శ్రీ॥

శ్రీ రాధారమణీమణి
భుజశిరన్యస్త స్వహస్తాబుజః
యో రాధార్పిత సాంజనేక్షణ । కటాక్షిందీవరశ్యామలః
గోపీరంజన పాపభంజన కళాకర్తా బహిః స్సాంజనోపి
అంతస్వాత్సదృశా నిరంజన కృతిః కృష్ణస్సపుష్ణాతునః
శ్రీ రాధాకృష్ణ పరమాత్మ కీ జై





బాలా సుశీలా గోపాలా యదుకుల
బాలా సుశీలా గోపాలా
నీల శ్రీలా లీలా లోలా కాలాంబుద నీలా గోపాలా ॥యదుకుల॥

శ్రితజనావనం శతదశఫణి శయనం
రతిపతి శత సౌందర్య నిధానుం
రాధికా హృదయారాధనా ధ్యానుం
భీతా భయదానుం నేతారం త్వాం నమామి సుజ్ఞానుం
పాలిత సుత నుత మెతుమనోలం
పూత సుగుణజాలం గోపాలం ॥యదుకుల॥

ఉ॥ శ్రీయమునావగాహనము జేసి నిరంతరమున్ వ్రజస్థితిన్
గోయుత గోప గోపికల కోమలపాద రజోనిధిన్ దలన్
మోయుచు నీకు మ్రొక్కుచును ముద్దుగబాడుచు కృష్ణ కృష్ణ కృ
ష్ణాయని కాలమున్ గడుపు జన్యమొసంగవె రాధికాపతీ

కీర్తన: రావాకృష్ణా రాధాకృష్ణా
గోవత్సముల తోడ బోవుదమా
నీవేమో యమునావ నిన్ జేరి క్రీడింప ॥రావా॥

చ॥ మున్నె పుణ్యము జేసి కన్నదో యశోదనిన్
యెన్న గలమె యాపనిన్
చన్ను గుడిచి గూల్చితివి అన్నమొన్న పూతనన్
చిన్ని తండ్రి తన్నులన్
మొన్ననే బండి రక్కసుని పొనరిచితివ చేతనున్ ॥రావా॥

చ॥ గోవర్ధన గిరినెత్తుచు గొప్పన నొకవ్రేలునా
గోవుల మమ్మేలినా దేవ దేవా రావోయీ
దీనజనావన ఘనా పావన శ్రిత జీవనా
మోవి పిల్లనగ్రోవి నూది మోదమలర నాడుకొనుచు ॥రావా॥

ఉ॥ తల్లికి నోట పార్థునకు దారుణమౌ రణభూమియుల్లమున్
ఝల్లుమనంగ జూపితివి సర్వము నీవగు విశ్వరూపమున్
కల్లయిదౌనేనంగలసి కాదయదౌ పరిపూర్ణముయైననా
యుల్లపుదోసమున్ మరువుమో కరుణానిధి రాధికాపతీ

కీర్తన: యేము మనెద మెటులా బాలా
పాములో బడు నిను పరికించుచు నిల ॥యేము॥
జూపడి యొకపరి జూపడ నొకపరి
సాపడేనేమొనిన్ సర్వము జేకొని
పాపము మా తాపము మా పాపము
మాదాపున నీదరి ॥యేము॥
ఆడుచు నుంటివ అన్నాపాముపై
వేడెదమిపుడె రావే కృప మాపై
చూడుడిదో ఆడునదో పాడునదో
వాడే వచ్చెడు ఆపై ॥యేము॥

ఉ॥ వేమరు లాటలాడ శిఖిపింఛము సుందర వేణుమూలమందు
ఆమురళీ సునాదము శిలావళులన్ గరగింప చల్లనౌ
ప్రేమ కటాక్షమార్గముగ విశ్వము నింపుచు నాకు నెపుడు నీ
శ్యామల మూర్తి జూపెదవో శాంతదయామతి రాధికాపతీ





కీర్తన: గోపాలా నా లాలన ఖేలన
ఓ పావనా రమ్మో దీన జీవన ॥గో॥

చ॥ నిరతము మదిలోన । నిన్నే స్మరింతురా
నరులెవరును నిన్ను నమ్మక తరింతురా
పరితాపముల బాపి పాలింపవేలరా
శరణాగతోద్ధార పరమేశ్వర రారా ॥గో॥

చ॥ యదువర ముదమార మదిగోరియుందురా
అవేనిదే నన్ జేరయని వేడుకొందురా
సదయ చుంచనకోట పదనారసింహ్మా రా
హృదయ సదాస్పద ఓ దీనమందారా ॥గో॥

ఉ॥ బంగరు తొట్లె శ్రీలలిత పాటలు బాడుచు నూప నందు పా
దాంగుళి కేల నోటనిడి నానుచు ద్రాగెడు బాలకాకృతిన్
పొంగుచు వచ్చు నీకలి సముద్రము ద్రావ సమర్థుడెవ్వడూ ఓ
మంగళరూప లెమ్ము వడి మమ్ముల నేలుము రాధికాపతీ

కీర్తన: గైకొనుడు ప్రభుని జెండా లోకైక విభుని జెండా

చ॥ శ్రీకాంతు పదముదండా వడి జేర్చునెనరు కొండా
కలికల్మషముల జెండా గలదనుచు నేదల నిండా
తలపన్ మనకునఖండా చాల సుఖములలరు నండా ॥గై॥

చ॥ కరుణా నిధి జెండా నరసారథి జెండా శరణావధి జెండా
చరణార్చకులకు ధర చుంచనకోట వరదుడుండా
కోరగలదే నారసింహ్మో గురు కరుణ గల్గుచుండా ॥గై॥

ఉ॥ నందకుమార సంస్కృత మనస్థితి జూచిన విశ్వమవ్వ యా
నందమె యౌటగాంతునైనన్ ప్రకృతిన్ సుఖ మాత్ర తృష్ణ నే
నందని మ్రాని పండుకయి నాసవహించెదు వెర్రి నైతి నీ
వెందుకునన్ సృజించి కృపనేలక యుందువో రాధికాపతీ

కీర్తన: ఆకొంటి మో నంద నందనా మాకాహారమిదు భక్త చందన
నీవే కరణి నో సదానందన మమ్మేలెదో దేవ కృతావందన

చ॥ భలేముని సతులన్నములు దెచ్చిరన్నా
తిలకింపు మది గోరుకొన్న
ఆలేమలే వేము గ్రన్ననా
గోపాల భుజించుదాము కమ్మనా
బలే కమ్మనా బలే తియ్యనా
జాగేలా వే గోవులిదో రమ్మనా
మనమ్రోల జేసెదు గోల లిమ్మునా

చం॥ ననుజగదాది చిత్సుఖ ఘనమ్మగు వాని అశేష దేహ దే
వునిగ నేరుంగకే స్వతనువుల్ కైదోయిని దాచుకొందురే
మన అభిమానముల్ విడచి హస్త యుగమ్మున మ్రొక్కి కోకలన్
గొనుడని గొల్ల కన్నెలకు గోప్యము తెల్పితె కరుణానిధి రాధికాపతీ





కీర్తన: బాలా వలువలేవి జలకేళి జాలును గదా నల్లనల్లని
వాడిటకు మెలమెల్లగ రాడుకదా
ఓ బాలా వాడే మ్రుచ్చి లెనో కోకలెల్లా వెదక రేమి
గాడుపున బడెనో గాన రావేమి ॥నల్లనల్లని॥

చ॥ కొమ్మకొమ్మల సందు సందున కోకలవే గనుడో
అమ్మ అదుగో వేణువుతో
నమ్ముడాతడే సుమ్మతండే శూరుడీ పనులన్
చోరుడీ పనులన్ ॥నల్లనల్లని॥

చ॥ చిన్ని కృష్ణా నంద నందనా చీరలిదుయయ్యా
వెన్నదొంగ వీవయ్యా
కన్నెలార కరములెత్తి గైకొనుడు మ్రొక్కి
కోకలీవె చక్కి ॥నల్లనల్లని॥

ఉ॥ ఒక్కతె గోపికా మహిళ ఒక్కడు కృష్ణుడు గోపకాంత ఇం
కొక్కతె కృష్ణుడింకొకడు నొప్పిన చుట్టుగ రాసమండలిన్
జక్కని మించు మబ్బు వలె జానుగ రాధిక నీవు నొప్పుటనే
నొక్కపరైన చూడదగనో కరుణానిధి రాధికాపతీ

కీర్తన: రమ్మా రమా హాయిగా రాసలీలలు సేయగా
మమ్ము వడి దాయగా కమ్మ మురళి మ్రోయగా

చ॥ ఝుల్లములు ఝుల్లుమన నల్లనయ్య మెల్లన
ఘల్లు ఘల్లు ఘల్లు మన గజ్జెలందె నల్లన
చల్లని వెన్నెలలోన మల్లె మొల్ల పొదలలోన ॥రమా॥

చ॥ ఒకతే వల్ల వీ బాలా ఒకడ వీవు గోపాల
ఇకనిటులలరిన లీలా ప్రకటింపు దయావాల
అకలుష రాధాలోల ఆదరింప మమ్మీవేళ ॥రమా॥

ఉ॥ నశ్వరమైన నీ జగము నామతిదాననే నాటుకున్నది ఈ
విశ్వము నీపయిన్ జలధి వీచివలెన్ తనరారుగాదె యా
త్మేశ్వర యిట్టులైన జగమీవును నేనొకడౌటయేగదా
శాశ్వత తత్త్వము మిందెడు దొసంగు జలంగునో రాధికాపతీ

కీర్తన: శ్రీదాబాదా రాధా వినోదా దేవా సేవా మోద ॥శ్రీ॥
హేదా మోదారాది నాదా రాధా సాదరా శ్రీపాదా ॥శ్రీ॥
మాధవయా దావాధీ భూధారోద్ధారా భూధారా ॥శ్రీ॥
మాధవాసారసంసారా బాధా పాదే స్వపదే ధీరా ॥శ్రీ॥

చం॥ ఎరుగవొనన్ను నీవలననే జనియించితిగాదె నిన్న నిన్
మరయుటదుర్వేధిన్ తొలి ప్రమాదము నాయదియె క్షమింపుమీ
తరివెన్ తప్పులన్ దలచి దాగుడు మూతలనాడ జెల్లునా నీ
చరణములంటి మ్రొక్కితి ప్రశస్త దయామతి రాధికాపతీ

కీర్తన: గోపాల హారతి బాల గోపాల హారతి ॥గో॥
నీ పాదమ్ముల నిలుపుము నా మతి ॥గో॥





దేవ గావరావా సుభవా
భావజ జనక కృపావారి నిధి నీవా ॥గో॥
నారసింహ్మో గోరుటా చుంచన కోట
నగరిని పూదోట తగునీయాటపాట ॥గో॥

ఎద్ది సేయింతువో లోన నెసగినీవ
అద్దియగుగాన అపరాధియగు నెవండు
ఐన నందపరాధి వీడాయెనేని
దయ క్షమింపుము కృష్ణానందనము నీకు

రాధా హృదయ సదా నాదార హరిహరి
రాదా కరుణ పరమోదార మురహరి

శ్లో॥ శివేదేవి శివేదేవి మాతరంబ శివేశివే
అపర్ణేంబ శివేశ్యామే దేవిమాతరుమేరమే ।

శ్లో॥ హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే

❖ ❖ ❖

# శ్రీ భువనేశ్వరి భజన



**రచన**

**కీ॥శే॥ బ్రహ్మశ్రీ విఠాల చంద్రమౌళి శాస్త్రి**

శతావధాని, చుంచనకోట.

( శ్రీ భువనేశ్వరి మాతా జై )



ప॥ అంబా భవాని కృపాంభోనిధీ రో
లంబాల కానంద గంభీరధీ.
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

శ్లో॥ అగజానన పద్మార్కం । గజానన మహర్నిశం
అనేకదంతం భక్తానా । మేకదంత ముపాస్మహే

శ్రీసచ్చిదానంద సద్గురు రాజాధిరాజ పాండురంగాశ్రమ
నివాస భక్తత్రాణ పారీణ అప్పాల వంశపయం
పారావార రాకాసుధాకర శ్రీ సద్గురునాథ్ మహరాజ్ కీ జై

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్ విష్ణుః । గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ । తస్మై శ్రీగురవే నమః ॥
(శ్రీసద్గురునాథ్ మహరాజ్ కీ జై)

సీ॥ ఏ మహాత్ముని జూచెనేని నాస్తికుడైన
హరిభక్తిరక్తి ప్రహ్లాదుడగునో
ఏ పండితుని గొల్చెనేని యక్షరమాత్ర
సన్యాసి దేవతాచార్యుడగునో
ఏ భాగ్యశాలి సేవించెనేనియుగోచి
బాతరాయుడు నిధినేతయగునో
ఏ మహామహు జేరెనేని హింసకుడైన
దీనపాలన బుద్ధదేవుడగునో

గీ॥ అట్టి పరమేశునేకాదశావతారు
వరమునంజెల్లి మరుకూకు పురమునందు
నలరు శ్రీనవ్య నారాయణాభిధాను
నస్మదీయ గురూత్తమునభినుతింతు
శ్రీ సద్గురునాథ్ మహరాజ్ కీ జై
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

హెచ్చరిక హెచ్చరిక హెచ్చరిక మాతా
సచ్చరితగమ వీనుత సమతా హెచ్చరిక
ఏ విధి నిను సేవించుచు ఎరుగని మము చేపట్టి
ఏలగదే తల్లి పావన మది సుత కల్పక వల్లి హెచ్చరిక
చంద్రమౌళి హృదయ లీలా సాంద్ర కరుణావాలా
చంద్ర సన్నిభ ఫాల బాలా ఐంద్రి భువనేశ్వరి సురనుత ఖేల హెచ్చరిక
నారసింహీ విరచితార్చిత నందిత గణ గుణజాత
నారాయణి మాత శ్రీ రమణి వాణి శ్రీత ఆశ్రిత హెచ్చరిక
రాజీవ ముఖిలాజా రాజేశ్వరి యభిరామ
తేజోమయి భూమ రాజిత చుంచనకోట రామా హెచ్చరిక
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

సీ॥ శ్రీ మణిద్వీప వాసిని! చిత్సదానంద
భాసిని! దేవి! తుభ్యం నమోస్తు
శ్రీ మాత! రాశ్రితాశీః ప్రాపణ ధృతవి
తరణాకృతే! దేవి! తవ జయోస్తు





శ్రీ మన్మహారాజ్ఞి! శితి కంఠ దగ్ధమ
దన జీవ నౌషధే! తవశమస్తు
ఝుడితి కృపానిధే! శాబకసైద్యాభ
య ప్రదానా కాం క్ష్యయం ప్రియోస్తు

తే॥ హటక కవాట చుంచనకోట నగర
చంద్రకాంత శిలా ధౌత సౌధ రత్న
చిత్ర సింహాసన స్థితే పుత్ర వినుతి
మంబ గాయత్రి! కలయాబ్జ జాండ నేత్రి!
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## (గురుస్తుతి)

### మాండ్ గర్భ - త్రితాల్

ప॥ దేవా మొరాలింపవా।
అ॥ నారాయణ దేవా మొరాలింపవా ॥దే॥

చ॥ అబలులమగు మమ్మరయగరావా
ఆర్తిన్ గనుగొనవా దేవా ॥నారాయణ॥
2॥ ఆశ్రమవాసా ఆనందదాతా
ఆర్తిన్ గనుగొనవా దేవా ॥నారాయణ॥
3॥ ఆశ్రితనేతా అనాధనాధా
ఆర్తిన్ గనుగొనవా దేవా ॥నారాయణ॥
(సద్గురునాథ్ మహారాజ్ కీ జై)

శ్లో॥ మాయాబీజనదచ్చకుంత నివహైస్సం వేష్టితా సర్వతః
పీయూషాంబుధిమధ్యరత్న శయనేషట్కోణయం త్రేస్థితా
బ్రహ్మవిష్ణుశివాదిపంచవిభుధ ప్రేతాసనాసాదరం
పాయాన్నో భువనేశ్వరీ మణిమయద్వీపాధిసంవాసినీ.
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## (ప్రార్థన)

### అసావేరి – త్రితాల్

ప॥ ఏలరా వా దే లా । జాలివిడువా
నేలా గతిగానకా । నినుజేరా
ప్రేమ జూపవా మాతా । మాతా మాతా మాతా ॥ఏ॥

చ॥ భవతా పా దా వా జ్వాలా బా రీ కీ
పడ లెకా నీ దయను గోరేడు వారిన్ బ్రోవన్ దలప వే
దేవీ దేవీ దేవీ దేవీ ॥ఏ॥
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

### ॥తాళాల కీర్తన॥

మమ్మేలవే మాతా భవానీ
మాతా భవానీ అంబా భవానీ ॥మమ్మే॥

చ॥ తవనీ యగుణా సమతా భరణా
భువనసు చరణా మునిజన చరణా
భువనేశ్వరి సమ్మోదవి తరణా ॥మ॥





2॥ పరిపాలింపవే పావన చరణా
వరవిధుమౌళీశ్వరచిత కరుణా
కరుణాలయ నిద వరుణా భరణా ॥మ॥

మ॥ పులకల్ మై జేలువార నేత్రములస । మ్మోదాశృవుల్ మీరహృ
స్థలి నైశ్చల్యముజేరయో జననియో । దాక్షాయణీ యో దయా
జలధీ యో భువనేశ్వరి యనుచు శ । శ్వద్దీన రక్షాధి వి
హ్వల గావింతురు నిన్ను ధన్యులు మదం । బా రాజరాజేశ్వరి
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

### మారున – దాదర

ప॥ మణిద్వీపము కనుగొనజని పరితాపము విడుడీ॥
అ॥ తాపము విడుడీ త్వరన్ ధన్యతగనుడీ ॥మ॥

చ॥ స్వర్గావనవినయముల విచారమ దేలా । సువిచారమదేలా
సదాశివుబాలా। లేదామీపాలా। మీకాదుర్గా కరుణన్ వరములు
దొరుకవెచాలా ॥మ॥

2॥ శక్తి హీనులార పరాశక్తి నెరుగరా । నా వ్యక్తిగగనరా ।
అదే స్థిరమనరా ।
బుధుల్ గనిమనరా । పరాభక్తిన్ విధుమౌళీశ్వరి భజనసలుపరా
॥మ॥

(శ్రీభువనేశ్వరీ మాతాజై)

మ॥ కనులన్ జూచెదు శక్తి నాసికకునా । ఘ్రాణించు తెల్విన్
మనంబునకూహించెదు ప్రజ్ఞ । నాల్కకన నేర్పుంగూర్చి చిచ్ఛక్తివై
తనుయంత్రమ్ముల నిండిద్రో లెదునిను । ధ్యానింత్రు సచ్చిత్సుఖాత్మలుగా
ధన్యులు నాత్మలందెపుడు మా । తా రాజరాజేశ్వరీ
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## జిల్లా కాఫి – త్రితాల్

ప॥ కేవలకరుణా భావా । అంబ ॥కే॥
అ॥ దేవి జూపుమణిద్వీపము త్రోవ ॥కే॥

చ॥ అనదల నెటులన్ జనని బ్రోచెదవో ।
తనయుల నేల మాతాయెచెదవో ॥కే॥

2॥ యీవిమాన వరమెక్కినంతనే బోవుచు
జూపెనీపురము చెంతనే ॥కే॥

3॥ యీవనమెవరిదొ । యెదుటగననగున్
యీవిభుడింద్రుడౌ । యిదేస్వర్గమగున్ ॥కే॥

4॥ విధిహరిహరుల నేవిధినేలేదొకదా ।
విధుమౌళీశ్వరి విమలామృతపద ॥కే॥
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

మ॥ పతిసాన్నిధ్యమునన్ సృజించిమును విశ్వంబందుజెన్నార
భోగ్యతతుల్ బిడ్డలమైన మాకొసగి నేడాడింపుచున్నావుని
ద్రితులన్ మమ్మికముందు జేసి తొలిరీతి న్నీ చిదానంద స
త్పతితో నేకముగా మెలంగెదు మదం । బా రాజరాజేశ్వరీ.
(శ్రీభువనేశ్వరీ మాతాజై)





## భీంప్లాస్ – త్రితాల్

ప॥ తల్లీ తెలియతరమె నీ మహిమ ॥త॥
అ॥ పుల్లాంభోరుహ లోచని జనని ॥త॥

చ॥ అహరిహరవిధు లరయగననగున్ ।
ఈ హరిహర విధులెవరమననగున్ ॥త॥

2॥ ఇదెకైలాసము అదె వైకుంఠము ।
ఇదె బ్రహ్మాలయ మెవరుజేసిరో ॥త॥

3॥ ప్రతిభువనమునన్ బ్రహ్మాదులచే ।
విధి నీచరితము మతులకందదు ॥త॥

4॥ విధుమౌళీశ్వరి విధుసమముఖియె।
విధమునగాచెదే విధిముఖులను మా ॥త॥
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

మ॥ పలుకాసత్యము జోలికేజనదు భా । వమ్మా పరస్త్రీధనా
ర్గళ సంబద్ధము చెయ్యులాపలుకగా । రావీననున్ వీవె పె
ద్దలకున్ పెద్దగజేసి యాడుమనమా । తా నీజగన్నాటక
స్థలి హాస్యాస్పదమూర్తి వేరొకటి లే । దా రాజరాజేశ్వరీ.

## సురట ...... దాదర

ప॥ భువనేశ్వరిదీజండా యీ । భువనములకునండా ॥భు॥
అ॥ ఈభువినిగమమ్ములనిండా । బోధించుచునుండా
కవులకందరాకుండా । గ్రాలెడిదీజండా ॥భు॥

చ॥ మాదేవియనుచు జండా । ఈ దీనజనులు నుండా
వివిధభయము రాకుండా । వెబ్రోచెడు జండా ॥భు॥

2॥ కాళిరాత్రి జండా । మోహరాత్రి జండా మహారాత్రి జండా ।
సద్భావులు బిలుచుచునుండా । పలికెడిదీ జండా ॥భు॥

3॥ సదా॥ విధుమౌళీశ్వరియఖండ విభవంబులకొండా॥
కలిబాధలు రాకుండా॥ మముపాలించెడు జండా ॥భు॥

(శ్రీభువనేశ్వరీ మాతాజై)

శా॥ నానాదృశ్యపదార్థ కీలితములౌ । నామంబులున్ రూపముల్
నీనామంబులె నీదురూపములె కా । నీభిన్నముల్ గావధి
ష్ఠానార్థమ్మున భ్రాంతి దోచెడు సమ॥ స్తంబద్దియెకానివె
రౌనెట్లయైన నెరుంగ మజ్ఞత మదం । బా రాజరాజేశ్వరీ.

(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## కాఫి - దాదర

ప॥ మనకీమె మాతయనుచు యెరుగండీమీరు ॥మ॥

అ॥ మోమువాంచి ప్రేమతోడ మ్రొక్కులిడండీ ॥మ॥

చ॥ ననువటపత్రశయానున్ కనికరమ్మునా ।
కనుగొని కరముల గైకొని గాచెముదమునా ॥మ॥

2॥ మధుకైటభులను దునుముచు మనలగావదా ।
అధములమై తనను మరువ నాదరింపదా ॥మ॥





3॥ మన జన్మరహస్యములిట కనగనయ్యెడున్ ।
తనయులమని మొరలిడినన్ తానేలెడున్ ॥మ॥

4॥ శక్తిలేని వారలకీ శక్తి యెబలమౌ ।
భక్తి గొలుచువారికీమె వ్రతముల ఫలమౌ ॥మ॥

5॥ సుధాంబుధిన్ స్నానమాడి చూడుడితల్లిన్ ।
విధుమౌళిశ్రితావనైక విధికల్పకవల్లిన్ ॥మ॥

(శ్రీభువనేశ్వరీ మాతాజై)

మ॥ నా తప్పుల్ క్షమియించిబ్రోవవిది య । న్యాయమ్మధూర్తుల్ తనూ
జాతుల్ బుట్టరొ తప్పు సేయరో ప్రపం । చంబందు నవ్వారి త
న్మాతల్ బ్రోవరొ వారలున్ మనవలె । న్గారొసుతుల్ మాతలో
మాతా నీదయయేమి జేసిన మదంబా । రాజరాజేశ్వరీ.

(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## పహిడి - త్రితాల్

ప॥ ప్రేమార్ణవా । భువనేశిమాతా

అ॥ కామేశహితా । కరకంజాతా । సమతారహితా । షట్కోణగతా॥ప్రే॥

చ॥ పంచప్రేతాసనాసీనా । కాంచవేదీనుల కారుణ్యమునా ॥ప్రే॥

2॥ వరపాశాంకుశాభయ బాహుయుతా ।
వరవిధుమౌళీశ్వరి వేదమాతా ॥ప్రే॥

(శ్రీభువనేశ్వరీ మాతాజై)

మ॥ ఎదలోనన్నిటనంతటన్ జెలగినీ । వే బిడ్డలన్ గూర్మినే
లుదువంచున్ కదునమ్మినారముదయా । లోకమ్ముతో యేమిజే
సెదవో యింతకుమమ్ము నీ దయ మహె । శీ పేర్మి రక్షించెదొ
యదయన్ ద్రోసెదొ నీదెభారము మదం । బా రాజరాజేశ్వరీ
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## శ్రీ రాజరాజేశ్వరీ దశావతార కీర్తన

### మోహన - తిస్ర

ప॥ దేవి మమ్ము బ్రోవవే - దీనులదయ గావవే ॥

అ॥ కాముని బూదిని జనించి - కనలి దేవతలనేచిన
బీమభండ దనుజుమోది - వెలయు రాజరాజేశ్వరీ ॥దే॥

1॥ అహితుడై మునీశ్వరులకు - ఆగమ మార్గము నణచిన
మహిషాసురు వధియించిన - మహాలక్ష్మి జగదంబ ॥దే॥

2॥ మధుకైటబులురు వడి విధి - బెదరించుచు నీటనతని
యధికారము గోరువారి -వధజేయు మహా సరస్వతి ॥దే॥

3॥ శుంభుని శుంభలు దురవధి - దంభులయి జనించిన దితి
డింభకులను జంపియిల శు - భంబు గూర్చు మహాకాళి ॥దే॥

4॥ కదనరంగబందున దు - ర్మదుడగు నాయుధాజిత్తు
నెదజీల్చి సుదర్శనునకు - పదమొసగిన లోకమాత ॥దే॥

5॥ దుర్గమ మార్గముల నడచి - స్వర్గతులను బాధించిన
దుర్గాసురు జదిపికాళి - దుర్గాంబికవై వెలసిన ॥దే॥





6॥ భండ దైత్యమృతి లలితా - భగవతి తనూజాతవై
దండి బలగముగల బాలా - దైవత మావెతలనణచి ॥దే॥

7॥ శివవిధి, వైకుంఠులవడి - యువతులుగా జేసివారి
భువనపతుల జేసిన యో - భువనేశ్వరి మణిద్వీప ॥దే॥

8॥ వంచకులము పాతకులమూ పంచజేర్చి మమ్ముసతము
బెంచు నారసింహయనన్ - జుంచనకోట వసించిన ॥దే॥

9॥ సాంద్రదయామతివై దోసముల మరచి దరిజేరిచి
చంద్రమౌళి మేలుమిపుడు చంద్రకళాధారిణివై ॥దే॥

### తోడి - కోలలు - దాదర

ప॥ అలకవిజితరోలంబా । అంబా జై జగదంబా ॥అ॥

అ॥ తిలకరుచిరవదనా । దేవిదివ్యసదనా
పలుకవె యమృతములలికెడు । పలుకుల శుభరదనా ॥అ॥

చ॥ దిక్కెవరమ్మా । నీవెదిక్కుగదమ్మా
మ్రొక్కిన వరములనొసగుము । మూఢులమమ్మా ॥అ॥

2॥ విధుమౌళీశానీ । వినుతింతు భవాని
విధిముఖులను బాలింపవె వేకరుణన్ బూని ॥అ॥
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

శా॥ ధర్మాధర్మఫలంబులన్ గుడువసి । ధ్ధంబైన మే నెట్టులౌ
శర్మైకాలయమైనచో యటుజనున్ జా । త్యన్వయైశ్వర్యభూ
దుర్మానమ్మెదనిల్చి యాపదల కెం । దున్మందె నన్నీకృపా
వర్మాచ్ఛాదితు జేసి యెలుకొను మదం । బా రాజరాజేశ్వరీ
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## బెహాగ్ .... దాదర

ప॥ హే మాతా త్రిభువనవిఖ్యాతా సుజనవ్రాతా
భూమాక రాద్రినాధ సంభూతా ॥హే॥

అ॥ నామపూత సతధ్యాత । ప్రేమాహిత ప్రియసుతా
సుమనస్సంఘాతస్తుత । సుధీఖ్యాతా ॥హే॥

చ॥ నీవెమాపాలిదైవ మీవె మాపెన్నిధాన
మీవె తల్లివిదండ్రివి నియతినీవె ।
కావారావదయాభావ గనపరచుము త్రోవ
భావాతీతాభవా బహుళవైభవా ॥హే॥

2॥ విధుమౌళిన్ బాలించెడు విధమెపుడాలోచించెడు ।
బుధానందశ్రీత భువనమాతా ।
సాధురతా మోదయుతా శ్రీలలితా శివహితా ।
వేధౌనుత గజవల్లీ సాధకవినుతా ॥హే॥
(శ్రీభువనేశ్వరీ మాతాజై)





మ॥ శిలలన్ పాటవశక్తి వై తనువులన్ । చిచ్ఛక్తివై తల్లిరో
జలమందున్ ద్రవశక్తివై పవనునన్ । స్పందక్రియాశక్తివై
జ్వలనంబందున దాహశక్తివై యిజీ । వన్ముక్త చిత్తంబులం
దలఘుజ్ఞాన సుఖాత్మవై । యలరె దంబా । రాజరాజేశ్వరీ
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## మాండ్ గర్భ – త్రితాల్

ప॥ భవానీ పూజలు గైకొనవె । శివానీ సేవకులన్ గనవె ॥భ॥

అ॥ దీనులనేలె దేవతవీవె । పూనికనెప్పుడు పోషించెదవె
జననినీవెమా జనకుడవీవే । సూనుల నేలగరావే ॥భ॥

చ॥ చందన గంధము సుందరకంఠము ।
నందుధరింపుము కుందహారమున్ ।
అందము గానీ ముందుజేర్చితిమి ।
పొందు సదా హారమ్మా ॥భ॥

2॥ తాంబూలమిదొ దక్షణలిదుగొ । అంబా ప్రేముడి హారతులిదుగొ ।
దంభరహితమీ ప్రదక్షిణలిదుగొ । నన్ బాలింపు మిదో ॥భ॥
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

మ॥ ఒక జన్మంబని యొక్క చావనియు మా । కో లెక్కయా ఎన్నినా
రక కూపంబుల దొర్లినారము యసా । రమ్మైన యీ సంస్కృతిన్
సుకమున్ గానక మొండివై బతుకుమం । చున్ నిర్దయాస్వాంతవై
యకటా మానుదుటన్ లిఖించితివె మా । తా రాజరాజేశ్వరీ
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

## హారతి

1॥ మంగళమ మాయే మంగళాళయే
మంగళ హృదయే మంగళ హృదయే
అంగీకురుసదయే దేవి ॥మంగళ॥

2॥ ఘోరాసురథే చారుతమరదె
నారసింహి వరదే దేవి ॥మంగళ॥

3॥ ఐంద్రి సుఖముమే చంద్రముఖి రమే
చంద్రమౌళీర్దీశమే దేవి ॥మంగళ॥

4॥ కాంచన కూటె చుంచనకోటె
భ్యంచిత సుఖిరీటే దేవి ॥మంగళ॥

శ్లో॥ అపరాధ సహస్రాణాం । కర్తాయంతనుజన్తవా
క్షమ్యతాంకరుణాపాంగై । రమృతస్యందిభిస్సదా
(శ్రీభువనేశ్వరీ మాతాజై)

❖ ❖ ❖



# బాలా భజన

ప॥ బాలెదయా వాలెనమా మిజయ ॥బా॥

అ॥ శీలెగతా లీలెభజా మిజయ ॥బా॥

శ్రీ బాలాంబికా మాతా జై

శ్లో॥ అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేకదంతం భక్తానాం ఏకదంతముపాస్మహే
శ్రీ సచ్చిదానంద సద్గురు రాజాధిరాజ పాండురంగాశ్రమనివాస
భక్తత్రాణ పారీణ శ్రీసద్గురునాథ్ మహరాజ్ కీ జై

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణు । గురుదేవో మహేషశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ । తస్మై శ్రీ గురవేనమః ॥
( శ్రీ సద్గురునాథ్ మహరాజ్‌కీ జై )

సీ॥ ఏ మహాత్ముని జూచెనేని నాస్తికుడైన
హరిభక్తిరక్తి ప్రహ్లాదుడగునో
ఏ పండితుని గొల్చెనేని యక్షరమాత్ర
సన్యాసి దేవతాచార్యుడగునో
ఏ భాగ్యశాలి సేవించెనేనియుగోచి
బాతరాయుడు నిధినేతయగునో
ఏ మహామహు జేరెనేని హింసకుడైన
దీనపాలన బుద్ధదేవుడగునో

గీ॥ అట్టి పరమేశునేకాదశావతారు
వరమునంజెల్లి మరుకూకు పురమునందు
నలరు శ్రీనవ్య నారాయణాభిధాను
నస్మదీయ గురూత్తమునభినుతింతు
శ్రీ సద్గురునాథ్ మహరాజ్ కీ జై

# గురుస్తుతి

## కల్యాణి – త్రితాల్

ప॥ గురుమహరాజ గురుమహరాజా
అ॥ నారాయణ శ్రీగురుమహరాజా ॥గు॥
చ॥ పరమదయాకర గురుమహరాజా ।
భక్తజనోద్ధర గురుమహరాజా ॥గు॥
2. ఆశ్రమవాసా గురుమహరాజా ।
ఆనందదాతా గురుమహరాజా ॥గు॥
3. ఆశ్రితనేతా గురుమహరాజా
అనాథనాథా గురుమహరాజా ॥గు॥
శ్రీ సద్గురునాథ్ మహరాజ కీ జై

శ్లో॥ బాలాయా భవ్యశీలాయా । డోలాయాశ్చాల నాదృతేః
లోలాయా లాలినీయాస్మో । లీలాయాంమౌళికావయం ॥
శ్రీ బాలాంబికామాతా జై





## "ప్రార్థన"

## భీంప్లాస్ – త్రితాల్.

ప॥ అమ్మా బాలా । ప్రేమావాలా
అ॥ కనుగొమ్మా । నీబాలల శివుబాల ॥అ॥
చ॥ సమ్మతిమానుతి । నవలీలా ।
వినుమమ్మా । మమ్మేలగ రావేలా ॥అ॥
2॥ ఏలవె దీనుల నినబాలా
విధుమౌళి మనోంబుజ । మధులోలా ॥అ॥
శ్రీ బాలాంబికామాతా జై

గీ॥ ఎల్లజగములు నీయందె యిమిడియుండి
యగపడవు పత్ర పుష్ప ఫలాదికములు
బీజమునవలె అట్టినిన్ వెదకుచుంటి
మమ్మ బాలాంబ భక్త జనావలంబ ॥
శ్రీ బాలాంబికామాతా జై

## బెహ్యాగ్ – దాదర

ప॥ వేగరారే బాలాంబను । వినుతింపగా ॥వే॥
అ॥ ప్రియసఖులారా । ప్రేమింపగా ॥వే॥
సాకి॥ త్యాగులకున్ యోగులకున్ । యాగులకందగరానిదిదొ ॥వే॥
చ॥ మానినులారా దీనన్ । జ్ఞానమలవడునన్
సుజ్ఞానమలవడున్ ।
మానస ముద్రవింపన్ మేనువులకరింపన్ ।
మాతకనికరింపన్ మనము తరింపన్ ॥వే॥

2॥ బాలలారారండు । బాలా భజనసేయగన్
మౌళిదాల్చి కరముల । విధుమౌళిగోరి వరములన్ ।
చాలప్రేమ మీరగన్ । జనని జేరగన్ ॥వే॥
శ్రీ బాలాంబికామాతా జై

గీ॥ ఈవు జగములనుండియు నేరుపడవు
నువ్వులందున నుండెడి నూనెపోల్కి
నిన్ను గన్గొనజాలెడి కన్నొసంగు
మమ్ము బాలాంబ భక్త జనావలంబ ॥
శ్రీ బాలాంబికామాతా జై

## మాల్కోస్ - త్రితాల్

ప॥ వోజననీ యెటులోర్చెదమే ॥వో॥
అ॥ ఈజగతిన్ యోచింప । మాకేదిగతీ తల్లీ భవాని ।
సుజలజనయనా । చూడనినువినా ॥వో॥

చ॥ చూడగ చూడగ । సుదతియే యెడనీ ।
జూడగసముదయ । జలధిభవజలధి ॥వో॥

2॥ బుధజననుతమా । విధుమౌళికవినా ।
విధుముఖిజనని । సన్నిధి జేర్చుకొను ॥వో॥
శ్రీ బాలాంబికా మాతా జై

గీ॥ అగ్గియందున దాహాత్మ వౌదు నీటి
యందు రసరూపమున నొప్పుచుందు యందు
అందనగనేల అఖిలమ్మునందునుందు
వమ్మ బాలాంబ భక్త జనావలంబ ॥
శ్రీ బాలాంబికా మాతా జై





## మాండ్ గర్భ - దాదర

ప॥ బాలాదేవీ భక్తుల । బలమీ జెండా ।

అ॥ భవా భీలములుడుపగ । జగమున వెలసెడు నిండా ॥బా॥

చ॥ బాలిక జనముల కేటికి । భయమిదియుండా ।
దయావాలాంబానుగ్రహ । సుఖపథమిడుచుండా ॥శ్రీబాలా॥

2॥ బాలాభక్తి జెండా । జీవన్ ముక్తి జెండా ।
దయాసక్తి జెండా ॥శ్రీబాలా॥

3॥ కాలుని దూతలగుండెలు । గలచుచు దండా ।
గ్రాలెడి భక్తులపాలిటి । కనకపుకొండా ॥బా॥

4॥ అధముల బెదరింపులకె । యదరకయుండా ।
సదావిధుమౌళిన్ బాలించెడి । విజయపు జెండా ॥బా॥
శ్రీ బాలాంబికా మాతా జై

గీ॥ విడచితివ బుడుతలము నూతబడమెకేల
బట్టితివ యుట్టిపడమె ఇంకెట్టు మమ్ము
గుట్టు జెడకుండ నేలెదో అట్టుమెదలు
మమ్ము బాలాంబ భక్త జనావలంబ ॥
శ్రీ బాలాంబికా మాతా జై

## హిందోళం – త్రితాల్

ప॥ బాలాంబ కనులారగా గానరే ॥బా॥

అ॥ బాలామణులారా । భాగ్యైక నిధులార ॥బా॥

చ॥ మౌళికిరీటమ్ము । మౌక్తిక హారమ్ము
వ్రేలాడు గళసీమ । నాలావణ్య రామ ॥బా॥

2॥ హారము లెదమోపి । హారతులను జూపి ।
ఈరొసంగి మధురా । హారంబుల నోపి ॥బా॥

3॥ విధుమౌళిన్ బాలించ । వేయని యాచించ
విధుసమముఖిపంచ । వే వేల్ వరములగాంచ ॥బా॥

శ్రీ బాలాంబికా మాతా జై

గీ॥ మోదమొనగూర్చు నెదలకు నీదుకీర్తి
పేదలకు పెన్నిధానమ్ము నీదుమూర్తి
ఇట్లు నిన్ గాంచు వారొంద రెపుడు నార్తి
నమ్మ బాలాంబ భక్త జనావలంబ

శ్రీ బాలాంబికా మాతా జై

## కోలలు – భీంప్లాస్ – దాదర

ప॥ హే బాలా కనికరమున । నీబాలా నివహము
కరుణావాలా బ్రోవగ । నీజాగేలా ॥హే॥





అ॥ మా బాలిశతనముడుపు । చుమనుపుము లీలా ॥హే॥

చ॥ దీనులమై నీవె మా । దిక్కని నమ్మితి మెదలన్
ఏనాడౌనొనిన్ గననే । మాపదలన్ వదలన్

2॥ విధుమౌళిన్ బాలింపుము । వీనుల మా మొరవినివడి ।
బాధాళింబోదొలన్ పద । కమలము లంబడియెద ॥హే॥

శ్రీ బాలాంబికా మాతా జై

గీ॥ గర్భదుఃఖమ్ము జన్మ సంకటము బాల్య
శ్రమముతారుణ్య బాధ జరాక్లమమ్ము
చావు సిలుగిశ్రమల్ బడ జాలమేలు
మమ్ము బాలాంబ భక్త జనావలంబ ॥

శ్రీ బాలాంబికా మాతా జై

## హారతి

## సురట – త్రితాల్

ప॥ నీరాజనము మామాత

అ॥ నీరధిజాతా । శ్రితశివహిత ॥నీ॥

చ॥ నీవే తల్లివిసుమ్మా । నీ వారము కనుగొమ్మా ।
బ్రోవరమ్మా యో మాయమ్మా ॥నీ॥

2॥ పాపాత్ముడనును వీవే మము కాపాడగవె రావె ।
జూపలేవె మాపై । నీకృప ॥నీ॥

3॥ చంద్రశేఖరుణి బాలా । సాంద్ర దయాత్మవులీలా ।
చంద్రమౌళి నేలగ జాగేలా ॥నీ॥

4॥ సురచిర చుంచనకోటన్ । శోభిలునిను పూదోటన్ ।
తరుణి బగడన్ । తరమె నోటన్ ॥నీ॥

శ్రీ బాలాంబికా మాతా జై

శ్లో॥ బాల్యం స్వభావతోబాలె జన్మనైవా పరాధ్యతి ।
కేవలం కరుణావాలె క్షమ్యతాం జగదంబికే ॥

శ్రీ బాలాంబికా మాతా జై

శ్లో॥ శివేదేవి శివేదేవి మాతరంబ శివేశివే
అపర్ణేంబ శివేశ్యామే దేవిమాతరుమేరమే ।

శ్లో॥ హరశంభో మహాదేవ విశ్వేశామరవల్లభా
శివశంకర సర్వాత్మ్ నీలకంఠ నమోస్తుతే ।

శ్లో॥ హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే

శ్రీ బాలాంబికా మాతా జై

ప॥ బాలెదయా వాలెనమా విజయ ॥బా॥
అ॥ శీలెగతా లీలెభజా విజయ ॥బా॥

శ్రీ బాలాంబికా మాతా జై
శ్రీ భువనేశ్వరీ మాతా జై
శ్రీ సద్గురునాథ్ మహరాజ కీ జై

❖ ❖ ❖



శ్రీమాత్రే నమః

# స్మృత్యంజలి

## శ్రీశ్రీశ్రీ నరసమాంబాలయము
## చుంచనకోట.
## ది. 9-5-1980.

శ్రీ చక్రాంకిత సత్కళార్చన పవిత్రీభూత సుస్వాంతయై
శ్రీ చైతన్య కలాప దేశపతి శ్రీ సితాధవార్ధాంగియై
శ్రీ చర్చాధిక చంద్రమౌళి గురు స – త్సేవా ప్రపూర్ణాత్మయై
శ్రీ చిచ్ఛక్తిలో నర్సమాంబిక లయిం । చెన్దివ్య తేజమ్ముతోన్
నం దమెసంగు గాన కవ । నమ్ముల మెచ్చుచు విజ్ఞులందు బే
ర ందినవారి హక్కులకు । నాదర మిచ్చుచు భక్తకోటిలో
సం దియముల్హరించుచు వె । సన్భువనేశ్వరి దివ్యపాదహే
మాం దుక నాదముల్వినుచు । నానరసాంబ జరించె నీ విధిన్
బా న్ధవులెల్లఱు న్నిఖిల । భక్తులు నీ నవరాత్రులెట్టి లీ
ల న్ధర జూతుమో యని ద । లంపగ నర్సమ స్వీయ శక్తి మా
య న్ధత వాపి దాను లలి । తాకృతి చేత నితోధికమ్ముగా
ము న్ధిషణోత్సవమ్ముల స । ముల్ల సతన్నెఱవేర్చు గావుతన్
చు న్చనకోట శ్రీ లలిత । సుందర రూపిణి చిన్నవోవగా
న్చ న్చల చిత్తులౌచు రవి । చంద్రులు రోదసిలోజరింపగా
న న్చెల వారి వచ్చిన ని । జాప్తఘనార్తి భరింప లేక మేల్

**కొ** న్చు సమస్త జీవ తతి । కుందగ ముక్తివధూటి యొక్క బా
**ట** న్చుల నర్సమాంబిక ప్ర । యాణమొనర్చెను శాశ్వతమ్ముగాన్.

అరయ రౌద్రి సమోత్తరా । యణమునందు
వర వసంతర్తు వైశాఖ । బహుళమందు
ఉచిత నవమీత శుక్రవా । రోదయమున
వెలసె నరసమాంబిక మణి । ద్వీప పదవి.

ఇట్లు
*శ్రీశ్రీశ్రీ నారసింహేశ్వరీ పాదదూళి*
**గౌరీభట్ల ప్రభాకరశర్మ**
మరియు
**గౌరీభట్ల సత్యనారాయణ శర్మ**
పోతిరెడ్డిపల్లి, తా॥ జనగామ
ప్రస్తుత నివాసము శ్రీయాదాద్రి.

❖ ❖ ❖





# శ్రీ చంద్రమౌళీశ్వరాష్టకమ్

**1.** శ్రితానాం నతానాం మతే శ్శాంతి దాత
శ్శిశుప్రాయ నిర్వ్యాజ నిర్మోహ చేతాః ।
కలౌ కాల కర్మ స్థలన్మూఢ శాస్త
స్సదాచంద్రమౌళి ప్రభో త్వాం భజామి ॥

**2.** నిరాకార నిత్యాత్మ తత్వ ప్రబోధ
ప్రవీణం ప్రఫుల్లాత్మ సంవిత్ప్రకాశమ్ ।
సహస్రాధిక చ్ఛాత్ర సంసేవితాంఘ్రిం
సదాచంద్రమౌళి ప్రభో త్వాం భజామి ॥

**3.** పరబ్రహ్మ విద్యా విభాస్వద్వికాసం
పవిత్రాంతరంగోల్లసచ్ఛిద్విలాసమ్ ।
పరాంబాస్వరూపం పరానందరూపం
సదాచంద్రమౌళి ప్రభో త్వాం భజామి ॥

**4.** దయైకస్వభావం ప్రదాన ప్రభావం
మహామోహ దూరం గుహాంతర్విహారమ్ ।
వదాన్యేష్వనన్యం జగన్మాన్య ధన్యం
సదాచంద్రమౌళి ప్రభో త్వాం భజామి ॥

**5.** దురంతాజ్ఞతా స్వాత్మ బోధాంతకారి
ణ్యనాదిస్సుతానావృతా భక్తబంధో ।
అరంతాం వికర్తుం ప్రబోధాసి పాణే
స్సదాచంద్రమౌళి ప్రభో త్వాం భజామి ॥

6. భవంతం భవాంతం దదంతం మదంత
ర్భజామి ప్రజామిత్యజా మీహనత్వామ్ ।
స్వతస్సిద్ధధారాళ కారుణ్య భావం
సదాచంద్రమౌళి ప్రభో త్వాం భజామి ॥

7. మహా మోహదావం దహంతం వహామో ।
అసారైక సంసారకం సంసరామో ।
అవిద్యాకృతైవం ద్రుతమోచ యాస్మాన్
సదాచంద్రమౌళి ప్రభో త్వాం భజామి ॥

8. క్షమస్వాపరాధాన్ హరస్వాన్య భేదాన్
పరాం శాంతి మంతస్సమం తాద్ది శాంతే ।
వృణేనాన్యమస్మాత్ పదం నిక్షిపాంత
స్సదాచంద్రమౌళి ప్రభో త్వాం భజామి ॥

9. ఇదం చంద్రమౌళి ప్రభోరష్టకం మే
పఠంత్యాత్మ విశ్వాసపూర్ణాస్తి కాలమ్ ।
తదా చంద్రమౌళి ప్రభు ప్రేమ పాత్రా
భవంతో పరం తే పదం సంశ్రయంతే ॥

॥ ఇతి శ్రీ చంద్రమౌళీశ్వర పాద ధూళి రఘురామ నామరచితం
శ్రీ చంద్రమౌళీశ్వరాష్టకమ్ సంపూర్ణమ్ ॥

❖ ❖ ❖



# శ్రీ నారసింహీ అష్టకమ్

శ్లో॥ పరాంబా పదారాధనానంద మగ్నాం
జగన్మాతృ తత్వాను సంధానలగ్నామ్ ।
మనోశ్వాస సంబద్ధనామ ప్రవీణాం
సదా మాతరం నారసింహీం భజామి ॥ 1

శ్లో॥ మహేశీ సపర్యార్థ సద్యప్రదాత్రీం
మహాపూజనోల్లాస సన్మార్గ దాత్రీమ్ ।
మహాత్మావలంబాత్మ భావప్రణేత్రీం
సదా మాతరం నారసింహీం భజామి ॥ 2

శ్లో॥ గురూత్తంస సంవాస సేవా ప్రబోధైః
పరాత్మాన మంతర్ముదా భావయంతీమ్ ।
సమాధీయ మానాత్మ భావప్రవిష్టాం
సదా మాతరం నారసింహీం భజామి ॥ 3

శ్లో॥ పరేశీ పురాణ ప్రచారైక లోలాం
ప్రదీపావళీ పూజనానంద శీలామ్ ।
స్మరంతీం నితాంతం హృదామాతృ బాలాం
సదా మాతరం నారసింహీం భజామి ॥ 4

శ్లో॥ సపర్యాకృతే పుష్పవాటీ విధాత్రీం
మనః కామనాదాను సేవాప్రదాత్రీమ్ ।
బుధానంద భాష్యార్థ విజ్ఞాన ధాత్రీం
సదా మాతరం నారసింహీం భజామి ॥ 5

శ్లో॥ వసంతోత్సవాదీస్సుమోద్యాన భూమౌ
శరత్కాల దీపోత్సవం మాతృగేహే ।
పరాభక్తి భావేన సంచాలయంతీం
సదా మాతరం నారసింహీం భజామి ॥ 6

శ్లో॥ నవాహ్నోత్సవం మాఘమాసే శివాన్యై
గురుప్రాప్త శాస్త్రార్థ్వనాచాలయంతీమ్ ।
ముదా సప్తశత్యాహుతీరాదధానాం
సదా మాతరం నారసింహీం భజామి ॥ 7

శ్లో॥ చిదానంద రూపాంబికా భావనక్తాం
సమాధీశ్వరీ ధ్యేయ పాదానురక్తామ్ ।
గురోశ్చంద్ర మౌళేర్విధానైక భక్తాం
సదా మాతరం నారసింహీం భజామి ॥ 8

శ్లో॥ ఇదం నారసింహీ జనన్యష్టకం యే
పఠంత్యేక చిత్తేన భక్త్యా త్రిసంధ్యమ్ ।
మణిద్వీప మావిశ్య శ్రీదేవతాయాః
కృపా సత్యసారాత్పునంత్యేవ నిత్యమ్ ॥ 9

॥ ఇదం శ్రీ నారసింహీ అష్టకం
రఘురామ విరచితం సంపూర్ణమ్ ॥

❖ ❖ ❖



శ్రీమాత్రే నమః

# పవళింపు సేవ

సీ॥ నీవె యాధారముగా వెల్గు బ్రహ్మాండ
భాండంబులంబుధి మునుగకుండ తేల్చి
జీవులెల్లరు తొల్లిచేసిన పనులకు,
నేటికి దగు భోగ్యకోటిగూర్చి
నేడొనర్చిన మేలు కీడు పనుల వ్రాసి,
హృదయపేటిక లెక్క పదిలపరచి
పొట్ట నిండగ తిండిపెట్టి జోకొట్టుచు,
నీ చిన్ని బిడ్డల నిదురబుచ్చి

తే.గీ॥ అలసివచ్చితివా, తల్లీ! యిదిగో ఇంటి తలుపు
తెరచియేయుండె లోపలికి రమ్ము
దివ్వె వెలిగించి అడుగులొత్తెదను, నాదు,
హృదయ నీరజ శయ్యపై నిదురపొమ్ము
మాతగాయత్రి భక్తసంపత్ప్రదాత్రి.

సీ॥ గంగకు స్నానోదకంబొసంగినయట్లు
సూర్యునకున్ దివ్వె జూపినట్లు,
యక్షేశ్వరున కల్పదక్షిణలిడినట్లు
జేజె చెట్టున విరుల్ చేర్చినట్లు,
నాకాధిపతికి పానకము బోసినట్లు
వాగ్దేవి కడ నుతుల్ బాడినట్లు,
తే.గీ॥ సర్వశక్తికి నీకుపచారములు సలిపి
పరిహాసపాత్రత గలత పడుచు,
తెల్లబోయిన నా మోము తీరు జూచి
గుండె కరుగగ పూజ గైకొనగదమ్మా

మాత గాయత్రి భక్త సంపత్ప్రదాత్రి.

తే.గీ॥ భక్తి నిడుమమ్మ నీ పదాబ్జములయందు
రక్తినిడుమమ్మ నీ చరిత్రములయందు,
శక్తి నిడుమమ్మ నీ పదార్చనలయందు
ముక్తి నిడుమమ్మ దయతోడ, భువనమాతా.

❖ ❖ ❖

## లాలిపాట

ప॥ లాలిప్రేమావాల । లీలాకళాలోల
ప్రాలేయాచలబాలా । పాలితానాథజాల ॥లాలి॥

చ॥ నిన్ను నమ్మితి సుమ్మా । కన్నతల్లి రావమ్మా!
చిన్ని కూనలకిమ్మా । సిరులదయమాయమ్మా! ॥లాలి॥

చ॥ ఆనందమయిమాతా । ఆదృతామరజాతా ।
దీనబంధూాశ్రితా । ధీనామలాధ్యోతా ॥లాలి॥

చ॥ అమ్మ చుంచనకోట । ఆడెదవు పూతోట ।
ఇమ్ము చంద్రమౌళికిట । ఇహపరసుఖముల మూట ॥లాలి॥

రచన : బ్ర.శ్రీ. విఠాల చంద్రమౌళి శాస్త్రి, శతావధాని

❖ ❖ ❖





మాతృసేవ

## జోలపాట

ప॥ జోజో దయావాల జో సత్యశీల
రాజేశ్వరీ లీల రమ్ముమమ్మేల ॥జోజో॥।
దాసులను బ్రోవగా నీ సాటివారు
బాసజేసెదనేరు వసుధలో లేరు జోజో ॥జో జో దయావాల॥

శా॥ చావో పుట్టుట యో ప్రసూదరనివాసమ్మో యసృజ్మాంసకా
యావాసమ్మొ సతీసుతార్థగృహదాస్యమ్మో, సుఖమ్మెద్ది నా
కావంతేని, యొసంగ జాలెదునె, నీవాసుస్థిరానందవే
ఈవిశ్వమ్ముల గోల యెందులకు తల్లీ రాజరాజేశ్వరీ ॥

చ॥ మాతల్లివీవెసుమ్మా తండ్రి వీవే దాతవీవే
మాకు, దైవతమ వీవే జోజో ॥జో జో దయావాల॥

మ॥ కలవీవొక్కతె వీవనిన్ బహుగసంకల్పించి క్రీడించుటే
తలపున్ జేరెడుగాని శుద్ధ పరమార్థమ్మందెటుల్ కర్మముల్
గలుగున్ వేరుగ జీవులుండుటెటు లీకర్మ వ్యథల్ మాన్ప జీ
వులకీ వెట్టులజాల వెట్టులివి యొప్పున్ రాజరాజేశ్వరీ ॥

చ॥ ద్రోసివేయగనాదు దోసమే మమ్మా
గాసి పెట్టక నన్ను గాపాడుకోమ్మా జోజో ॥జో జో దయావాల॥

మ॥ చలమేలా వినుమమ్మ కన్నయటు బెంచన్ నేర్పు లేకున్న కో
కిలముల్ కాకులకిచ్చి పెంచుకొనుమాడ్కిన్ బ్రోవగా నిమ్ము బి
డ్డల నేవారికినైన కాని, మనియుండన్ మమ్ము మోహాబ్ధిలో
బలిమిన్ ద్రోయుటు పాడిగాదు జగదంబా రాజరాజేశ్వరీ ॥

చ॥ ఏగతిన్ బాలకుల నేలవలెననుచు,
యోగనిద్రన్ గనుము యోచించుకొనుచు జోజో
॥జో జో దయావాల॥

మ॥ శుభసంధాయిని జీవులెల్లరు తమస్సున్ ద్రోసి ప్రజ్ఞారవి
ప్రభతో హృద్గుహవెల్గు ఆత్మమణిసంపాదించుకొంచున్ పునః
ప్రభవాభాగ్యముబాసి, మోక్షసుఖసామ్రాజ్యమ్ము పాలింపనో
యభవా వేగననుగ్రహింపగదవమ్మా రాజరాజేశ్వరీ

చ॥ నీ దయామయ దృష్టి యేదీనునైన
తా దరింపగ సేయు దగు నెట్టులైన జోజో ॥జో జో దయావాల॥

శా॥ ఓ తల్లీ! మును నిన్నెటుల్ విడచినానో కాని నేడయ్యో వి
జ్ఞాతమ్మొక్కతె వీవు జాలిగొని యున్నావంచు మమ్మేలగా
స్వాతంత్ర్యమ్మిపు డూనెదో గహనకర్మాధీనతన్ బూనెదో
మాతా మాభరమెల్ల నీదె యగు సుమ్మా రాజరాజేశ్వరీ ॥

చ॥ నీ చూపు పడకున్న నిధినేతయైన
యాచకుండౌను బ్రహ్మకుతాతయైన జోజో ॥జోజో దయా॥

శా॥ శ్రీదేవీపతి కాంతయైదనరి చూచెన్గాని నూరేండ్లు నీ
పాదాంగుష్ఠము గోరునందలి జగద్వైచిత్ర్య మింకేమియున్
లేదంచున్ వచియించెనే ఎవడు తల్లీ యాహరిన్మించు న
మ్మా దాక్షాయణి నాకు నిన్గన తరమ్మా రాజరాజేశ్వరీ ॥

చ॥ నీవే యీ జగమెల్ల నీదె జగమెల్ల
నీవు కానిది కల్ల నిజము భాసిల్ల జోజో ॥జోజో దయావాల॥





మ॥ జననీ! యెంచగ కోశపంచకమె పంచప్రేతమంచమ్ము స
జ్జన గమ్యమ్మగు చక్రషట్కపదమే షట్కోణయంత్రమ్ము నం
దనమే సన్మణికాంతి సంతతసముద్యద్దీపమౌ వృత్తులే
పనికత్తెల్ కన నేనే నీవు జగదంబా రాజరాజేశ్వరీ ॥

చ॥ చంద్రముఖి నీవె చుంచనకోటలోన
చంద్రమౌళికి గావె సర్వమిభయాన జోజో ॥జోజో దయావాల॥

మ॥ అపరాధిన్ నను దేహ వైతరణి ద్రోయన్ జెల్లునే కాని ని
ష్కృప నద్దానినె నాదినేననెదు వెఱ్ఱిన్ జేయన్యాయమ్మె, నా
కిపుడా వెఱ్ఱితనమ్ము జూపెదునె, నిన్నే క్షుద్ర విశ్వమ్ముగా
విపదంభోనిధి పుట్టి ముగ్గినది రావే రాజరాజేశ్వరీ ॥

శ్లో॥ అపరాధా భవంత్యేవ తనయస్య పదేపదే ।
కోపర స్పహతే లోకే త్వామృతే సదయాం ప్రసూం ॥

**తా :** బిడ్డల అపరాధములు అడుగడుగున అగుచునే యుండును. దయగల తల్లివి నీవొక్కతవే సుమా! మా తప్పులను నీవు తక్క ఇంకెవరు సహించగలరు. అంటే ఎవరును సహించలేరని భావము.

❖ ❖ ❖

శ్రీమాత్రే నమః

# సుప్రభాత సేవ

## చుంచనకోట శ్రీ లలితాత్రిపుర సుందరీ సుప్రభాతమ్

1. శ్రీమత్రయాచరమ తత్వసుఖస్వరూపే
శ్రీమాతరంబదళితాహ్వాయరూపతాపే ।
సంసార సింధు పతితాన్ స్వసుతానపాపే
హృద్దర్తుమధ్య తవజాగృహి సుప్రభాతమ్ ॥

2. తత్తత్వస్వవిస్మృతి మదేక మహంహిస్మృత్వా
త్వచ్ఛాంతిమేష జననాని బహూనిదత్వా ।
నామైక సంస్మృతి సునిష్కృతి మేవమత్వా
ప్రేమ్ణామదుద్ధతికృతే తవ సుప్రభాతమ్ ॥

3. మాతఃప్రసీదభువనేశ్వరి భక్తవంద్యే
నిర్ధూతనిత్యశరణాగత బుద్ధిమాంద్యే ।
అస్మిన్ నటః ప్రకృతిరంగ బుధాభి వంద్యే
తుభ్యం నమోఽస్తు తవ జాగృహి సుప్రభాతమ్ ॥

4. భండాసురాత్మజ వధోద్యత లీలబాలే
శ్రీచక్రరాజ రథ నిత్యకళాతిలోలే ।
పుత్రేకృతాగసి భృశంకరుణైకశీలే
మయ్యంబ జాగృహి ధృతే తవ సుప్రభాతమ్ ॥





5. మాతర్మమైవ ధిషణా మలినేషణావా,
మాయామయీ యవనికాసముపస్థితాసే ।
త్వాంవేద్మి నాహమగుణాం సగుణామహోమే
భ్రాంతిర్హి జాగృహి ధృతం తవ సుప్రభాతమ్ ॥

6. వృద్ధాత్వదర్చనరతా నరసాంబికైశా
సర్వేవయంతు కలినా సముపద్రుతాస్మః ।
తాన్నఃకృపామృతసుషుప్త కటాక్షపాత్రైః
స్వస్థాన్ కురుష్వ లలితే తవ సుప్రభాతమ్ ॥

7. తాం త్వాం తృణీకృతసురాధిప వైభవానాం
బ్రహ్మేశశంభు జననీం శరణం గతానామ్ ।
సేవాం సతాం ఘటయితుం కృపయా బలానా
ముత్తిష్ఠనః పరశివే తవ సుప్రభాతమ్ ॥

8. మాం చంద్రమౌళి మిహదోషగుణానురూపం
త్వం మాంభ్రమయస్యపి యథానుతథాభ్రమామి ।
మాంతుసదాస్తియదిమేత్వయి జాగృహీమం
కర్తుం విలీనమరమే తవ సుప్రభాతమ్ ॥

9. సంకల్పమాత్ర రజితాబ్జ భవాండకోటి
కామేశపట్టమహిషీం ఘనశేముషిత్వామ్ ।
శ్రీమన్నివాసపురచుంచనకోట లీలాం
లోలాం భజామి లలితే తవ సుప్రభాతమ్ ॥

॥ ఇతి శ్రీ విఠాల చంద్రమౌళి శాస్త్రిణా విరచితం శ్రీలలితా
త్రిపురసుందరీ సుప్రభాతం సంపూర్ణమ్ ॥

❖ ❖ ❖

శ్రీ మాతృసేవ

# మేలు కొలుపు

శ్లో॥ సౌభాగ్యవిద్యే శ్రీ బ్రహ్మవిద్యే త్రిపుర సుందరి ।
ఉత్తిష్ఠ రాజరాజేశ్వర్యంబికే భువనేశ్వరి ॥

పల్లవి. మేలుకో శ్రీమాత మేలుకో గిరిజాత
మేలుకోవే లలిత మేలుకో
మేలుకో శ్రితగీత చాలప్రొద్దాయెను
మేలుకో సుజనేత మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

చరణం. పెద్ద చీకటిలోన నిద్దురబడియున్న
ముద్దుబిడ్డలలేపి మేలుకో
చద్దిబువ్వబెట్టి ముద్దుమాటలతోడ
విద్దె నేరుపవలె మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

మ॥ కడలే దీభవసాగరమ్మునకు సంకల్పోర్మివేగాన నె
క్కడికో రావలె నేరియందుననో రాగద్వేషముల్ బూని యె
క్కడికోపోవలెనిద్దియిట్లనుచు వక్కాణింప నొక్కండు చూ
పడ డీగ్రుడ్డితనమ్మెటుల్ దొలగు నంబా! రాజరాజేశ్వరీ!

చ॥ ఘోరమౌసంసారవారాశిబడి మేము
జేరినాము నిన్ను మేలుకో
నీరేజనయన నాకేరు దిక్కులేరు
దారిజూపవే వేగ మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

మ॥ నను గాదన్నను ప్రేమ పాత్ర సుతులు న్నారెందరో నీకు నే
నిను గాదన్నను నాకు దిక్కెచటగానీ యున్నదా గాన పొం
దినచో పొందవలెన్ సమస్తసుఖముల్ నీ వల్లనే లేక చ
చ్చినచో జావవలెన్ సమూలముగ నీచే రాజరాజేశ్వరీ ॥



చ॥ పట్టుచు చచ్చుచు పొట్టకోసమే ప్రొద్దు
బుచ్చుచుండెడి మమ్ము మేలుకో
పుట్టు చావులేని గట్టితావు జూపి
చెట్ట జేర్చుకొనగ మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

మ॥ మరణాపాయము దాటరానియది సుమ్మా! నేడే సంసారసం
తరణోపాయము సంతరించు కొనరాదా లేనిచో నీకు దు
ర్భరమౌ దుఃఖమ్ముముందు దప్పదని భావమ్మాధిపాల్సేయు, నీ
చరణమ్మే శరణమ్ము నా కవిత దాసా రాజరాజేశ్వరీ ॥

చ॥ చేతు లెత్తుచు నీకు జోతసేతుము ఘోర
పాతకముల బాప మేలుకో
మాతగాక తనూజాతులకో, లోక
మాత దిక్కెవ్వరు మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

శా॥ నానాయోనుల పుట్టి పుట్టి నరజన్మమ్మూని యున్నానిలన్
నేనే పుణ్యము చేతనో యిపుడు తూష్ణీంభూత వీవైన నా
కేనా దైనను దిక్కు గల్గెడునె తల్లీ నేనినున్ జేరనెం
దైనన్ జిక్కునె, మంచి త్రోవ జగదంబా రాజరాజేశ్వరీ ॥

చ॥ రాజేశ్వరీ లీల రమణీయ్యగుణజాల
రావెదీనుల నేల మేలుకో
రాజవందిత శీల కాజేశనుతిలోల
పూజించ వలె మేము మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

శా॥ నీపేరేని స్మరించు మాత్రమున మన్నింపన్ వలెన్ వాని బ్ర
హ్మాపేంద్రాదులునైన నీవలన వీడో పుట్టుచున్ పెర్గుచుం
బాపాత్ముం డెటుల య్యేడున్ శమనుడే వాడేచగా మాతరో
నీపాపన్గన చిత్రమౌ నిది మదంబా రాజరాజేశ్వరీ ॥

చ॥ నిన్ను చూచెడి చూపు కన్నులు విప్పని
చిన్నకూనలకిచ్చి మేలుకో
పన్నత పాల ఆపన్నుల కరుణ నీ
సన్నిధి జేర్చవే మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

మ॥ త్వదధీనుండనొ కాలరుద్ధుడనొ లేదా కర్మబద్ధుండనో
తుదకెట్లైనను తప్పకేను పరతంత్రుండన్ గదా కాని దీ
నదయాళుల్గలరా ప్రపంచమున నున్నన్ వారికేమైన ను
న్నదియా యత్నము లేక నాగతి యిదే నా రాజరాజేశ్వరీ॥

చ॥ అవివేకమడపి మాయమ్మరొ మము పేర్మి
నవలోకింపుము వేగమేలుకో
పవలు రాతిరి నీదు పాదసేవనిమ్ము
భువనేశ్వరీ తల్లీ మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

మ॥ ఎవరెవ్వారెటులెట్టు లెంచిననుభాసింపన్ దదిచ్ఛావిధిన్
స్తవనీ యాద్భుతశక్తి నొప్పెడి మదంతర్యామి వీవేకదా
అవివేకాన త్వదేకతత్త్వమతసిద్ధాంతమ్ములన్ వెట్టినై
యవమానించితి నన్ క్షమింపగదవమ్మా రాజరాజేశ్వరీ ॥

చ॥ సంచిత పుణ్యమౌ చుంచనకోట వ
సించుచున్న తల్లి మేలుకో
వంచన సేయక పంచ చంద్రమౌళి
నుంచుకోవె వేగ మేలుకో ॥మేలుకో శ్రీమాత॥

శా॥ నీ సాక్షిత్వము నాశ్రయించి చను విజ్ఞేయాళిచైతన్యశో
భాసంపత్తియ, దుర్వచమ్మన నలుప్తజ్ఞప్తి సత్తాసుఖ
శ్రీసామ్రాజ్యము నేలుచుండు నిను వర్ణింపంగ నేవారుగా
నీ సూరుల్గలరా శుభావని భవానీ రాజరాజేశ్వరీ ॥

❖ ❖ ❖



## క్షమా - ప్రార్థన

శ్లో॥ జగదంబ! విచిత్రమత్రకిమ్? పరిపూర్ణా కరుణాస్తి చేన్మయి ।
అపరాధ పరంపరావృతం న హి మాతా సముపేక్షతే సుతమ్ ॥

శ్లో॥ అపరాధ సహస్రాణి క్రియంతేఽహర్నిశం మయా ।
దాసోఽయమితి మాం మత్వా క్షమస్వ పరమేశ్వరి ॥

శ్లో॥ అపరాధా భవంత్యేవ తనయస్య పదేపదే ।
కోఽపరస్సహతే లోకే కేవలం మాతరం వినా ॥

శా॥ తప్పోయొప్పో యెరుంగనమ్మ నిఖిలాంతర్యామి నీ వెట్టైటుల్
త్రిప్పన్ బూనెదొ యట్లు తిర్గుదును గాదే తల్లి యట్లైన నీ
కిప్పాపాత్ముడు కంఠసీమ కురిగానేయున్న నీలోనన
మప్పన్ వచ్చును జాగుసేయకుము తల్లీ! రాజరాజేశ్వరీ ॥

॥ సర్వం శ్రీ మాతృదేవతా చరణారవిందార్పణమస్తు ॥
॥లోకాస్సమస్తా స్సుఖినో భవంతు ॥

❖ ❖ ❖